ఆపరేషన్ సిందూర్‌పై
**ముదే సమాచారం**
కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన విదేశాంగ శాఖ




2


TV3 CHANNEL

డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా..
**లోకేశ్ సీరియస్**


2


www.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

మంగళవారం 20- 5 - 2025 | సంపుటి : 21 | సంచిక : 243 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from **Vijayawada** Circulated from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## ఆ నలుగురిని కస్టడీకి ఇవ్వండి.. సిట్ పిటిషన్






**నేడు విచారణ జరిగే అవకాశం**

ఏ30 పైలా దిలీప్ బెయిల్ పిటిషన్‌పై సిట్ అధికారులు కౌంటర్ దాఖలు

**అమరావతి, (నినాదం:)**
ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితులు నలుగురిని కస్టడీకి ఇవ్వాలని విజయవాడ కోర్టులో సిట్ పిటిషన్ దాఖలు చేసింది. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణ మోహన్ రెడ్డి, ఈ కేసులో ఏ1గా ఉన్న కశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, భారతి సిమెంట్స్ డైరెక్టర్‌గా ఉన్న బాలాజీ గోవిందప్పలను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిట్ అధికారులు కోరారు. వీరు నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందని సిట్ బృందం పేర్కొంది. మద్యం ముడుపులు, కమిషన్ వ్యవహారంలో ఈ నలుగురికి తెలిసి కొన్ని విషయాలు జరిగాయని.. అందువల్లే నలుగురిని కలిపి విచారించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. అప్పుడు మాత్రమే ఈ కేసు తదనంతర దర్యాప్తుకు అవకాశం ఉంటుందని తెలిపింది. సిట్ పిటిషన్‌పై రేపు మంగళవారం విచారణ జరిగే అవకాశం ఉంది. మరోవైపు రాజ్‌కసిరెడ్డి వాంగ్మూలం రికార్డు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విజయవాడ కోర్టులో మూడు రోజుల క్రితం పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌పై ఈరోజు ఏసీబీ కోర్టు విచారణకు రాగా.. కసిరెడ్డి వాంగ్మూలం రికార్డు చేసేందుకు తమకు అనుమతి ఇవ్వాలని ఈడీ తరపు న్యాయవాదులు కోరారు. విచారణను ఏసీబీ కోర్టు రేపటికి (మంగళవారం) వాయిదా వేసింది. ఇదే సమయంలో నలుగురు కీలక నిందితుల కస్టడీ పిటిషన్‌పై కోర్టు రేపు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే ఆసక్తికరంగా మారింది.

మరోవైపు లిక్కర్ స్కాం కేసులో ఏ33గా ఉన్న గోవిందప్పను వారం రోజుల పాటు కస్టడీకి కోరుతూ పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కస్టడీ పిటిషన్‌పై ఏసీబీ కోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును న్యాయస్థానం రిజర్వ్ చేసింది. అలాగే లిక్కర్ కేసులో ఏ30 పైలా దిలీప్ బెయిల్ పిటిషన్‌పై సిట్ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. దిలీప్‌కు బెయిల్ మంజూరు చేస్తే విచారణకు విఘాతం కలుగుతుందంటూ పేర్కొన్నారు. ఈ కేసులో దిలీప్ ద్వారా కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మొత్తం వ్యవహారం నడిపించారని సిట్ అధికారులు తెలిపారు. పైలా దిలీప్ బెయిల్ పిటిషన్‌పై రేపు కోర్టులో విచారణ జరుగనుంది. ఇక ఈ కేసులో ఏ6గా ఉన్న సజ్జల శ్రీధర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై విచారణ రేపటికి వాయిదా పడింది. ఈ పిటిషన్‌పై ఏసీబీ కోర్టు రేపు విచారించనుంది.

## ప్రభుత్వ భూముల కబ్జాను సహించం

వాటిని తిరిగి స్వాధీనంచేసుకుంటాం
మంత్రి నారాయణ హెచ్చరికలు

02



## పథకాలు, పౌరసేవలపై ఆకస్మిక తనిఖీలు సీఎం చంద్రబాబు

**అమరావతి, (నినాదం):** రాష్ట్రంలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, సేవల అమలుపై అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రేషన్, దీపం-2, ఆర్టీసీ, పంచాయతీ సేవలపై అభిప్రాయాలను పరిశీలించారు. పథకాలు, పౌరసేవలపై జూన్ 12 తర్వాత ఆకస్మిక తనిఖీ ఉంటుందన్నారు. ప్రభుత్వం అందించే సేవల్లో ప్రజలకు పూర్తిస్థాయి సంతృప్తి ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీసీలో సౌకర్యాలు, సదుపాయాలు ఇంకా మెరుగుపరచాలని ఆదేశాలు జారీ చేశారు. దీపం లబ్ధిదారులకు ఒకేసారి 3 సిలిండర్ల సొమ్ము ఇచ్చే అంశంపై పరిశీలించాలన్నారు. డేటా అనలటిక్స్‌కు అన్ని శాఖల్లో అత్యంత ప్రాధాన్యమివ్వాలని అధికారులకు సీఎం మార్గనిర్దేశం చేశారు.

2




**సీఎం చంద్రబాబుకు బిల్‌గేట్స్ లేఖ..**

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్ కుయుక్తులు

### స్వర్ణదేవాలయంపై దాడికి యత్నం

తిప్పకొట్టిన భారత సైన్యం
వీడియోలు విడుదల చేసిన ఆర్మీ

పాకిస్తాన్ దాష్టీకాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నారు. భారత దేశంలో ప్రార్థనామందిరాలు, ఆలయాలపై దాడులు చేయడం ద్వారా అంతర్గత విభేదాలకు తెరలేపాలని చూసింది. ఇటీవలి దాడుల్లో ఇదే లక్ష్యంగా భారత్‌లో ప్రముఖ స్థలాలపై డ్రోన్ దాడులకు తెగించింది. ఇందులో స్వర్ణదేవాలయం కూడా ఉన్నట్లు సైనికాధికారులు ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ ను జీర్ణించుకోలేని పాకిస్థాన్.. మనదేశం మీదకు క్షిపణులు, డ్రోన్లు ప్రయోగించి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్‌లో అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు.



**-న్యూఢిల్లీ, (నినాదం)**

## నందిగం సురేశ్‌కు జూన్ 2వరకు రిమాండ్

గుంటూరు జైలుకు తరలించిన పోలీసులు

**గుంటూరు, (నినాదం):**
వైకాపా నేత, మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు మంగళగిరి కోర్టు జూన్ 2 వరకు రిమాండ్ విధించింది. ఆయన్ను పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం ఉద్దండరాయుని పాలెంలో తెదేపా కార్యకర్త రాజుపై దాడి చేసిన కేసులో ఆదివారం ఆయన్ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కోర్టులో హాజరు పరచడానికి ముందు మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో నందిగం సురేశ్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు.

2



## జంగారెడ్డి గూడెంలో మరణాలు..

టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం

**అమరావతి, (నినాదం):** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో 2022 మార్చిలో కల్తీ మద్యం కారణంగా చోటు చేసుకున్న మరణాలపై లోతుగా దర్యాప్తు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక టాస్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ముగ్గురు అధికా రులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## దోచుకోవడం తప్ప రాష్ట్రానికి చేసిందేమిటి

విద్యుత్ ఛార్జీలతో ప్రజల నడ్డి విరిచారు
జగన్ తీరుపై మండిపడ్డ జివి



**గుంటూరు, (నినాదం):**
జగన్‌కి తండ్రి వైఎస్ రాష్ట్రాన్ని దోచుకోవడం మాత్రమే నేర్పారని, నాయ్యకత్వ లక్షణాలు బోధించలేదని ఎమ్మెల్యే జీవి ఆంజనే యులు విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారని అన్నారు. అవినీతిపరులే నేడు నీతులు బోధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి రంగంతో సహా అనేక రంగాల్లో అభివృద్ధి తిరోగమనంలో సాగిందన్నారు. హేతుబద్ధత లేకుండా రాష్ట్రాన్ని విభజించిన తరవాత చంద్రబాబు అహోరాత్రులు కష్టపడుతూ ఎపిని ముందుకు తీసుకుని పోగా, దానిని వెనక్కి నెట్టే యత్నాల్లో జగన్ ఐదేళ్ల పాలన సాగిందని అన్నారు.



## మాజీ న్యాయమూర్తులందరికీ సమాన పెన్షన్ : సుప్రీం

**న్యూఢిల్లీ, (నినాదం):** కొంతమంది హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తులకు తక్కువ పెన్షన్ ఇస్తుండడంపై తాజాగా సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. ఇందులోభాగంగా.. హైకోర్టు మాజీ న్యాయమూర్తులందరికీ పూర్తిస్థాయిలో సమాన పెన్షన్ అందజేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఉద్యోగంలో చేరిన తేదీ, ఇతర విషయాలతో సంబంధం లేకుండా మాజీ న్యాయమూర్తులకు పెన్షన్ ఇవ్వాలని అత్యు న్నత న్యాయ స్థానం పేర్కొంది. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ న్యాయమూ ర్తులకు, అన్ని జిల్లాల న్యాయమూర్తు లకు పదవీ విరమణ తర్వాత ప్రయోజ నాలు సమానంగా ఉండాలని స్పష్టం చేసింది.

## నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

- నల్లమల డిక్లరేషన్ ఆవిష్కరణ
- రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు
- ఇందిర సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభం
- నల్లమలను ఆదర్శంగా నిలుపుతానన్న సిఎం రేవంత్

### గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు





నల్లమల ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పోడు భూములను వ్యవసాయానికి అనుకూలంగా మారుస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం మాచారంలో 'ఇందిర సౌర గిరిజల వికాసం' పథకాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా 'నల్లమల డిక్లరేషన్'ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం మాట్లాడారు. నల్లమల డిక్లరేషన్ ద్వారా గిరిజనుల సంక్షేమానికి రూ.12,600 కోట్లతో పనులు చేపడతామని తెలిపారు. అనంతరం నల్లమల ప్రాంతం గురించి సీఎం ప్రసంగించారు.

**- అమ్రాబాద్, (నినాదం):**

ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారని నాటి రోజులను సీఎం గుర్తు చేశారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే తన గుండె ఉప్పొంగిపోతోందన్నారు. ఈ నేపథ్యంలో సీఎం రైతులకు గుడ్ న్యూస్ చెప్పారు. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారు. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తామని శుభవార్త చెప్పారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తామని అన్నారు. దిగ్గజ కంపెనీలతో పోటీపడేలా శిల్పారామం దగ్గర మహిళలకు స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం లబ్ధిదారుల ఇంటికి స్వయంగా వెళ్లి భోజనం చేసి వచ్చానని గుర్తు చేశారు. నేడు ప్రతి పేదవాడి ఇంటికి సన్న బియ్యం అందుతోందని తెలిపారు. ఇప్పటి వరకు రైతుల కోసం రూ. 60వేల కోట్లు ఖర్చు చేశామని సీఎం వెల్లడించారు.



గతంలో వరి వేస్తే ఉరే అని అనాడు అన్నారు.. ఆ దొర మాత్రం వందల ఎకరాల్లో వరి వేసుకున్నారు.. మీరు వరి పండిస్తే బోనస్ ఇస్తామని మేము చెప్తున్నాం.. పేదలకు సన్నబియ్యం ఇస్తున్నాం.. గతంలో దొడ్డు బియ్యం ఇస్తే ఎవరూ తినేవారు కాదు.. రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చి ఆదుకు న్నాం. నిత్యావసరాల ధరలు తగ్గించడంలో మనమే నంబర్ వన్ అని కేంద్రం చెప్పింది.. శాంతి భద్రతల్లో కూడా మనమే నంబర్ వన్‌లోనే ఉన్నాం..

02

02

## తెలుగు రాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాలు..

ఐదుగురి దుర్మరణం
మృతిచెందిన కర్ణాటక యువకులు

**తాడ్వాయి,, (నినాదం):** తెలుగు రాష్ట్రాల్లో జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. నంద్యాల జిల్లాలో జరిగిన ఘటనలో ముగ్గురు.. తెలంగాణలోని ములుగు జిల్లాలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతిచెందారు. ఈప్రమాదాల్లో మొత్తం 18 మందికి గాయాలయ్యాయి.




## నిఘా ఏజెంట్లతోనూ జ్యోతి మల్హోత్రాకి సంబంధాలు

పాక్ హైకమిషన్ వ్యక్తితో కలసి ఉన్న ఫోటోలు గుర్తింపు

**న్యూఢిల్లీ, (నినాదం):** పాకిస్తాన్ కు కీలకమైన భారత ఆర్మీ సమాచారాన్ని చేరవేస్తున్నట్లు గుర్తించి అరెస్ట్ చేసిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా గూఢచర్యం కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాకిస్తాన్ నిఘా ఏజెంట్లతో ఆమె సన్నిహితంగా ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



02



## కాళేశ్వరం కమిషన్ గడువు పొడిగింపు

**హైదరాబాద్, (నినాదం):** కాళేశ్వరం ప్రాజెక్టు విఆరణ కమిషన్ గడువును ప్రభుత్వం మరోమారు పొడిగించింది. కాళేశ్వరం నిర్మాణంలో జరిగిన అవకతవకలపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువును రాష్ట్ర ప్రభుత్వం పొడిగించింది. మరో రెండు నెలలపాటు గడువు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

-వివరాలు 2లో



## ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

ప్రజల ప్రాణాలపై కూడా దృష్టి పెట్టరా
సిఎం రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు

అందాల పోటీలకే కాదు సామాన్య ప్రజలకు కడా రక్షణ కల్పించాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కెటిఆర్ ఫైరయ్యారు. అందాల పోటీల మీద పెట్టే ఖర్చు.. ప్రజల ప్రాణాలు కాపాడడానికి కూడా పెట్టాలని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘటనా స్థలానికి వచ్చి బాధితులను పరామర్శించాలని డిమాండ్ చేశారు.

– హైదరాబాద్, (నినాదం)

02

## శిల్పా శిరోద్కర్‌కు కొవిడ్ పాజిటివ్

02

**హైదరాబాద్, (నినాదం):**
తాను కొవిడ్ బారిన పడినట్టు బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అభిమానులకు విజ్ఞప్తి చేశారు. శిల్ప త్వరగా కోలుకోవాలని పలువురు అభిమానులు, నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. 'కొవిడ్ జర్నీ మళ్లీ మొదలైందా?' అంటూ సందేహం వ్యక్తం చేస్తున్నారు.



## వారంపాటు వర్షాలు

విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడి

**విశాఖపట్నం, (నినాదం):** రానున్న వారం రోజుల పాటు-రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని చెప్పింది.

02



### ప్రభుత్వ భూముల
# కబ్జాను సహించం

**విశాఖపట్నం, (నినాదం):** ప్రభుత్వ భూములు ఆక్రమించాలన్న ఆలోచన మానుకోవాలని మంత్రి నారాయణ హెచ్చరించారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామని మంత్రి పొంగూరు నారాయణ వార్నింగ్ ఇచ్చారు. నెల్లూరు సిటీ అభివృద్ధిపై అధికారులు, కాంట్రాక్టర్లు, టీడీపీ నేతలు, కో-ఆర్డినేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి.. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. త్వరలోనే సిటీ- నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం అన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ అభివృద్ధి ఎక్కడా ఆగటం లేదని స్పష్టం చేశారు.. ఇక, రాష్ట్రంలో 65 లక్ష రేషన్ కార్డులు ఉన్నాయి.. 32 వేల కోట్లు- ప్రభుత్వానికి ఖర్చు అవుతోంది.. నిబంధనల ప్రకారం అనర్హుల కార్డులు మాత్రమే తొలగిస్తున్నామని వెల్లడించారు.. కానీ, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని.. ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలను పట్టించుకోవద్దని మంత్రి పొంగూరు నారాయణ సూచించారు..

## సీఎం చంద్రబాబుకు బిల్‌గేట్స్ లేఖ

**అమరావతి, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవను అభినందిస్తూ గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్‌గేట్స్ సోమవారం లేఖ రాశారు. ఢిల్లీలో గేట్స్ ఫౌండేషన్ బృందంతో జరిగిన ఒప్పందం, సమావేశాన్ని ప్రస్తావిస్తూ సీఎం చంద్రబాబుపై బిల్‌గేట్స్ ప్రశంసలు కురిపించారు. మీరు మీ బృందంతో ఢిల్లీ వచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. మంచి వాతావరణంలో సంప్రదింపులు జరిపామని బిల్‌గేట్స్ ప్రస్తావించారు. పేదలు-అట్టడుగువర్గాల విద్య, ఆరోగ్యంలోనూ... వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధిపైనా గేట్స్ ఫౌండేషన్‌తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పందం చేసుకున్న విషయం తెలిసిందే. ఆరోగ్యరంగాన్ని పటిష్ఠ పరచడం, హెల్త్ రికార్డుల డిజిటలైజేషన్, ఏఐ అసిస్టెడ్ క్లినికల్ డెసిషన్ మేకింగ్, మెడ్‌టెక్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దడం, వ్యవసాయంలో నాణ్యమైన విత్తనాల తయారీ, సాయిల్ హెల్త్ మానిటరింగ్, తల్లీబిడ్డల ఆరోగ్యానికి మైక్రోన్యూట్రియెంట్లు అందించే అంశాలపై ఇరువురం చర్చించామని బిల్‌గేట్స్ గుర్తుచేశారు.

## నకిలీ పట్టాల పంపిణీపై విచారణ
### వంశీ కేసు విచారణ నేటికి వాయిదా

**విజయవాడ, (నినాదం):** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ మోహన్‌కు.. కొన్ని కేసుల్లో బెయిల్, ముందస్తు బెయిల్ వచ్చినా.. ఇంకా జైలులోనే మగ్గాల్సిన పరిస్థితి వచ్చింది.. నకిలీ పట్టాల పంపిణీ కేసు వ్యవహారంలో వంశీ బెయిల్ పిటిషన్ పై సోమవారం ఏలూరు జిల్లా నూజివీడు కోర్టులో విచారణ జరిగింది.. నకిలీ పట్టాల పంపిణీ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలంటూ వల్లభనేని వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టింది.. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను కీలక ఆదేశాలు జారీ చేసింది నూజివీడు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు.. ఆ తర్వాత వల్లభనేని వంశీ మోహన్ బెయిల్ పిటిషన్‌పై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది కోర్టు.. కాగా, ప్రస్తుతం గన్నవరం నియోజకవర్గంలో నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో వంశీ రిమాండ్ ఖైదీగా ఉన్నారు.. వల్లభనేని వంశీ మోహన్.. ఆయన్ని మొదట అరెస్ట్ చేసిన కిడ్నాప్ కేసు, ఆ తర్వాత గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు.. ఇలా అన్ని కేసుల్లో బెయిల్, ముందస్తు బెయిల్ వచ్చినా.. ఇప్పుడు నకిలీ పట్టాల పంపిణీ కేసులో రిమాండ్ ఖైదీగా వల్లభనేని వంశీ మోహన్ ఉన్నారు.

## విజయనగరంలో ఉగ్రమూలాల కేసు విచారణ
### నిందితులు ఇద్దరిని కస్టడీకి కోరుతున్న పోలీసులు

**అమరావతి, (నినాదం):** విజయనగరంలో ఉగ్రమూలాల కేసు విచారణలో పోలీసులు జోరు పెంచారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న సిరాజ్, సమీర్ కస్టడీ కోసం కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఇద్దరినీ కస్టడీ ఇస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. నిందితులకు నిధులు ఎవరు సమకూర్చారన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన సూత్రధారుల గుర్తింపు కోసం దర్యాప్తు ప్రారంభించారు. ఇంకొకరైన సౌదీ అరేబియా నుంచి ఐసిస్ మాడ్యూల్ ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. గతంలో రంపచోడవరం అటవీ ప్రాంతంలో బీరు బాంబు పేలుడు పరీక్షలు చేసినట్టు- గుర్తించారు. గత 6 నెల్లో సిరాజ్ 3 సార్లు సౌదీ వెళ్లినట్లు పోలీసులకు వివరాలు అందాయి. అందిన సమాచారంపై నిర్ధారణకు సిరాజ్, సమీర్‌ను పోలీసులు కస్టడీకి కోరనున్నారు. మరోవైపు విజయనగరంలో ఉగ్రమూలాల కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఈ కేసులో నిందితులు సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించినట్టు- సమాచారం. సమీర్, సిరాజ్ కలిసి అల్‌హింద్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థను స్థాపించారు. ఆరుగురు వ్యక్తులు ఇన్‌స్టా గ్రూప్ క్రియేట్ చేసుకొని.. ఇందులో సిరాజ్, సమీర్‌తో పాటు కర్నాటక, మహారాష్ట్ర యువకులు ఉన్నారని గుర్తించారు. ఈ ఆరుగురు మూడు 3 రోజుల పాటు- హైదరాబాద్‌లో కలిసి ఉంది. ఐసిస్ హ్యాండ్లర్ సౌదీ నుంచి ఇచ్చే ఆదేశాలు అమలు చేయాలని వీరు చర్చించారు. సమీర్, సిరాజ్ పేలుడు పదార్థాల ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టారు. యూట్యూబ్‌లో పేలుడు పదార్థాల తయారీ విధానం చూశారు. బాంబులు తయారు చేయాలని ఇద్దరికి సౌదీ నుంచి ఆదేశాలు రాగా.. మిగతా నలుగురుకు బాంబులు పెట్టే టార్గెట్లు గుర్తించాలని ఆదేశాలు వచ్చాయి. మరోవైపు అరెస్టు సమయంలో సిరాజ్ వద్ద భారీగా పేలుడు పదార్థాలు లభించాయి. ఈ కేసు విషయంలో ఎన్ఐఏ అధికారులు విజయనగరం టూటౌన్ స్టేషన్‌కు వెళ్లారు. కేసుకు సంబంధించిన విషయాలపై అక్కడి పోలీసులతో ఎన్ఐఏ అధికారులు మాట్లాడారు. మరోవైపు సమీర్ కాంటాక్టులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. సికింద్రాబాద్‌లో బైక్ మెకానిక్‌గా పనిచేస్తున్న సమీర్.. తల్లి, సోదరితో కలిసి సికింద్రాబాద్ బోయిగూడ రైల్ కళారంగ్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆ కాలనీ వద్ద పోలీసులు నిఘా పెట్టారు.

## అభివృద్ధి దిశగా తెలంగాణ పథకాలు

**కరీంనగర్, (నినాదం):** దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ ప్రభుత్వమూ ఏన్నడూ చేయని అభివృద్ధిని సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపుతున్నారని ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ వివరించారు. రైతులకు రుణమాఫీ వంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఇందిరమ్మ ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందని స్పష్టం చేశారు. ఇది చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనేక సంక్షేమకార్యక్రమాల్లో దళితులకు పెద్దపీట వేస్తూ వారికి సహకారం అందిస్తున్నామని అన్నారు. నిరుద్యోగులైన యువతీ యువకులకు ఉపాధి అందించాలనే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం అమలు చేయబోతున్నామని గుర్తుచేశారు. ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లకు విస్తృతంగా ఏర్పాట్లు చేశామని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దని వెల్లడించారు. మార్కెట్ యార్డుల్లో కొనుగోళ్లకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర మేరకు కొనుగోలు చేయడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

### కాళేశ్వరం కమిషన్
## గడువు పొడిగింపు




జులై నెలాఖరు వరకు గడువు పెంచుతున్నట్లు పేర్కొంది. ఇటీ-వల ఈ కమిషన్ విచారణను పూర్తి చేసింది. త్వరలోనే ప్రభుత్వానికి నివేదికను అందించనుంది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై గతేడాది నుంచి విచారణ జరిపింది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై విచారించింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను ప్రశ్నించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది.

## జంగారెడ్డి గూడెంలో మరణాలు..

**అమరావతి, (నినాదం):** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో 2022 మార్చిలో కల్తీ మద్యం కారణంగా చోటు చేసుకున్న మరణాలపై లోతుగా దర్యాప్తు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ముగ్గురు అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బృందానికి ఏలూరు ఎస్పీ కిశోర్ నేతృత్వం వహించగా.. ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ వేణు ప్రభుకుమార్, కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగం హెచ్‌వోడీ ప్రొఫెసర్ ఉమామహేశ్వరరావు సభ్యులుగా ఉంటారు.కల్తీ మద్యం కారణంగా చోటు చేసుకున్న మరణాలకు సంబంధించి జంగారెడ్డి గూడెం పోలీస్‌స్టేషన్‌లో నాలుగు వేర్వేరు కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల పరిస్థితిపైనా అధ్యయనం చేయాలని టాస్క్‌ఫోర్స్‌కు ప్రభుత్వం స్పష్టం చేసింది. మరణాలపై లోతుగా అధ్యయనం చేసి, బాధ్యులెవరో గుర్తించాలని, సాంకేతికపరమైన సిఫార్సులు కూడా చేయాలని ఆదేశించింది. కల్తీ మద్యం కారణంగా దాదాపు 22 మంది అప్పట్లో ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

# ఐదుగురు అదృశ్యం



సిద్దిపేట: పట్టణంలోని ఖాదర్‌పుర వీధిలో నివసించే ఓ కుటుంబంలోని ఐదుగురు అదృశ్యమయ్యారు. శనివారం ఉదయం నుంచి వారు కనిపించట్లేదు. ఫోన్లను ఇంట్లోనే వదిలేసి వెళ్లారు. స్థానికులు, బంధువులు ఏదైనా ఊరికి వెళ్లారని అనుకొని ఊరుకున్నారు. కానీ, రెండ్రోజులైనా వారి జాడ తెలియకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరబత్తిని బాలకిషన్‌కు అప్పులు ఉన్నాయని, తనకు డబ్బులు ఇచ్చేవారు ఇవ్వకపోవడంతో వడ్డీలు కట్టలేక ఇంట్లో నుంచి వెళ్లిపోతున్నట్లు లేఖ రాసి పెట్టారని బంధువులు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాలకిషన్ తండ్రి జనార్దన్, భార్య వరలక్ష్మి, కుమారుడు శ్రావణ్, కుమార్తెలు కావ్య, శిరీష కనిపించట్లేదని తెలిపారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అదృశ్యమైన వారి ఆచూకీ కనిపెట్టేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని ఏసీపీ మధు తెలిపారు.

### తెలుగు రాష్ట్రాల్లో
# రోడ్డు ప్రమాదాలు..

ఏపీలోని నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం పోదొడ్డి వద్ద కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. మరో ముగ్గురికి గాయాలయ్యాయి. మృతులను కర్ణాటకలోని తుమకూరుకు చెందిన సంతోష్(47), లోకేశ్ (37), నవీన్ (37)గా పోలీసులు గుర్తించారు. శ్రీశైలం, మహానంది ఆలయాలను దర్శించుకుని డోన్ మీదుగా తిరిగి వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. తెలంగాణలోని ములుగు జిల్లా తాడ్వాయిలో ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఇసుక లారీ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు మృతిచెందగా.. 15 మందికి గాయాలయ్యాయి. మృతులను చెట్టుపెల్లి శ్వేత (40), నూగ దుర్గ (38)గా గుర్తించారు. ట్రాక్టర్ మేడారం వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను ములుగు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# నందిగం సురేశ్‌కు జూన్ 2వరకు రిమాండ్

### గుంటూరు జైలుకు తరలించిన పోలీసులు

**గుంటూరు, (నినాదం):** వైకాపా నేత, మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు మంగళగిరి కోర్టు జూన్ 2 వరకు రిమాండ్ విధించింది. ఆయన్ను పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో తెదేపా కార్యకర్త రాజుపై దాడి చేసిన కేసులో ఆదివారం ఆయన్ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కోర్టులో హాజరుపరచడానికి ముందు మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో నందిగం సురేశ్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, మధుమేహం స్థాయిలను పరీక్షించారు. సురేశ్‌ను కోర్టులో ప్రవేశపెట్టే సమయంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు- చేశారు. కోర్టు ప్రాంగణంలోకి ఎవరినీ అనుమతించలేదు. ఆయన అనుచరులు భారీగా చేరుకోవడంతో వారిని అక్కడి నుంచి పంపించివేశారు. 14 రోజుల పాటు రిమాండ్ విధించింది న్యాయస్థానం. దీంతో నందిగం సురేశ్‌ను పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఇప్పటికే పలు కేసుల్లో వైసీపీ మాజీ ఎంపీ బెయిల్‌పై ఉన్నారు. సోమవారం ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం ఆయనను ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షల అనంతరం మంగళగిరి కోర్టులో మాజీ ఎంపీని పోలీసులు హాజరుపర్చారు.. కోర్టు రిమాండ్ విధించింది.గత శనివారం రాత్రి మాజీ ఎంపీ స్వగ్రామం తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో టీడీపీ కార్యకర్త రాజు అనే వ్యక్తిపై నందిగం సురేష్, అతడి సోదరుడు, అనుచరుడు మూకుమ్మడి దాడి చేశారు. తన భర్తపై హత్యాయత్నం చేశారంటూ రాజు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాజీ ఎంపీపై తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు.. రాజును కిడ్నాప్ చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు నిర్ధారించి నందిగం సురేష్‌తో పాటు మరి కొంతమందిపై కేసు నమోదు చేశారు. నిన్న (ఆదివారం) సురేష్‌ను తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం సోమవారం మంగళగిరి కోర్టులో హాజరుపర్చారు. సురేష్‌కు కోర్టు 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. వెంటనే అతడిని గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. నెల తరబడి నందిగం సురేష్ గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా శిక్ష అనుభవించి వచ్చిన విషయం తెలిసిందే. గతంలో మరియమ్మ అనే మహిళ హత్య కేసు, తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో కూడా అరెస్ట్ అయి జైలుకు వెళ్లి వచ్చారు. ఇప్పటి వరకు మాజీ ఎంపీపై 12 కేసులు ఉండగా.. ఇప్పుడు 13వ కేసు నమోదు అయినట్లు- పోలీసులు తెలిపారు. మరో రెండు కేసులు నమోదు అయితే నందిగం సురేష్‌పై పీడీ యాక్ట్ పెట్టేందుకు సిఫారసు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## అభివృద్ధికి బాబు పెద్దపీట
### ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**విజయవాడ, (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 11నెలల పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. రానున్న నాలుగేళ్లలో నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పిస్తామన్నారు. దేశంలోని కోటి సభ్యత్వం కలిగిన ప్రధాన పార్టీ తెలుగుదేశం అని ఎమ్మెల్యే కాకర్ల కొనియాడారు. వింజమూరు ఎన్వీ కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కాకర్ల టీడీపీ మహానాడు నిర్వహించారు. మహానాడులో టీడీపీ జెండా ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారకరామారావు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీ-డీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో 11 నెలల పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట వేశారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత 11 నెలల్లో పార్టీని నందమూరి తారక రామారావు అధికారంలోకి తీసుకొచ్చారు. దేశంలోని కోటి సభ్యత్వం కలిగిన ప్రధాన పార్టీ తెలుగుదేశం. రానున్న నాలుగేళ్లలో నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పిస్తాం' అని అన్నారు.

# దోచుకోవడం తప్ప రాష్ట్రానికి చేసిందేమిటి

### విద్యుత్ ఛార్జీలతో ప్రజల నడ్డి విరిచారు
### జగన్ తీరుపై మండిపడ్డ జీవీ

**గుంటూరు, (నినాదం):** జగన్‌కు తండ్రి వైఎస్ రాష్ట్రాన్ని దోచుకోవడం మాత్రమే నేర్పారని, నాయకత్వ లక్షణాలు బోధించలేదని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారని అన్నారు. అవినీతిపరులే నేడు నీతులు బోధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి రంగంతో సహా అనేక రంగాల్లో అభివృద్ధి తిరోగమనంలో సాగిందన్నారు. హేతుబద్ధత లేకుండా రాష్ట్రాన్ని విభజించిన తరవాత చంద్రబాబు అహోరాత్రులు కష్టపడుతూ ఎపిని ముందుకు తీసుకుని పోగా, దానిని వెనక్కి నెట్టే యత్నాల్లో జగన్ ఐదేళ్ల పాలన సాగిందని అన్నారు. తిరి గాడిలో పెట్టి అభివృద్ధిలో పరుగెత్తిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్న దశలో జగన్‌కి ఏమైనా అభిమానం ఉంటే తన విధానం సహకారం అందించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు. గత పాలకులు చేయరాని ఆక్రమించుకుంటె తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడు తిరిగి అభివృద్ధి చేస్తోందని గుర్తు చేశారు. జగన్ పోలవరం సహా అన్నింటిని వెనక్కి మళ్లించే యత్నాలతో ఎపిని అధోగతి పాలు చేసిందని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై కోట్ల భారం మోపారని తెలిపారు. ఐదేళ్ల పాలనలో ఏం అభివృద్ధిచేశారో వైసీపీ నాయకులు చెప్పగలరా అని ప్రశ్నించారు. బూటకపు హామీలతో అధికారం చేపట్టారని, తర్వాత వాటిని గాలికి వదలి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. అన్నక్యాంటీన్, నిరుద్యోగ భృతి, ఎస్సీ, బీసీ, ఇతర కార్పొరేషన్ల ద్వారా పథకాలు, విదేశీ చదువులకు ఇచ్చే ప్రోత్సాహకాలు నిలిపివేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించేలా ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదన్నారు. హామీలు గుప్పించడం, మభ్యపెట్టడం, ప్రజలు నెత్తిన భారం వేయడం జగన్‌కు అలవాటుగా మారిందన్నారు. వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పినా నేతల్లో మార్పు కానరావడం లేదన్నారు. వైసీపీ పాలనలో ఊరికో ఉన్మాది తయారయ్యారని.. ప్రభుత్వ ఉదాసీన వైఖరితోనే కిరాతకులు పెట్రేగారని అన్నారు.

# ఆరోగ్య సంరక్షణలో అగ్రగామిగా ఎపి

### వారసత్వ వ్యాధుల నివారణకు చర్యలు
### ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి



**విజయవాడ, (నినాదం):** ఆరోగ్య సంరక్షణలో దేశంలోనే ఏపీని అగ్ర స్థానంలో నిలపాలన్నదే తన ఆకాంక్ష అని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జన్యుపరంగా, వారసత్వంగా వస్తున్న వ్యాధులను ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం అని అన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోందన్నారు. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ చెప్పారు. విజయవాడలో పార్టీ కార్యాలయంలో వారధి గ్రీవియెన్స్ స్వీకరణలో మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. ఆరోగ్య సంరక్షణలో దేశంలోనే ఏపీని అగ్ర స్థానంలో నిలపాలన్నదే నా ఆకాంక్ష. రాష్ట్రంలో 1900 మంది హిమోఫీలియా బాధితులున్నారు. 2100 మంది తలసీమియాతో, ఇదే సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారు. జన్యుపరంగా, వారసత్వంగా వస్తున్న ఈ వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం. బాధితులకి క్రమం తప్పకుండా ఉచిత రక్త మార్పిడి చేస్తున్నాం. రాష్ట్రంలోని 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్నాం. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోంది. గిరిజన ప్రాంతాల్లో 19 లక్షల మందికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేయాల్సి ఉండగా, 10 లక్షల 50 వేల మందికి స్క్రీనింగ్ చేశారు. ఇందులో 19,000 మంది పైగా క్యారియర్స్ ఉన్నారు, 2100 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. జన్యుపరమైన సికిల్‌సెల్ ఎనీమియా స్క్రీనింగ్ తర్వాత గుర్తింపు కార్డులిస్తున్నాం. నోడలాఫీసర్లకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల పాటు- శిక్షణ ఉంటు-ంది. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ జరుగుతుందని మంత్రి సత్యకుమార్ చెప్పారు.

## శిల్పా శిరోద్కర్‌కు కొవిడ్ పాజిటివ్

**హైదరాబాద్, (నినాదం):** తాను కొవిడ్ బారిన పడినట్టు బాలీవుడ్ నటి శిల్పా శిరోద్కర్ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. జాగ్రత్తగా ఉండాలని, మాస్కులు తప్పనిసరిగా ధరించాలని అభిమానులకు విజ్ఞప్తి చేశారు. శిల్ప త్వరగా కోలుకోవాలని పలువురు అభిమానులు, నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. 'కొవిడ్ జర్నీ మళ్లీ మొదలైందా?' అంటూ సందేహం వ్యక్తం చేస్తున్నారు. సింగపూర్, హాంకాంగ్, థాయ్‌లాండ్..తదితర దేశాల్లో ఇటీవల కొవిడ్ కొత్త కేసులు ఎక్కువగా నమోదు కావడం గమనార్హం. మహేశ్‌బాబు సతీమణి నమ్రతా శిరోద్కర్ సోదరి శిల్పా శిరోద్కర్. ఈ బాలీవుడ్ నటి 'బ్రహ్మ' సినిమాతో టాలీవుడ్‌లో అడుగుపెట్టారు. పలు హిందీ సీరియళ్లలో కీలక పాత్రలు పోషించిన ఆమె 'బిగ్‌బాస్ 18' (హిందీ) కంటెస్టెంట్.భారత్‌లో కొవిడ్ పరిస్థితి అదుపులోనే ఉంది: కేంద్రంమరోవైపు, సింగపూర్, హాంకాంగ్ సహా పలు దేశాల్లో మళ్లీ కొవిడ్ కేసులు పెరుగుతున్నట్టు వస్తోన్న వార్తలతో కేంద్రం అప్రమత్తమైంది. మన దేశంలో కొవిడ్ 19 పరిస్థితి అదుపులోనే ఉందని అధికారిక వర్గాలు సోమవారం పేర్కొన్నాయి. ఈ మేరకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పలు విభాగాల అధికారులతో కీలక సమావేశం నిర్వహించారు. భారత్‌లో కొవిడ్ పరిస్థితి ప్రస్తుతం అదుపులోనే ఉన్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. మే 19 నాటికి దేశంలో 257 క్రియాశీల కేసులు ఉన్నట్లు పేర్కొన్నాయి. ఈ కేసుల్లో తేలికపాటి లక్షణాలే ఉన్నాయని.. ఆస్పత్రుల్లో చేరాల్సిన అవసరం లేదని అధికార వర్గాలు తెలిపాయి.

## ఆపరేషన్ సిందూర్‌పై ముదే సమాచారం

**న్యూఢిల్లీ, (నినాదం):** ఆపరేషన్ సిందూర్ గురించి ముందుగానే సమాచారం ఇవ్వడం వల్ల పాక్ అప్రమత్తం అయ్యిందని కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలను భారత విదేశాంగ శాఖ కొట్టిపడేసింది. ఇది దుష్ప్రచారమని పేర్కొంది. ఇలాంటి వాటితో భారత్ పరువును ప్రతిష్టకు భంగం వాటిల్లగలదని తెలిపింది. ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన తొలి దశలో పాక్ సహా ఇతర దేశాలకు సమాచారం ఇచ్చామని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపినట్లు పేర్కొంది. కానీ దాడికి ముందే ఈ సమాచారం బయటకు వెళ్లినట్లు- కాంగ్రెస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తుందని తెలిపింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సైతం జైశంకర్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని చెప్పింది. భాజపా రాహుల్ వ్యాఖ్యలను తప్పుబట్టింది. రాహుల్ తమ ప్రభుత్వంపై నిందలు మోపాలనే దురుద్దేశంతోనే ఇటు-వంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించింది. ఆపరేషన్ సిందూర్‌పై బ్రీఫింగ్ ఇస్తూ.. మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ చేసిన ప్రకటనను ఆ పార్టీ ఉటంకించింది. ఆపరేషన్ ప్రారంభించిన వెంటనే తాము ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నట్లు- పాక్‌కు చెప్పడానికి ప్రయత్నించగా.. భవిష్యత్తులో ఆ దాడులకు తాము తీవ్ర సమాధానం ఇస్తామని దాయాది దేశం చెప్పినట్లు- లెఫ్టినెంట్ జనరల్ పేర్కొన్నట్లు- భాజపా తెలిపింది. జైశంకర్ విదేశాల్లో ఉన్నప్పుడు కాంగ్రెస్ ఆయనపై ఇటు-వంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడింది. పీఐబీ సైతం కాంగ్రెస్ ఆరోపణలను తోసిపుచ్చింది. కేంద్రమంత్రి ఈ ప్రకటన చేయలేదని తన ఫ్యాక్ట్‌చెక్‌లో పేర్కొంది. రాహుల్ గాంధీ సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ ప్రారంభానికి ముందే ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లపై దాడి చేస్తున్నామని.. పాక్ సైన్యం వాటికి దూరంగా ఉండాలని భారత్ చెప్పినట్లు- జైశంకర్ పేర్కొన్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అలా చేయడం వల్ల దాయాది దేశం ముందుగానే అప్రమత్తమయ్యిందని ఆరోపించారు.

## శ్రీవారికి భారీ వెండి అఖండాలు..
### విరాళమిచ్చిన మైసూరు రాజమాత



**తిరుమల, (నినాదం):** తిరుమల శ్రీవారికి మైసూరు రాజమాత ప్రమోదాదేవి రెండు భారీ వెండి అఖండాలు (అఖండ దీపాలు) విరాళంగా అందజేశారు. రంగనాయకుల మండపంలో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఆలయ అధికారులకు వాటిని అందించారు. ఒక్కో వెండి అఖండం సుమారు 50 కిలోల బరువు ఉంటుంది. ఈ అఖండాలు శ్రీవారి గర్భగుడిలో వెలిగించే సంప్రదాయ దీపాలు. సుమారు 300 సంవత్సరాల క్రితం అప్పటి మైసూరు మహారాజు ఇలాంటి దీపాలను ఆలయానికి విరాళంగా అందించినట్లు చరిత్రలో ఉంది. శతాబ్దాల తర్వాత ఇప్పుడు మళ్లీ మైసూరు రాజమాత వాటిని సమర్పించడం విశేషం.

## ఆపరేషన్ సిందూర్‌తో పాక్ కుయుక్తులు

ఆపరేషన్ తర్వాత అక్కసుతో పంజాబ్‌లో అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకుందని మేజర్ జనరల్ కార్తిక్ సి శేషాద్రి వెల్లడించారు. వారిని సమర్థవంతంగా తిప్పికొట్టామని తెలిపారు. మన ఆపరేషన్ తర్వాత పాక్ దాడులకు పాల్పడుతుందని భారత సైన్యం అంచనా వేసింది. మిలిటరీ టార్గెట్లతో పాటు పౌరులకు చెందిన సదుపాయాలు, మతపరమైన ప్రాంతాలపై గెరిల్లా చర్యలు ఉండొచ్చని ఊహించింది. పాక్‌కు ఎలాంటి కచ్చితమైన లక్ష్యాలు లేవని తెలుసు. గోల్డెన్ టెంపుల్‌ను లక్ష్యంగా చేసుకొనే అవకాశం కనిపించింది. ముందుగానే ఊహించడంతో దానికి అదనపు రక్షణ కల్పించాం. పూర్తిగా సిద్ధమయ్యాం. మన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ గన్నర్లు.. పాకిస్థాన్ సైన్యం ప్రణాళికలను తిప్పికొట్టారు. మన స్వర్ణ దేవాలయంపై ఒక్క గీత కూడా పడకుండా అన్ని డ్రోన్లు, క్షిపణులను కూల్చివేశారని మేజర్ జనరల్ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ మెరుపు దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయారు. దాంతో వందలాదిగా పాక్ డ్రోన్స్, మిసైల్స్‌ను భారత్‌పై ప్రయోగించింది. మన ఎస్-400, ఆకాశ్ తదితర మన గగనతల రక్షణవ్యవస్థలు అద్భుతరీతిలో వాటిని నేలమట్టం చేశాయి. వాటిని ఎక్కడికక్కడ కూల్చేశాయి. దానికి సంబంధించిన వీడియోను వెస్టర్న్ కమాండ్ పోస్టు చేసిన సంగతి తెలిసిందే. ఇక పాక్ డ్రోన్లు, మిస్సైళ్ల శకలాలు చెల్లాచెదురుగా పడిన వీడియోలు పెద్దఎత్తున సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన సంగతి తెలిసిందే.

### నిఘా ఏజెంట్లతోనూ జ్యోతి మల్హోత్రాకి సంబంధాలు

26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగిన రెండు రోజుల తర్వాత న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌కు కేక్ తీసుకువస్తున్న వ్యక్తితో మల్హోత్రా కలిసి ఉన్న ఓ ఫోటో బయటకొచ్చింది. పాకిస్తాన్ పర్యటన సందర్భంగా.. జ్యోతి తాను హాజరైన పార్టీలో కేక్ తెచ్చిన వ్యక్తిని కలిసినట్లు- ఉన్న ఫోటో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీంతో జ్యోతిపై అనుమానాలు మరింత బలపడుతున్నాయి. పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న ఆ దేశ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతికి సన్నిహిత సంబంధాలున్నట్లు- ఇప్పటికే అధికారులు గుర్తించారు. భారత్- పాకిస్తాన్ మధ్య వివాదం తరువాత, పోలీసులు, వివిధ నిఘా సంస్థలు దేశవ్యాప్తంగా సామాజిక వ్యతిరేక శక్తులపై చర్యలను ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ సహకారంతో గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతోపాటు- ఇప్పటిరకు 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

### డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా..
# లోకేశ్ సీరియస్

**విశాఖపట్నం, (నినాదం):** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)లో తమకు కావాల్సినంత సంఖ్య బలం ఉందని ఏపీ టీడీపీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. జీవీఎంసీలో డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడింది. ఈ నేపథ్యంలో సోమవారం విశాఖపట్నంలో పల్లా శ్రీనివాస రావు మాట్లాడుతూ.. నిన్నటి వరకు.. డిప్యూటీ మేయర్ అభ్యర్థి ఎంపిక విషయంలో నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం కావడానికి ఒక కారణం ఉందన్నారు. గత రాత్రి 11.00 గంటలకు ఆ పదవి జనసేన పార్టీకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అయితే ఆ పదవి కోసం టీడీపీలో ఆశావాహులున్న మాట వాస్తవమని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఇక ఈ ఎన్నిక వాయిదా పడడానికి కోఆర్డినేషన్ సమస్య కూడా ఒక కారణమన్నారు. అందుకే ఈ ఇబ్బంది వచ్చిందని ఆయన తెలిపారు. జీవీఎంసీ కౌన్సిల్‌కు సభ్యులంతా వస్తారని తాము ధీమాతో ఉన్నామన్నారు. దీనికి తాను పూర్తి బాధ్యత వహిస్తానని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.మరోవైపు.. విశాఖపట్నంలో నేడు జరగాల్సిన డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడడం.. అందుకు పార్టీ కార్పొరేటర్లు గైర్హాజరు కారణం కావడంపై తెలుగుదేశం పార్టీ అధిష్టానం సీరియస్ అయింది. ఈ ఎన్నికకు గైర్హాజరైన వారికి నోటీసులు జారీ చేయాలని రాష్ట్ర నాయకత్వానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఆదేశించారు. కొందరిపై చర్యలకు వెనకాడ వద్దని ఈ సందర్భంగా రాష్ట్ర నాయకత్వానికి ఆయన కీలక సూచన చేశారు. మరోసారి ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విశాఖపట్నం డిప్యూటీ మేయర్ ఎన్నిక ఈ రోజు జరగాల్సి ఉంది. కానీ కౌన్సిల్‌లో సభ్యులు మొత్తం 74 మంది ఉంటే.. 54 మంది మాత్రమే హాజరయ్యారు. ఈ డిప్యూటీ మేయర్ ఎన్నికకు 56 మంది సభ్యులు అవసరమవుతారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికను మంగళవారం నిర్వహించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఇంకోవైపు ఈ డిప్యూటీ మేయర్ ఎన్నికకు కౌన్సిల్ సభ్యులంతా హాజరు కావాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి.

## వారంపాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు

**విశాఖపట్నం, (నినాదం):** రానున్న వారం రోజుల పాటు-రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని చెప్పింది. రాగల 24 గంటల్లో ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. బాపట్ల, నంద్యాల, అన్నమయ్య, సత్యసాయి, అనంతపురం, వైయస్ఆర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. గంటకు 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. మరోవైపు తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు కురవనున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. నేడు, రేపు అక్కడక్కడ తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈరోజు కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్ పేట్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ములుగు, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది.

# నల్లమల అభివృద్ధికి ప్రత్యేక కృషి

రాష్ట్ర ఆదాయంలో కూడా తెలంగాణ నంబర్ వన్ అని కేంద్రమే చెప్పింది. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుల కోసం రూ.60 వేల కోట్లు- ఖర్చు చేశాం అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఒకప్పుడు నల్లమల అంటే వెనుకబడిన ప్రాంతం. ఎవరో ఒక నాయకుడు వచ్చి అభివృద్ధి చేయాలని అనేవారు. సీఎంగా ఇక్కడి నుంచి మాట్లాడుతుంటే నా గుండె ఉప్పొంగిపోతోంది. పాలమూరు, నల్లమల ప్రాంత వాసినని గర్వంగా చెప్పుకొంటా. కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ఈ ప్రాంతం రుణం తీర్చు కుంటున్నా. దేశంలో ఎక్కడ ప్రాజెక్టులు కట్టాలన్నా పాలమూరు వాసులను పిలిచేవారు. ఇక్కడి ప్రజలు కట్టిన ప్రాజెక్టులు నేడు దేశానికి వెన్నెముకగా నిలిచాయి. ఇక్కడి రైతులందరికీ ఉచితంగా సోలార్ పంపుసెట్లు ఇస్తాం. వందరోజుల్లో సోలార్ విద్యుత్ మోటార్ అందిస్తాం. అచ్చంపేట నియోజకవర్గాన్ని ప్రపంచానికే ఆదర్శంగా మారుస్తాం అన్నారు. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని అంటే ఇందిరాగాంధీలా ఉండాలనే చర్చ వచ్చింది. ఆమె గతంలో పాకిస్థాన్‌తో యుద్ధం చేసి ఆ దేశాన్ని రెండు ముక్కలు చేశారు. 50 ఏళ్ల తర్వాత ఇందిరాగాంధీ పేరు చెప్పుకొంటున్నాం. దేశానికి స్వేచ్ఛనిచ్చిందే కాంగ్రెస్. అందరికీ భూములు ఇచ్చి ఆత్మగౌరవం నింపాలన్నది మా పార్టీ నినాదం. ప్రతి ఆదివాసీ గుండెల్లో ఇందిరమ్మ ఉంటుందని రేవంత్ అన్నారు. అనంతరం సతీమణితో సహా సీఎం రేవంత్‌రెడ్డి కొండారెడ్డిపల్లె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లారు. అక్కడ సీఎం దంపతులు, మంత్రులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సభాపతి గడ్డం ప్రసాద్, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమ టిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహా, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదస్థలిని ఎందుకు సందర్శించలేదు

పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సోమవారం అగ్ని ప్రమాద ప్రదేశానికి వెళ్లి కెటిఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులను ఓదార్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈ కుటుంబంలో జరిగిన విషాద ఘటన ఇంకొకరికి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఇంత పెద్ద అగ్ని ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్‌లో ఆక్సిజన్ మాస్క్ లేకుండా, ఫైర్ ఇంజన్‌లో నీళ్ళు లేకుండా ఘటనా స్థలానికి రావడం వల్లనే మా కుటు-ంబ సభ్యులను కోల్పోయాం అని బాధితులు చెప్తున్నారని అన్నారు. పాతబస్తీలోని గుల్జార్ హౌస్ అగ్ని ప్రమాదంలో మరణించిన వారి కుటు-ంబాలకు రూ.5 లక్షలు కాదు.. రూ.25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. కాగా, ఈ ప్రమాదంపై స్పందించిన ప్రభుత్వం.. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరఫున రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని డిప్యూటీ సీఎం భట్టి ప్రకటించారు.

## పుట్టుచీర వేడుకల్లో ఎమ్మెల్యే సతీమణి తూడి శారదారెడ్డి



వనపర్తి ప్రతినిధి, మే 19 (నినాదం న్యూస్): వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వ్యక్తిగత ఫోటోగ్రాఫర్ బాలరాజు కూతురు పుట్టు చీర వేడుకలు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ కృష్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి తూడి శారదారెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆడపిల్లల జీవితంలో కొన్ని ముఖ్యమైన రోజులు ఉంటాయని, అలాంటి రోజులను తల్లిదండ్రులు వారి భవిష్యత్తులో గుర్తుండి పోయేటట్లుగా నిర్వహించుకోవడం అభినందనీయమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారి కుటుంబ సభ్యులతో కలిసి ఫోటోలు దిగి సందడి చేశారు.

# వరి కొయ్యలకు నిప్పు.. దిగుబడికి ముప్పు

- భూసారం దెబ్బతింటుందని వెల్లడి
- అలాగే కలియదున్నితే భూమిలో నత్రజని పెంపు
- అవగాహన లేక కాల్చేస్తున్న రైతులు

కోదాడ,మే 19 (నినాదం న్యూస్): వరి కొయ్యలకు నిప్పు.. దిగుబడికి ముప్పుగా మారుతుందని అధికారులు సూచిస్తున్నారు. దీంతో భూమిలని సూక్ష్మజీవులు చనిపోవడంతో భూసారం తగ్గుదంటున్నారు. పర్యావరణం సైతం దెబ్బతింటుందని దీనికి బదులు వరికొయ్యలను భూమిలోనే కుళ్లబెట్టడంతో సేంద్రియ ఎరువుగా పనిచేస్తుందని సూచిస్తున్నారు. అనంతగిరి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల పరిధిలో పశుసంపద తగ్గిపోవడంతో కొద్ది మొత్తంలోనే గడ్డిని వినియోగిస్తున్నారు. మిగతా గడ్డిని ప్రతి సీజన్లో కాల్చివేస్తున్నారు. ఈ గడ్డిని కాల్చడంతో కాలుష్యం పెరుగడంతో పాటు భూసారం దెబ్బతింటుంది. గడ్డిని కాల్చడం ద్వారా నత్రజని తగ్గుతుందని .. గడ్డిని నీటితో తడిపి పొలంలోనే కలిపి దున్నడం వల్లనత్రజని పెరుగుతుందని మండల వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు. అలాగే గడ్డినికాల్చడం ద్వారా దిగుబడి తగ్గడంతో పాటు పర్యావరణం దెబ్బతింటుందని రైతులు గడ్డిని ఇష్టం వచ్చిన రీతిలో కాల్చవద్దని కోరుకున్నారు.



**అవగాన కల్పించడంలో విఫలం...**

వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు సరైన అవగాహన కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పంట కోశాక కొయ్యలకు నిప్పు పెట్టవద్దని అవగాహ న కల్పించడంలో అధికారులు విఫలం అవుతున్నారని వాపో తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే రైతులు అవగాహన లేమితో వరి కొయ్యలను కాల్చివేస్తున్నారని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు తగిన సూచనలు, సలహాలు అందించాలని రైతులు కోరుతున్నారు.

### వరి కొయ్యలు కాల్చొద్దు

**– అనంతగిరి మండల వ్యవసాయ అధికారి అందే సతీష్**



యాసంగి సీజన్ లో వరి, మొక్కజొన్న పంట సాగు చేసిన మండల రైతులు ప్రస్తుతం కొయ్యలు కాలుస్తున్నారు. దీంతో రైతులకు ఉపయోగం కంటే నష్టమే ఉంటుంది. గతంలో పంటల అవశేషాలు పత్తి కట్టె, వరి కొయ్యలు తగులపెట్టకుండా భూమిలో నే దున్నేవారు. కానీ ప్రస్తుతం ఒక రైతును చూసి, మరో రైతు పంట అవశేషాలను కాల్చుతున్నారు. దీంతో భూమిలో ఉండే సూక్ష్మజీవులు చనిపోతున్నాయి. పొగతో వాతావరణం కలుషి తమై శ్వాసకోశ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. అందుకే వరి కొయ్యలను భూమిలో కలియదున్ని ఎకరాకు 3 బస్తాల సింగిల్ సూపర్ పాస్పెట్ చల్లితే భూమిలోనే కుళ్లి ఎరువుగా ఉపయోగపడుతుంది. కాల్చడం ద్వారా దిగుబడి తగ్గడంతో పాటు, పర్యావరణం దెబ్బతింటుందని రైతులు గడ్డిని ఇష్టం వచ్చిన రీతిలో కాల్చవద్దని కోరుతున్నారు.

## అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- ప్రజా కళాకారుడు బాదే నర్సయ్య



హుజూర్‌నగర్ (గరిడేపల్లి), మే19 (నినాదం న్యూస్): కార్మికులతో కలిసి అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం జూన్ 5వ తారీఖు విజయవంతం చేయాలని హుజుర్నగర్ నియోజకవర్గంలో కార్మికులతో కలిసి కరపత్రం ఆవిష్కరణ చేశారు ప్రజా కళాకారుడు బాదే నరసయ్య మాట్లాడుతూ ఈ భూమిపై ఒకప్పుడు చాలా రకాల ప్రాణులుండేవి. అవన్నీ అంతరించిపోయాయి. ఇప్పటికీ చాలా వాటిని చంపేస్తున్నారు. పక్షులు చూద్దామన్నా కనిపించట్లేదు. తేనెటీగల సంఖ్య తగ్గిపోతోంది. ఫలితంగా ఆహార దిగుబడి తగ్గుతోంది. దిగుబడి పెంచేందుకు పురుగుమందులు, రసాయనాల వాడుతుంటే.. భూమి నాశనం అవుతోంది. సముద్ర జీవుల్ని కూడా బతకనివ్వట్లేదు. ప్రభుత్వాల మాటలే తప్ప చేతల్లో పర్యావరణ రక్షణ కనిపించట్లేదని ప్రకృతి ప్రేమికులు ఏటా ఆవేదన చెందుతూనే ఉన్నారు అని ఎద్దేవా చేశారు చిత్రమేంటంటే ఇలాంటి రోజు వచ్చినప్పుడు దేశాలన్నీ భూమిపై ఎంతో ప్రేమ చూపిస్తాయి. మరుసటి రోజు రోజు నుంచి కథ మామూలే. భూమికి అత్యంత హాని చేస్తున్నది మనుషులే. ప్రపంచ దేశాల ప్రభుత్వాలన్నీ రకరకాల కాలుష్యాలను సముద్రాల్లోకి పంపిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ వ్యర్థాల సమస్య ఉండనే ఉంది. ఇవి చాలనట్లు అధిక జనాభా సమస్య మరొకటి. వీటికి తోడు భూతాపం. ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు భగ్గుమంటున్నాయంటే కారణం భూతాపమే. తెలంగాణ హరితహారంలో కోట్ల మొక్కలు పెంచినా... చల్లదనం రావట్లేదంటే కారణం.. వాయు కాలుష్యం అంతకంటే ఎక్కువగా ఉండటం వాల్ల 1972లో తొలిసారి ప్రపంచ పర్యావరణ దినాన్ని ఐక్యరాజ్యసమితి ప్రకటించింది. ఆ రోజు.. మానవ పర్యావరణం అనే అంశంపై స్వీడన్ రాజధాని స్టాక్‌హోమ్‌లో పెద్ద కాన్ఫరెన్స్ పెట్టింది. 1974లో తొలి ప్రపంచ పర్యావరణ దినోత్సవం జరిపింది. ప్రతి సంవత్సరం జూన్ 5 రాగానే... ప్రపంచం మొత్తం పర్యావరణం గురించి మాట్లాడుకుంటుంది. ఎందుకంటే ప్రపంచ పర్యావరణ దినోత్సవం కాబట్టి. భూమికి కలుగుతున్న రకరకాల కాలుష్యాలను గురుంచి వివరించారు ఈ కార్యక్రమంలో తోట హుస్సేన్ నాయుడు, వెంకటనారాయణ, రాములు,వెంకన్న,రామయ్య, రామన్న, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో శిఖర దర్శనంతో మోక్షం

- ఇక్కడి రాజగోపురం దర్శనంతోనే శివానుగ్రహం : శ్రీ తాండవ కాశీ క్షేత్రం పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ
- నేరేడ్మెట్ శ్రీ కాశీ విశ్వనాథ ఆలయ రాజగోపురం వైభవంగా ప్రారంభం
- భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం
- మార్మోగిన శివనామస్మరణ





అల్వాల్, మే 19 (నినాదం న్యూస్): మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవు తున్న సందర్భంగా భారీ స్థాయిలో నిర్మించిన ఆలయ రాజగోపురం ప్రారంభోత్సవం సోమవారం ఉదయం నేత్రపర్వంగా జరిగింది. శ్రీ తాండవ కాశీ క్షేత్రం పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామిజీ రాక సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆయన నేరుగా స్వామి, అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగశాలలో ఐదు కలశాలకు స్వామీజీ ప్రత్యేక పూజలు నిర్వహించి యంత్ర ప్రతిష్ట, సతీసమేత నవగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామదేవతలు శ్రీ నల్ల పోచమ్మ ,శ్రీ ముత్యాలమ్మ అమ్మవార్ల వాహన యంత్ర ప్రతిష్టలను కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పీఠాధిపరులు శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ అనుగ్రహ భాష్యమిస్తూ శ్రీశైలంలో శిఖర దర్శనం వల్ల ముక్తి లభిస్తుందని , నేరేడ్మెట్ లోని శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ రాజగోపురం సందర్శిస్తే శివానుగ్రహం కలుగుతుందని స్వామీజీ స్పష్టం చేశారు. ఇక్కడి ఆలయం మంచి క్షేత్రంగా విరాజిల్లుతుందని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథుడు ఇక్కడ సాక్షాత్తుగా ఉన్నారని అన్నారు. చేశారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం పండ్లు పూలు దక్షిణ సమర్పించారు. అనంతరం స్వామీజీ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ రాజగోపురం యంత్ర శిఖర ప్రతిష్ట సందర్భంగా భారీ స్థాయిలో భక్తజనం తరలివచ్చారు.

నేరేడుమెట్ పరిసర ప్రాంతాలలోని వివిధ దేవాలయాల కమిటీ వారు ఆలయ రాజగోపురం సందర్శించారు ఈ సందర్భంగా పలువురు దాతలను, ఆలయాల కమిటీల నిర్వాహకులను శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు గత మూడు రోజులుగా కొనసాగిన రాజగోపురం శిఖర ప్రతిష్ట పూజలు వైభవంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వైస్ చైర్మన్ జీఎం రమేష్, అధ్యక్షులు బి ఎం రాజారామ్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ రాజు ,ఆలయ ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజుతో పాటు ఆలయ కమిటీ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు గంటలపాటు ట్రాఫిక్ పోలీస్ అధికారులు రోడ్ డైవర్షన్ చేసి రాజగోపురం శిఖర ప్రతిష్ట సజావుగా జరిగేందుకు సహకరించారు.

# నష్టపరిహారం ఇవ్వకుండానే.. అభివృద్ధి పనులా?

- పరిహారం ఇచ్చిన తర్వాతే పనులు కొనసాగించాలి
- తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్

కోడంగల్, మే 19 (నినాదం): మెడికల్ కళాశాల కోసం పేదల భూములు తీసుకొని నష్టపరిహారం ఇవ్వకుండా పనులు చేపట్టటం సరికాదని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్ పల్లి శ్రీనివాస్ అన్నారు, కోడంగల్ మండలం ఎర్రన్ పల్లి లోని తమ భూముల దగ్గర పనులు నిర్వహిస్తున్న స్థలాన్ని పరిశీలించి పనులను అపాలన్నారు, నిజమైన లబ్ధిదారులకు నష్ట పరిహారం ఇవ్వకుండా కొంతమంది అధికారులు, రాజకీయ నాయకులు కుమ్మక్కై ఎటువంటి భూములు లేని కాంగ్రెస్ కార్యకర్తలకు 90 లక్షల నుంచి కోటి రూపాయల వరకు నష్టపరిహారం ఇచ్చారని మండిపడ్డారు, దోపిడిదారులకు పరిహారం ఇచ్చి నిజమైన పేద రైతులకు నష్టపరిహారం ఇవ్వకుండా పేదలని మోసం చేయడం దుర్మార్గమన్నారు, భూములు లేకుండా డబ్బులు తీసుకున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకుని నిజమైన వారికి న్యాయం చేయాలన్నారు, అక్రమంగా కేసులు పెట్టిన రైతులపై వెంటనే కేసులు ఎత్తివేయాలన్నారు, భూములు కోల్పోయిన వారికి ఇంటికొక ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పిన ఇప్పటికీ ఇవ్వలేదన్నారు, నిజమైన రైతులకు న్యాయం చేయకపోతే ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తామన్నారు. నష్టపరిహారం అందకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని అన్నారు. భూబాధితులందరికీ పరిహారం అందించిన తర్వాతే పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు.



## హజ్ యాత్ర పవిత్రమైంది

- షేక్ రఫీ బాయ్‌కి సన్మానం
- ఎండి. అజీజ్ పాషా



హుజూర్‌నగర్, మే 19 ( నినాదం న్యూస్): మత పెద్దలు,ముస్లిం సోదరులు, హుజూర్ నగర్ పట్టణం నుండి మక్కా హజ్ యాత్రకు బయలుదేరుతున్న షేక్ రఫీ బాయ్ కి ముస్లిం మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండి. అజీజ్ పాషా ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఉస్మానియా మసీదులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముస్లింల మత పెద్ద ముక్తి మొహమ్మద్ లిగౌసుద్దీన్. మాట్లాడుతూ హజ్ యాత్ర విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. మక్కా యాత్ర (హజ్ యాత్ర) ఇస్లాం మతంలో చాలా ముఖ్యమైనది. ఇది ముస్లింలు తమ జీవితంలో ఒక్కసారైనా తప్పనిసరిగా చేయవలసిన ఒక దివ్యమైనది అని కొనియాడారు. మక్కా యాత్ర యొక్క ప్రత్యేకతలు మక్కా యాత్రలో అత్యంత ముఖ్యమైనది కాబాను దర్శించడం. కాబా ఇస్లాం మతంలో అత్యంత పవిత్రమైన స్థలం, దేవుని ఇల్లు. యాత్రికులు కాబాను ఏడుసార్లు ప్రదక్షిణ (తవాఫ్) చేస్తారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# గోదావరి నదిలో దొంగలు పడ్డారు.?

- అనుమతులు లేకుండానే ఇసుక దోపిడి
- నదీ ప్రవాహాన్ని నిలిపివేసిన గుత్తిదారులు
- గిరిజనుల పేరుతో భారీ దోపిడీ
- ప్రేక్షకపాత్రలో ప్రభుత్వ అధికారులు?





మణుగూరు, మే 19 (నినాదం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం లో గోదావరి నదిలో దొంగలు పడ్డారు. ఎటువంటి అనుమతులు లేకుండానే ఇసుకను ఇష్టానుసారంగా దోచుకుని పోతున్నారు. దోపిడీకి అడ్డొస్తున్న జీవనది గోదావరి జలాలను కూడా అడ్డుకట్ట వేసి నిలుపుదల చేశారు. దిగువ ప్రాంతానికి వెళ్లాల్సిన గోదావరి నీరు కూడా గుత్తి దారులుఅక్రమ రోడ్డు నిర్మాణంతో నదీ ప్రవాహం కూడా నిలిపివేశారు. గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వము ఇసుక సొసైటీలను కేటాయిస్తుంది. ఇదే అనువుగా భావించిన గుత్తేదారులు మాయమాటలతో గిరిజనులను బురిడీ కొట్టిస్తూ ఇసుక క్వారీలను స్వాధీనం చేసుకుంటున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన అనుమతులు గిరిజనులకు ఎంత మాత్రం ఉపయోగపడటం లేదు. గిరిజన వర్గంలో కూడా అతి ఉత్సాహము ధన దాహం ఎక్కువైనట్లు తెలుస్తుంది. అధిక ఆదాయం కోసం గుత్తేదారులను ఆశ్రయిస్తూ వారికి కేటాయించిన ఇసుక కోరీలను బహిరంగంగానే వాళ్ళకి అప్పగిస్తున్నారు. గిరిజన సంఘాలకు ఇచ్చిన ఇసుక క్వారీకమిటీలు వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు కూడా హాజరై తీర్మానం చేస్తున్నారు. ఎన్ని చేసినా ఎన్ని నిబంధనలు పెట్టినా గుత్తేదారులు తుంగలోకి తొక్కుతూ అడ్డదారిలోఇసుకను దోచుకుని పోతున్నారు. హైదరాబాద్ ఖమ్మం వరంగల్ పట్టణాలలో ఇసుకకు భారీ డిమాండ్ పెరిగింది. దీంతో గుత్తేదారులు రంగంలోకి దిగి ఏదోరకంగా డబ్బు ఆశ చూపించిగిరిజనులను బురిడీ కొట్టిస్తూ ఇసుకరీచ్ లను స్వాధీనం చేసుకుంటున్నారు. దీంతో గుత్తేదారులు బరితెగించి ప్రభుత్వ అధికారులను, సంబంధిత మైనింగ్ శాఖ అధికారులను, నోరు మెదపకుండా డబ్బులతో కట్టివేస్తున్నారు. మణుగూరు చుట్టుపక్కల ప్రాంతాల్లో జీవనదిగా ప్రవహించే గోదావరిలో పెద్దపెద్ద పొక్కిలిన్లతో అట్టడుగు ప్రాంతం నుంచి ఇసుకను తోడుస్తూ అక్రమ మార్గంలో తరలిస్తున్నారు. గిరిజన సొసైటీలకు ఇచ్చిన ప్రభుత్వభ అనుమతుల్లో నదిలో ఎక్కడ భారీ వాహనాలను గాని పొక్కిలిన్ గాని వాడకూడదనేది ఖచ్చితమైన నిబంధనలు ఉంది. నిబంధన సైతం తుంగలో కి తొక్కినది మధ్య భాగంలోని రహదారులు నిర్మించి ఇసుకను భారీగా తరలిస్తున్నారు. దీంతో గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో భూగర్భ జలాలు పూర్తిగా ఎండిపోయాయి. త్రాగునీరు దొరక్క పరవాక ప్రాంత గ్రామాల్లో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇసుక గుత్తేదారులు చేపట్టి నచర్యలకు గిరిజనులకి గిరిజనులకు మధ్య వివాదాలు సృష్టించి ఒక వర్గంపై మరో వర్గం దాడులు చేసేపరిస్థితికి వచ్చింది. ఈ పరిస్థితిని అంచనా వేసిన గుత్తేదారులు డబ్బు ఎద జల్లి తన పని తాను గప్చుప్ గా సాగిస్తున్నారు. దీంతో పరిమితికి మించి ఇసుకను లారీలలో నింపుకొని రహదారులు కూడా ధంసమయ్యే విధంగా ఇసుకను పెద్ద ఎత్తున హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇసుక గుత్తిదారులు లక్షల్లో ఖర్చు పెడుతూ గిరిజనులను తన వైపు తిప్పుకొని గిరిజన గ్రామాల్లో వివాదాలు సృష్టించి అయోమయం పరిస్థితిని కల్పిస్తున్నారు. ఇచ్చిన అనుమతులను తుంగలో తొక్కి వేసి ఇష్టానుసారంగా అనుమతి లేని ప్రాంతాల్లో ఇసుకను తరలిస్తూ చివరికి గోదావరి మధ్యలో కూడా రహదారులు నిర్మించి నీటి ప్రవాహాన్ని నిలిపివేసి ఇసుకను అక్రమార్గంలో తరలిస్తున్నారు. గోదావరి పరివాహ ప్రాంతాల్లో ఉన్న రహదారులని ధ్వంసం అయిపోతున్నాయి. మణుగూరు నుంచి హైదరాబాద్ ప్రాంతాలకు ప్రధాన రహదారులని పరిమితికి మించిన లోడుతో ఇసుకను తరలిస్తున్నారు. దీంతో ప్రధాన రహదారులు కూడా ధ్వంసం అయి పోతున్నాయి. గిరిజన ప్రాంతంలో అడ్డు తిరిగిన గిరిజనుల పై దాడులు చేసి బెదిరింపులకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఇసుకను తరలించే ప్రాంతాల్లో గిరిజన తెగలను వేరుచేసి ఒక తెగను ఇసుక క్వారీల్లో రక్షణ కవచంగా వాడుకుంటూ గిరిజనులను శ్రమను ఆదాయంగా మార్చుకుంటున్నారు. గోదావరి పరివాహ ప్రాంతాల్లో ఇసుకను నిరోధించేందుకు రాజకీయ పార్టీలు గానీ గ్రామ ప్రజలు గాని అడ్డొచ్చిన వారిపై దౌర్జన్యాలు చేస్తూ బహిరంగంగా ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారు. జరిగిన విషయానిపై పోలీసులను ఆశ్రయించిన బాధితులకు న్యాయం జరగడం లేదు. స్థానిక అధికారుల నుంచి జిల్లా అధికారుల వరకు కూడా ఎవరు నోరు మెదపడం లేదు. గుత్తేదారులు ఎంత పెద్ద ఎత్తులో లాబింగ్ చేసి ఉంటా రోరాజకీయంగా డబ్బు పరంగా అంగుహర్బలంతో వందల లారీలు ఇసుకను హైదరాబాద్ ప్రాంతానికి తరలిస్తూ వందల కోట్లు అర్జిస్తున్నారు. ప్రభుత్వాన్ని కట్టిన కొంచమే గాని వేల కోట్లల్లో అక్రమంగా సంపాదిస్తూ గవర్నమెంట్ ఆదాయానికి గండి కొడుతున్నారు. అయిన ప్రభుత్వ అధికారులు అంత ప్రేక్షకు పాత్ర వహించి గుత్తేదారుల ఆగడాలను అదుపు చేయడం లేదు. గోదావరి నదిపై నిర్మించిన సీతారామ ప్రాజెక్టులను సైతం అక్రమంగా రహదారులను నిర్మించి ప్రాజెక్టు చుట్టు ప్రాంతాల్లో ఇసుకనునంత దోచేస్తున్నారు. పినపాక నియోజకవర్గం లో గోదావరి పరివాహ ప్రాంతాల నుంచి రోజుకి సుమారు 5000ల లారీలు ఇసుకను హైదరాబాదు ఖమ్మం వరంగల్ ప్రాంతానికి తరలించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టుగా మారింది. గుత్తేదారుల తీరుతో గిరిజన గ్రామాల్లో అలజడి సృష్టించుకుంటూ ఒకరిపై ఒకటి దాడులు కూడా చేసుకుంటున్నారు. దీంతో గోదావరి పరివాహ ప్రాంతాల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటిపోయాయి. త్రాగినీరు దొరక్క ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ గుత్తేదారుల ఆగడాలని అదుపు చేయాలని ప్రజలు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

IndusInd Bank

**ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్**
PNA హౌజ్, 1వ అంతస్తు, ప్లాట్ నెం.57 మరియు 57/1, స్ట్రీట్ నెం.17, ESIC ఆఫీస్ దగ్గర, MIDC అంధేరి (ఈస్ట్),

**బంగారు ఇ-వేలము - బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా, క్రింద తెలిపిన రుణగ్రహీతలు & ఇతరులు ఇడస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్ నుండి బంగారు రుణ సదుపాయం పొందినారు. ఒప్పంద నియమనిబంధనలను ఉల్లంఘించి మరియు రుణము తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున ఈ రుణములోని తనఖా పెట్టిన బంగారమును బహిరంగ వేలము నిర్వహించుటకు నిర్ణయించినారు. సంబంధిత వేలము నిర్వహించి/ బిడ్డు మొత్తమును వారి/ రుణగ్రహీతల సంబంధిత రుణ ఖాతా(లు)లలో జమ చేయుదురు మరియు రుణ ఖాతాకు అనుసంధానం చేయుదురు.
తనఖా పెట్టిన బంగారమును "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఏలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో, అది అలానే" ప్రాతిపదికన నిర్వహించబడును. ఆసక్తి గల బిడ్డర్లు వేలములో పాల్గొనుటకు ఇండస్‌ఇండ్ బ్యాంక్ వారి వెబ్‌సైట్ : **www.indusind.com** మరియు ఆమోదిత వేలము సర్వీస్ ప్రొవైడర్ లోని నియమనిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించవలసిందిగా కోరడమైనది.
సదరు వేలము ఇండస్‌ఇండ్ బ్యాంక్ వారి ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌పై వారి వెబ్‌పోర్టల్ : **https://www.bankeauctions.com** ద్వారా నిర్వహించబడును.
బిడ్డు పత్రములు, డిక్లరేషన్, నియమనిబంధనలు ఇండస్‌ఇండ్ బ్యాంక్ వారి వెబ్‌సైట్ అనగా **https://www.indusind.com** మరియు ఆమోదిత వేలము సర్వీస్ ప్రొవైడర్ **https://www.bankeauctions.com.** నందు లభించును.
అమ్మకపు నియమనిబంధనలలో ఏవైనా మార్పులు లేదా సవరణలకు సంబంధించి అధీకృత అధికారి పూర్తి విచక్షణ మేరకు హక్కులు కలిగియున్నారు.

| GL A/c No | ఖాతాదారుని పేరు | బ్రాంచ్ | బ్రాంచ్ సంప్రదించు నెం. | బంగారం బరువు గ్రాములలో |
|---|---|---|---|---|
| 704001057512 | ఎస్ఎల్ఎన్ రామ్ రెడ్డి ఫ్రెష్ చికెన్ | కూకట్‌పల్లి | 9849156846 | 68.73 |
| 704001123439 | మర్జియా ఫాతిమా | బంజారాహిల్స్, రోడ్ నెం.3 | 9642587070 | 43.15 |

బిడ్ దాఖలు చేయుటకు ఆఖరి తేది : ఈ నోటీసు తేది నుండి **22.05.2025న సా.5.00** గం.లలోగా.
**వేలము తేది : 23.05.2025న ఉ.11.00 గం.లకు.**
రుణగ్రహీతలు వేలము ప్రారంభమునకు ముందే బకాయి పూర్తి మొత్తం చెల్లించుటకు అవకాశం కలదు. అలా చేసినచో ఇండస్‌ఇండ్ బ్యాంక్ వారి నియమనిబంధనలు అనుసరించి వారు తనఖా పెట్టిన బంగారమును విడిపించుకోనవచ్చును.

తేది : 19.05.2025
ప్రదేశం : హైదరాబాద్
అధీకృత అధికారి
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్

बैंक ऑफ़ इंडिया
బ్యాంక్ ఆఫ్ ఇండియా BOI

**ఖైరతాబాద్ బ్రాంచ్,**
గ్రౌండ్ ఫ్లోర్, పి.టి.ఐ. బిల్డింగ్, ఎ.సి. గార్డ్స్, మాసబ్ ట్యాంక్, హైదరాబాద్-500004, ఫోన్: 040-2332 3923, 2332 3924

**స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖైరతాబాద్ బ్రాంచ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు **తేది: 15.07.2024** ప్రకారము రుణగ్రహీత **శ్రీ బొమ్మిశెట్టి రాజు మరియు శ్రీమతి బొమ్మిశెట్టి శైలజ,** ఇరువురి చిరునామా: ఎస్ఆర్ఓ నాంపల్లి క్రింద, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, బోడుప్పల్ మున్సిపాలిటీ, చెంగిచెర్లగ్రా॥, శివ దుర్గ నగర్ వద్ద సర్వే నెంలు. 76/7, 76/9, 76/10/ఏ లలోని విస్తీర్ణము 139 చ॥గ॥లు లేదా 116.20 చ॥మీ॥ల కలిగిన ప్లాట్ నెం. 123లో 116.20 చ॥మీ॥ల ప్లింత్ ఏరియా గల ఇం.నెం. 2-84/2/123 వారిని నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **గృహ రుణము (86097511000473) కొరకు రూ. 42,97,232 + 29.06.2024** నుండి సాలుకు 9.40% చొప్పున తదుపరి వడ్డీ + 2.00% చొప్పున జరిమాన వడ్డీ, నెలవారి చెల్లింపులతో ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటితో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరబడియున్నారు.
**శ్రీ బొమ్మిశెట్టి రాజు మరియు శ్రీమతి బొమ్మిశెట్టి శైలజ** లను సదరు రుణగ్రహీత(లు) రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతని సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది: 16 మే, 2025**న స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి **శ్రీ బొమ్మిశెట్టి రాజు మరియు శ్రీమతి బొమ్మిశెట్టి శైలజ** లను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారికి చెందవలసిన బకాయి మొత్తము **గృహ రుణము (860975110000473)** క్రింద **రూ. 42,97,232 + 29.06.2024** నుండి సాలుకు 9.40% చొప్పున వడ్డీ + సాలుకు 2.00% చొప్పున జరిమాన వడ్డీతో నెలవారి ఛార్జీలు మరియు ఖర్చులు, వ్యయములు మొ॥గు॥ వాటి క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటలో లభ్యతనందు గల సమయమునకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 నందలి ఉప సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతల దృష్టికి తేవడమైనది.
**స్థిరాస్తుల వివరణ:** ఎస్ఆర్ఓ నాంపల్లి క్రింద, రంగారెడ్డి జిల్లా, ఘట్‌కేసర్ మం॥, చెంగిచెర్ల గ్రా॥ & గ్రామ పంచాయతీ, శివ దుర్గ నగర్ వద్ద సర్వే నెంలు. 76/7, 76/9, 76/10/ఏ లలోని 139 చ॥గ॥లు లేదా 116.20 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 123లో 116.20 చ॥మీ॥ల ప్లింత్ ఏరియా గల ఇం.నెం. 2-84/2/123 **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 122, **దక్షిణం:** ప్లాట్ నెం. 124, **తూర్పు:** 30" వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 150.

గమనిక: ఇంతకు పూర్వము 09.10.2024తో జారీ చేసిన స్వాధీన నోటీసును అధీకృత అధికారికి గల స్వేచ్ఛ మేరకు తాజా నోటీసు జారీ చేయు నిమిత్తం దానిని ఇందుమూలంగా ఉపసంహరించుకోవడమైనది.

తేది: 16 మే, 2025,
ప్రదేశం: హైదరాబాద్,
బ్యాంక్ ఆఫ్ ఇండియా, అధీకృత అధికారి,
ఖైరతాబాద్ బ్రాంచ్

Protium

**ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ఆఫీస్ ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన ( సెక్షన్ 13(4) & అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) (SARFAESI యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా** వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : 11 మార్చి, 2025తో** జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: పరాస్ సన్నార్ బజార్, దాని యజమాని : మీర్ మహమ్మద్ ఉద్దీన్ అలీ ఖాన్ తండ్రి మీర్ కమాల్ ఉద్దీన్ అలీఖాన్, & సహ-రుణగ్రహీత 1) మీర్ మహమ్మద్ ఉద్దీన్ అలీ ఖాన్ తండ్రి మీర్ కమాల్ ఉద్దీన్ అలీఖాన్, 2) అలియా అంజుమ్ భర్త మీర్ మహమ్మద్ ఉద్దీన్ అలీ ఖాన్** వారికి చెందిన **రుణ ఖాతా నెం.GS018EEL2210526** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది : 11 మార్చి, 2025 నాటికి రూ.20,77,535.26 (రూపాయలు ఇరవై లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల ముప్పై ఐదు మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే) ను** నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది : 19 మే, 2025న స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది : 11 మార్చి, 2025 నాటికి రూ.20,77,535.26 (రూపాయలు ఇరవై లక్షల డెబ్బై ఏడు వేల ఐదు వందల ముప్పై ఐదు మరియు పైసలు ఇరవై ఆరు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.
**స్థిరాస్తులు :** హైదరాబాద్ జిల్లా, గౌలిపుర వద్ద గల 250 చ.గ.లలో 85.78 చ.గ.లు లేదా 71.71 చ.మీ.ల విస్తీర్ణం మున్సిపల్ నెం.23-6-723/ఎ గల ఇంటి పోర్షన్ యావత్తు. ఇది వాటికి జత చేసిన ప్లాన్‌లో ఎర్ర రంగులో మరింత స్పష్టంగా గీయబడినది. **సరిహద్దులు: ఉత్తరం:** ఇం.నెం.23-06-723 యొక్క పోర్షన్, **దక్షిణం:** సయ్యద్ అహ్మద్ ఇల్లు, **తూర్పు:** లేన్, **పడమర :** ఇం.నెం.23-06-723 యొక్క పోర్షన్, ఇతర అన్ని హక్కులు, భవనములు, పెంపుదలలు మరియు అనుబంధపు అనుభవ హక్కులు అదనము.

స్వాధీనత తేది: 19 మే, 2025
ప్రదేశం: హైదరాబాద్, తెలంగాణ.
ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్
(అధీకృత అధికారి)

# ఎన్నికలకు ముందే గ్రామాలు బలపడాలి !

స్థానిక ఎన్నికలు ఇదిగో అదిగో అంటూ కాలం గడిపేస్తున్నారు. ఇప్పటికైతే ఎప్పుడు ఎన్నికలు జరుపు తారన్న గ్యారెంటీ లేదు. తమకు పరిస్థితలు అనుకూలంగా ఉన్నాయా లేదా అన్న ధోరణిలో తెలుగు వల్లభులు లెక్కలు వేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితుల కోసం చూస్తున్నారు. ఈ క్రమంలో వివిధ కార్యక్రమాలతో ప్రజల్లో మంచి మెప్పు పొందేలా కార్యక్రమాలు చేస్తున్నారు. అయితే ఎవరు అధికారంలోకి వచ్చినా స్థానిక సంస్థలను బలోపేతం చేసి, గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు రచించడం లేదు. గ్రామస్థాయిలో కూడా పెత్తనం తమ చేతుల్లో ఉండేలా చూస్తున్నారు. వారు విధించే పన్నులను, పనులను వీరే చేస్తున్నారు. దీంతో గ్రామాలు ఆర్థికంగా బలపడడం లేదు. పెత్తనం తమ గుప్పిట్లో పెట్టుకుని సర్పంచ్‌లను డమ్మీలుగా గామర్చారు. గత జగన్ ప్రభుత్వం ఎపిలో సర్పంచ్‌లకు సమాంతరంగా వలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టారు. చంద్రబాబు జన్మభూమి కమిటీలను పెట్టారు. ఇప్పుడు తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తామంటున్నారు. రాజీవ్ గాంధీ స్థానిక ప్రభుత్వాల బలోపేతం కోసం తీసుకుని వచ్చిన రాజ్యాంగ సవరణలను తుంగలో తొక్కుతున్నారు. గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాలకురచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయి లో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇవ్వడం ద్వారా గ్రామాలను బలోపేతం చేయాలని కేంద్రం ఆలోచన చేసినా అందుకు పాలకులు సిద్దంగా లేరు. వివిధ పథకాలతో చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకోవడం లేదు. గ్రామాలు చేయాల్సిన నిర్ణయాలను సచివాల స్థాయిలో తీసుకుంటున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయ కుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్య

సంపాదకీయం



వస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామపంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్ధకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల కు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగదొడ్లు నిర్మించు కునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్ లను బాధ్యులను చేయక పోవడం వల్ల కార్యక్రమాలు విజయవంతం కావడం లేదు. గ్రామస్థాయిలో పని ఏదైనా సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా అమలు చేయాల్సి ఉంది. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. దీంతో వ్యవస్థ బలోపేతం అవుతుంది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురుగుకాల్వల్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేసేవారు లేనందున దుర్వాసన వెదజల్లు తుండటంతో పల్లె ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రహదారుల్లోనే మురుగు నీరు ప్రవహిస్తుండటం దోమల బెడద తీవ్రం కావడంతో రోగాల బారిన పడుతున్నారు. అనేక అంటురోగాలు ప్రబలుతున్నాయి. మలేరియా, డెంగ్యూ విజృంభిస్తోంది. సర్పంచ్‌లు ఉన్నా లేకున్నా ఈ పనులను పెద్దగా పట్టించుకోవడంలేదు. ఇలాంటి సమస్యలనే ఇప్పుడు అధ్యయనం చేయాలి. గ్రామాలను బలోపేతం చేయాలి. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను,పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.సర్పంచ్‌లకు పూర్తిస్థాయి అధకారాలను దఖలు పరచాలి. నిధులు సకాలంలో విడుదల చేయాలి. అప్పుడే గ్రామాలు బలపడతాయి. ఎన్నికలకు ముందే ఈ పనులు పూర్తి చేసేలా ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవాలి.

# మంచిని పెంచుకోవాలి !

సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసినవాడు శాంతి పొందుతాడని శ్రీకృష్ణ ఉవాచ. 'ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది.అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసిమెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది– అహం తప్ప! బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి– ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి. సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే– మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి.

## పల్లె ప్రగతికి బిఆర్ఎస్ ప్రత్యేక కృషి - మాజీ మంత్రి ఎర్రబెల్లి వెల్లడి

పల్లె పట్టణ ప్రగతి కార్యాక్రమాలను ఉమ్మడి వరంగల్ జిల్లాలో పటిష్టంగా నిర్వహించామని, కానీ ప్రస్తుం గ్ఆమాలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అనేక కార్యక్రమాలు విజయం సాధించాయి. గ్రామాలను పచ్చగా,పరిశుభ్రంగా నిలిపేందుకు అధికారులు కృషి చేసారు. ప్రజాప్రతినిధులు, అధికారుల ఆశయానికి అడుగులు పడ్డాయి. సమీక్షలు, సమావేశాలు నిర్వహించి సర్పంచ్‌లను పురమాయించడంతో గ్రామాల అభివృద్ధిపై ప్రజలు దృష్టి సారించారు. గ్రామంలో గ్రామ పారిశుద్ధ్య కమిటీని ఏర్పాటు చేశాం. అందులో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు సభ్యులుగా ఉండేలా చర్యలు తీసుకున్నాం. ఎన్నికల హామీలో లేని అనేక సంక్షేమ పథకాలు, అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎర్రబెల్లి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం విస్మరించిందని, 24గంటల ఉచిత విద్యుత్ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని ఎర్రబెల్లి అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. సమైక్య రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగానికి 24గంటల ఉచిత కరంటు అందించడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. రైతుల కళ్లలో వెలుగులు చూడాలన్న లక్ష్యంతో కేసీఆర్ నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడితే కరంటు కష్టాలు ఏర్పడుతాయన్న ఆంధ్ర పాలకుల విమర్శలకు దీటుగా 24గంటల ఉచిత కరంటు ఇచ్చి చూపారని అన్నారు. రైతాంగానికి కరంటు సమస్య తలెత్తకుండా ఎక్కడికక్కడ సబ్‌స్టేషన్లు మంజూరు చేసినట్లు వెల్లడిరచారు.

# పంచాయతీలను ఆర్థికంగా ఆదుకోవాలి

## సర్పంచ్‌ల బాధ్యతలను పెంచాలి - గ్రామస్థాయిలో ఉపాధి పనులను జోడించాలి

హైదరాబాద్ : పంచాయితీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప మార్పు కానరాదని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని అంటున్నారు. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్ లకు ఉండాలి. పల్లెల్లో ఏ పనులు చేయాలో సిఎం స్థాయిలో అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. ఎన్నికలకు ముందే ఇవన్నీ నిర్ధారించాలి. తెలుగు రాష్ట్రాల సిఎంలు ఇందుకు పూనుకోవాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడిరచడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం



చుట్టాలి. గ్రామాల నిధులు గ్రామాలకే చెందేలా చేయాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించేలా చేస్తే నిధుల దుర్వినియోగం తప్పుతుంది. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేస్తే పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుం టుంది. ఈక్రమంలో అధికారులు పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవాల్సిన అసవరం ఉంది. ఇలాచేస్తే కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏ పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి ఊరట కలుగనుంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించ వచ్చని అధికారులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని పలువురు రాజకీయ నేతలు కూడా అంగీకరిస్తున్నారు. దీనివల్ల పల్లెలు పరిశుభ్రంగా మారతాయి. పంచాయతీలకు ఆర్థికభారం తప్పుతుంది.గ్రామ పంచాయతీల్లో ఇదివరకే డంపింగ్ యార్డుల నిర్మాణ పనులను ఉపాధి కూలీలతో చేపడుతున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు. అలాగే చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనులతో ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

# నిర్లక్ష్యానికి భారీ మూల్యం

**నగరాల్లో మారణహోమం సృష్టిస్తున్న అగ్నిజ్వాలలు**

హైదరాబాద్‌లో ఇటీవల సంభవించిన ఘోర అగ్ని ప్రమాదం, ఎనిమిది మంది చిన్నారులతో సహా పదిహేడు నిండు ప్రాణాలను బలిగొంది. ఇది కేవలం వార్త కాదు, మేల్కొలుపు పిలుపు. భారతదేశం వేగంగా విస్తరిస్తున్న పట్టణ ప్రాంతాలు అగ్ని ప్రమాదాలకు ఎంత నిస్సహాయంగా మారుతున్నాయో ఈ దుర్ఘటన మరోసారి స్పష్టం చేసింది. ఇది కేవలం ఒక విషాద ఘటన మాత్రమే కాదు; వ్యవస్థాపక లోపాలు, మౌలిక సదుపాయాల కొరత, సమిష్టి బాధ్యతలో ఉన్న వైఫల్యాల కారణంగా పదే పదే సంభవిస్తున్న దుస్థితికి ఇది నిదర్శనం. ఇలాంటి ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరుగుతాయని అనుకుంటే పొరపాటే. తరచుగా ఇవి నిబంధనల ఉల్లంఘనలు, మౌలిక లోపాలు, భద్రత పట్ల నిర్లక్ష్యం వంటి పలు అంశాల కలయిక పర్యవసానమే. ఈ విపత్తుల విష వలయం నుండి బయటపడాలంటే, మన నగరాలు ఎందుకు అగ్నికి ఆహుతవుతున్నాయో సమగ్రంగా విశ్లేషించి, భవనాలను నిర్మించే, నియంత్రించే, నివసించే విధానంలో సమూల మార్పులు తీసుకురావాలి.

**తక్షణ కారణాలు:** నిర్లక్ష్యపు నిప్పు రవ్వలు మంటలు చెలరేగడానికి ముఖ్య కారణాలు చూస్తే, భవనాల్లో ఎక్కువగా దారితీసేవి విద్యుత్ సంబంధిత లోపాలే. నాసిరకం విద్యుత్ వైరింగ్, నిర్వహణ సరిగా లేని పాత వ్యవస్థలు, అధిక లోడు మోస్తున్న సర్క్యూట్లు, అర్హత లేని వ్యక్తులతో చేయించిన తాత్కాలిక మరమ్మతులు – ఇవన్నీ షార్ట్ సర్క్యూట్లు, వైరింగ్ కాలిపోవడానికి ప్రధాన కారణాలుగా నిలుస్తాయి. ముఖ్యంగా పురాతన భవనాలలో, నిబంధనలకు విరుద్ధంగా విస్తరించిన నిర్మాణాలలో ఈ సమస్య తీవ్రం. ఇది నివాస, వాణిజ్య స్థలాలను క్షణంలో అంటుకునే పదార్థాలుగా మారుస్తుంది. వంట గ్యాస్ సిలిండర్ల లీకేజీలు, లోపభూయిష్టమైన రెగ్యులేటర్లు, గ్యాస్ పైప్‌లైన్లు కూడా ప్రమాదకరమే. సులభంగా మంటలు అంటుకునే వస్తువులైన పెయింట్స్, రసాయనాలు, ప్లాస్టిక్ వంటివి అజాగ్రత్తగా నిల్వ చేయడం, ఇంకా మానవ నిర్లక్ష్యంకూడా ఇటువంటి ప్రమాదాలకు తోడవుతున్నాయి. అజాగ్రత్తగా వదిలేసిన సిగరెట్లు, వంట చేసేటప్పుడు శ్రద్ధ వహించకపోవడం, సరిగా పర్యవేక్షించకుండా హీటింగ్ పరికరాలు వాడటం వంటివి చిన్నగా మొదలై పెద్ద విపత్తులుగా రూపాంతరం చెందుతాయి. కనీస భద్రతా వ్యవస్థలు లేని ప్రదేశాలలో ఈ లోపాలు ప్రాణాంతకంగా మారతాయి.

పట్టణ సవాళ్లు:

ఈ తక్షణ కారణాలు భారతీయ నగరాల ప్రత్యేకమైన, తరచుగా గందరగోళ పరిస్థితులలో వేళ్ళూనుకుపోతాయి. ప్రణాళికాబద్ధం కాని వేగవంతమైన పట్టణీకరణ అధిక జనసాంద్రతకు దారితీసింది. వాణిజ్య, నివాస స్థలాలు పక్కపక్కనే ఉండటం, ఒకే భవనంలో వివిధ అవసరాలకు వినియోగించడం అగ్ని ప్రమాదాల తీవ్రతను పెంచుతుంది. అనేక నగర చారిత్రక కేంద్రాలు, ఇరుకైన వీధులు, ఒకదానికొకటి ఆనుకుని ఉండే భవనాలతో నిండి ఉంటాయి. ఇవి ఆధునిక అగ్నిమాపక వాహనాలు, రెస్క్యూ పరికరాలు సంఘటనా స్థలానికి చేరుకోవడానికి, పనిచేయడానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తాయి. చిన్న మంటలు కూడా నియంత్రణకు అందని మహా విషాదాలుగా మారతాయి. అక్రమ నిర్మాణాలతో పాటు ఆక్రమణలు అత్యవసర మార్గాలను మూసివేస్తాయి. ప్రాణాలను కాపాడే అవకాశాలను తగ్గిస్తాయి. సరైన నిష్క్రమణ మార్గాలు లేకపోవడం వల్ల మంటలు చెలరేగినప్పుడు భవనం నుండి బయటపడటం కష్టమవుతుంది.

**నియంత్రణ వైఫల్యం - చట్టాలున్నాయి, అమలు లేదు:** సమస్యకు మరో కీలక కోణం ఏమిటంటే, మన దేశంలో అగ్ని భద్రతా నియమాలు ఉన్నప్పటికీ, వాటి అమలులో తీవ్ర లోపాలున్నాయి. నేషనల్ బిల్డింగ్ కోడ్ , వివిధ రాష్ట్రాల అగ్నిమాపక సేవల చట్టాలు భవన నిర్మాణంలో భద్రతా ప్రమాణాలైన ఫైర్–రెసిస్టెంట్ మెటీరియల్స్ వాడకం, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ డిటెక్షన్, అణచివేత వ్యవస్థలు, తప్పనిసరి ఆడిట్‌లు, నిరభ్యంతర ధృవీకరణ పత్రం తప్పనిసరి చేస్తాయి. అయినప్పటికీ వీటి ఆచరణలో అనేక లోపాలున్నాయి.

**ఇందుకు కారణాలు:** తగినంత మంది శిక్షణ పొందిన ఇన్‌స్పెక్టర్లు లేకపోవడం, నియంత్రణ సంస్థలలో వనరుల కొరత, తనిఖీ అనుమతి ప్రక్రియలో జాప్యం అవినీతి, భద్రతా నియమాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోకపోవడం. జరిమానాలు సరిపోవు, బాధ్యులను న్యాయస్థానాలకు అప్పగించే ప్రక్రియ నెమ్మదిగా ఉంటుంది. ఇది నిర్లక్ష్యాన్ని ప్రోత్సహిస్తుంది. అనేక భవనాలు, ముఖ్యంగా పెద్ద నివాస, వాణిజ్య సముదాయాలు కూడా, సరైన అగ్నిమాపక అనుమతులు లేకుండా లేదా కాలం చెల్లిన భద్రతా వ్యవస్థలతో పనిచేస్తున్నాయి. అంతేకాకుండా, అగ్ని భద్రత పట్ల విస్తృతమైన ప్రజా అవగాహన లేకపోవడం, సౌలభ్యం ఖర్చులకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి కూడా ఈ సమస్య తీవ్రతరం చేస్తున్నాయి. భవనాలలో నివసించే వారికి, పనిచేసే వారికి ప్రాథమిక అగ్ని భద్రతా పద్ధతులు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు ఎక్కడ ఉన్నాయో తెలియదు. అగ్నిమాపక పరికరాలు ఎలా వాడాలో అవగాహన ఉండదు. ప్రైవేట్ భవనాలలో అగ్నిమాపక డ్రిల్స్ నిర్వహించడం చాలా అరుదు. ఓవర్‌లోడ్ అయిన ఎలక్ట్రికల్ సాకెట్లు, అడ్డంగా ఉన్న మెట్ల మార్గాలు వంటి చిన్న చిన్న భద్రతా లోపాలను ఒక పెద్ద ప్రమాదం జరిగే వరకు పట్టించుకోని ధోరణి ఎక్కువగా ఉంటుంది.

**నివారణ చర్యలు: ఎవరు ఏం చేయాలి?** ఈ బహుముఖ సమస్యను పరిష్కరించడానికి పటిష్టమైన, సమగ్ర వ్యూహం అవసరం. దీనికి ప్రభుత్వ నిబద్ధత, కఠినమైన అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా భాగస్వామ్యం తప్పనిసరి. ముందుగా చట్టాలను కఠినంగా అమలు చేయాలి. కేవలం చట్టాలు ఉండటం కాదు. వాటిని అమలు చేసే యంత్రాంగం బలంగా ఉండాలి. వాణిజ్య, నివాస, పారిశ్రామిక, ప్రభుత్వభవనాలకు తప్పనిసరి, నిర్ణీత కాల వ్యవధిలో అగ్ని భద్రతా ఆడిట్‌లు నిర్వహించాలి. వీటిని స్వతంత్ర, అర్హత కలిగిన థర్డ్ పార్టీల ద్వారా చేయించాలి. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే ప్రాంగణాలను సీల్ చేయాలి. ప్రమాదం జరిగితే క్రిమినల్ బాధ్యత వహించేలా చట్టాలు బలంగా ఉండాలి. అనుమతి ప్రక్రియను పారదర్శకంగా, అవినీతి రహితంగా, సాంకేతిక ఆధారితంగా మార్చాలి. రెండవది, అగ్నిమాపక విభాగాన్ని బలోపేతం చేయడానికి గణనీయమైన పెట్టుబడి పెట్టాలి. పట్టణ సవాళ్లకు అనుగుణంగా ఆధునిక పరికరాలు, శిక్షణ పొందిన సిబ్బంది సంఖ్యను పెంచడం, కమ్యూనికేషన్ వ్యవస్థలు మెరుగుపరచడం, నీటి వనరుల లభ్యత (ఫైర్ హైడ్రెంట్లు) వంటివి వారికి తప్పనిసరిగా అందించాలి. పట్టణ ప్రణాళికలోనే అగ్ని భద్రతను ఒక భాగంగా చూడాలి. పాత భవనాలకు ఆధునిక భద్రతా సదుపాయాలను కల్పించడానికి ప్రోత్సాహకాలు ఇచ్చి, క్రమంగా వాటిని తప్పనిసరి చేయాలి. మూడవది, భవనాల యజమానులు, ఆపరేటర్లు, నిర్వాహకులు తమ ప్రాంగణాలలో అగ్ని భద్రతా ప్రమాణాలను పాటించే బాధ్యతను చట్టపరంగా వహించాలి. విద్యుత్ వ్యవస్థలు, అగ్నిమాపక పరికరాలు, అత్యవసర నిష్క్రమణ మార్గాలను క్రమం తప్పకుండా తనిఖీ నిర్వహణ చేయడం విధిగా మారాలి. చివరగా, విస్తృతమైన అవగాహన కార్యక్రమాలు ప్రాథమిక శిక్షణ ద్వారా పౌరులను అగ్ని భద్రతపై చైతన్యపరచాలి. ప్రమాదకర పరిస్థితులను ఎలా గుర్తించాలి, అగ్నిమాపక పరికరాలను ఎలా ఉపయోగించాలి, సురక్షితంగా ఎలా బయటపడాలి వంటి విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. నిబంధనలు పాటించని వారిపై ఫిర్యాదు చేయడానికి సులభ మార్గాలను అందుబాటులో ఉంచడం కూడా పౌర పర్యవేక్షణను పెంచుతుంది.

**సురక్షిత భవిష్యత్తుకు మనందరి బాధ్యత:** పట్టణ అగ్ని ప్రమాదాల పరంపర మన దేశానికి ఒక అవమానకరం. ఇది వేగవంతమైన అభివృద్ధి, ఖర్చు తగ్గించుకోవడాన్ని మానవ ప్రాణాల కన్నా ఎక్కువగా విలువ ఇవ్వడం వల్ల సంభవిస్తున్న పర్యవసానం. అగ్ని భద్రతకు సంబంధించిన నియమాలు, నిబంధనలు, నిపుణుల సూచనలు అన్నీ అందుబాటులో ఉన్నాయి. కావలసింది ఏమిటంటే, ప్రభుత్వంలో అత్యున్నత స్థాయిల నుండి సాధారణ పౌరుల వరకు అందరిలో నిబద్ధత, చట్టాలను పటిష్టంగా అమలు చేసే సంకల్పం, మౌలిక సదుపాయాలలో పెట్టుబడి, భద్రతకు ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతిని పెంపొందించడం, బాధ్యతాయుతమైన వారిపై చర్యలు తీసుకోవడం. అప్పుడే మనం ఇలాంటి విషాదాలు పునరావృతం కాని సురక్షితమైన నగరాలను నిర్మించగలం. చర్య తీసుకోవాల్సిన సమయం నిన్ననే గడిచిపోయింది; మరో ప్రమాదం జరిగే వరకు మనం వేచి ఉండాల్సిన అవసరం లేదు. ఇప్పుడు మనం మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైంది.

**జనక మోహన రావు దుంగ, 8247045230**

# ఆంధ్రులకు గర్వకారణం.. 'ఆంధ్రకేసరి' ప్రకాశం

టంగుటూరి ప్రకాశం పంతులు సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన కృషీవలుడు. 1940, 50లలోని ఆంధ్ర రాజకీయాల్లో ప్రముఖంగా వెలుగొందిన వ్యక్తుల్లో ప్రకాశం ఒకరు. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో తుపాకి కెదురుగా గుండెనుంచి ఆంధ్రకేసరి అని పేరు పొందినవాడు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో నిర్ణాయక పాత్ర పోషించారు. టంగుటూరి ప్రకాశం 1872 ఆగష్టు 23 న ఇప్పటి ప్రకాశం జిల్లా వినోదరాయునిపాలెము గ్రామంలో నియోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించారు. పదకొండోయేట తండ్రి మరణించడంతో, పిల్లలను తీసుకుని తల్లి ఒంగోలు చేరింది. ఒంగోలులో ఆమె భోజనశాల నడపవలసి వచ్చింది. ఆ రోజుల్లో ఇలాంటి వృత్తి చేసే వారిని సమాజంలో చాలా తేలికగా చూసేవారు. పూటకూళ్ళ వ్యాపారం చేసే తల్లి సంపాదన చాలక, ప్రకాశం ధనికుల ఇళ్ళల్లో వారాలకు కుదిరాడు. పిన్న వయసులోనే ప్రకాశం నాటకాలు వేసేవారు. వల్లూరులో ప్రకాశం ప్రాథమిక విద్య సాగింది. అల్లరి చిల్లరి సావాసాల వల్లా, నాటకాల వ్యాపకం వల్లా, ప్రకాశానికి మెట్రిక్ పాస్ అవడం కష్టమయ్యింది. మిషను పాఠశాల ఉపాధ్యాయుడైన ఇమ్మానేని హనుమంత రావు నాయుడు చలవతో ప్రకాశం ఫీజు లేకుండా ప్రీ మెట్రిక్ లో చదివారు. నాయుడు రాజమండ్రికి నివాసం మారుస్తూ, ప్రకాశాన్ని తనతో తీసుకువెళ్ళి, అక్కడ ఎఫ్.ఏ.లో చేర్పించారు. తరువాత మద్రాసుకు పంపించి, న్యాయ శాస్త్రం చదివించారు. ప్రకాశం 1890లో తన అక్క కూతురైన హనుమాయమ్మను పెళ్ళి చేసుకున్నారు. ఆ తరువాత కొద్దికాలం పాటు ఒంగోలులో న్యాయవాద వృత్తి చేసి, 1894లో మళ్ళీ రాజమండ్రి చేరారు. వృత్తిలో పేరూ, పుష్కలంగా సంపద సంపాదించారు. తన 35వ ఏట రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షుడయ్యారు. అప్పట్లో ప్రకాశం సెకండ్ గ్రేడ్ ప్లీడరు. కనుక పై స్థాయి కోర్టులలో వాదించడానికి అర్హత లేదు. బారిస్టరులకు మాత్రమే ఆ అర్హత ఉండేది. ఒకమారు ప్రకాశం ప్రతిభ గమనించిన ఒక బారిస్టరు ప్రకాశాన్ని కూడా బారిస్టరు అవమని ప్రోత్సహించారు. ఆ సలహా నచ్చి, ప్రకాశం 1904లో సాంప్రదాయాలను పక్కనపెట్టి, ఇంగ్లాండు వెళ్ళారు. వెళ్ళే ముందు మహాత్మా గాంధీ లాగానే మద్యం, మాంసం, పొగాకు ముట్టనని తల్లికి మాట ఇచ్చి ఒప్పించారు. దీక్షగా చదివి బారిస్టరు అయ్యారు. ప్రకాశం మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు ప్రారంభించారు. అప్పట్లో మద్రాసులో ప్రసిద్ధి చెందిన బారిష్టరులందరూ ఆంగ్లేయులు లేదా తమిళులు. పేరుపొందిన తెలుగు బారిష్టరులలో ఈయనే ప్రప్రథముడు. ప్రకాశం జాతీయోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. అప్పటికి ఇంకా భారత రాజకీయ రంగంలో గాంధీజీ ప్రవేశించనే లేదు. ప్రకాశం సత్యాగ్రహోద్యమంలో ముమ్మరంగా పాల్గొన్నారు. పలుమార్లు జైలుకు వెళ్లారు. గాంధీజీని సైతం లెక్కచేయని ఆంధ్రనాయకులలో మొదటి వారు ప్రకాశం.1908లో ప్రముఖ జాతీయ నాయకుడు బిపిన్ చంద్రపాల్ మద్రాసుకు వచ్చాడు. అతని సభకు అధ్యక్షత వహించుటకు ప్రముఖులు భయ పడ్డారు. పిడుగులు కురిసినట్లు, వడగండ్ల వానలా చేసిన, బిపిన్ పాల్ గంభీరోపన్యాసం మద్రాసు ప్రజల్లో నూతన చైతన్యం కల్గించింది. ఆనాటి నుండి ప్రకాశం తన జీవితాన్ని దేశసేవకు అంకితం చేశారు. జాతీయ భావాలను ప్రచారం చేయటానికి మద్రాసులో 'స్వరాజ్య' పత్రికను 1921 అక్టోబర్ 29న దినపత్రికగా ప్రారంభించారు. శ్రీయుతులు ఖాసా సుబ్బారావు, కోటంరాజు పున్నయ్య, జి.వి. కృపానిధి మున్నగు గొప్ప పాత్రికేయులు 'స్వరాజ్య' లో పని చేశారు."స్వరాజ్య" పన్నెండేళ్ళు నడిచింది. లక్షల్లో అప్పులు చేశారు ప్రకాశం. తన బంగళాలను అమ్మి అప్పులు తీర్చారు. ప్రభుత్వాన్ని నిశితంగా విమర్శించే వారాయన. "గాలితో నైనా పోట్లాడే స్వభావం కలవాడు ప్రకాశం"అన్నారు అయ్యదేవర కాళేశ్వరరావు. 1929లో సైమన్ కమీషన్ మద్రాసుకు వచ్చింది. మద్రాసులో అతనిని బహిష్కరించటం వద్దన్నారు గాంధీజీ. గాంధీగారి ఆదేశం ప్రకాశంగారికి నచ్చలేదు. రాజాజీ తప్పుకున్నారు. ప్రకాశం పంతులు, దుర్గాబాయ్, రంగయ్య నాయుడు, వేలాది ప్రజలతో వూరేగింపు వెళ్తూ 'సైమన్ గోబ్యాక్' అని గర్జించారు. బ్రిటీష్ తొత్తులైన సైనికులు తుపాకులతో కాలుస్తాం అని కేకలు వేశారు. ఒక అజ్ఞాత దేశభక్తుడు తుపాకి గుళ్లకు బలి అయ్యాడన్న వార్త దావానలంలా వ్యాపించింది. ప్రకాశం సింహంలా ముందు కురికారు. చొక్కా గుండీలు విప్పి"రండిరా యిదె కాల్చు కొండిరా"అని గుండె చూపిన వేళ...తుపాకులు తలలు వంచాయి. అంతటితో ప్రకాశం పేరు దేశమంతటా మార్మోగింది. 1937లో కాంగ్రెసు అధికారంలోకి వచ్చినపుడు, రాజాజీ మంత్రివర్గంలో ఆయన రెవిన్యూమంత్రిగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 1945లో జైలు నుండి విడుదలైన తర్వాత రాష్ట్రమంతటా పర్యటించారు. 1946లో మద్రాసు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికై, 13 నెలలపాటు ఆ పదవిలో కొనసాగాడమ్ము. ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారు.

# ప్రభుత్వ భూముల కబ్జానుసహించం

నారాయణ వార్నింగ్ ఇచ్చారు.. నెల్లూరు సిటీ అభివృద్ధిపై అధికారులు, కాంట్రాక్టర్లు, టీడీపీ నేతలు, కో-ఆర్డినేటర్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి.. రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. త్వరలోనే సిటీ-నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అభివృద్ధి ఎక్కడా ఆగటం లేదని స్పష్టం చేశారు.. ఇక, రాష్ట్రంలో 68 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి.. 32 వేల కోట్లు- ప్రభుత్వానికి ఖర్చు అవుతోంది.. నిబంధనల ప్రకారం అనర్హుల కార్డులు మాత్రమే తొలగిస్తున్నామని వెల్లడిరచారు.. కానీ, అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని.. ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. వైసీపీ నేతల తప్పుడు ప్రచారాలని పట్టించుకోవద్దని మంత్రి పొంగూరు నారాయణ సూచించారు..

# ఆరోగ్య సంరక్షణలో అగ్రగామిగా ఎపి

చాలా ముఖ్యం అని అన్నారు. వ్యాధి నిర్ణారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోందన్నారు. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ చెప్పారు. విజయవాడలో పార్టీ కార్యాలయంలో వారధి (గ్రీవియెన్స్ స్వీకరణలో మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. ఆరోగ్య సంరక్షణలో దేశంలోనే ఏపీని అగ్ర స్థానంలో నిలపాలన్నదే నా ఆకాంక్ష. రాష్ట్రంలో 1900 మంది హిమోఫీలియా బాధితులున్నారు. 2100 మంది తలసీమియాతో, ఇదే సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారు. జన్యుపరంగా, వారసత్వంగా వస్తున్న ఈ వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం. బాధితులకి క్రమం తప్పకుండా ఉచిత రక్త మార్పిడి చేస్తున్నాం. రాష్ట్రంలోని 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్నాం. వ్యాధి నిర్ణారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోంది. గిరిజన ప్రాంతాల్లో 19 లక్షల మందికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేయాల్సి ఉండగా, 10 లక్షల 50 వేల మందికి స్క్రీనింగ్ చేశారు. ఇందులో 19,000 మంది పైగా క్యారియర్స్ ఉన్నారు, 2100 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. జన్యుపరమైన సికిల్‌సెల్ ఎనీమియా స్క్రీనింగ్ తర్వాత గుర్తింపు కార్డులిస్తున్నాం. నోడలాఫీసర్లకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల పాటు- శిక్షణ ఉంటు-ంది. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ జరుగుతుందని మంత్రి సత్యకుమార్ చెప్పారు.

# దోచుకోవడం తప్ప రాష్టానికి చేసిందేమిటి

రాష్ట్రంలో సాగునీటి రంగంతో సహా అనేక రంగాల్లో అభివృద్ధి తిరోగమనంలో సాగిందన్నారు. హేతుబద్దత లేకుండా రాష్ట్రాన్ని విభజించిన తరవాత చంద్రబాబు అహోరాత్రులు కష్టపడుతూ ఎపిని ముందుకు తీసుకుని పోగా, దానిని వెనక్కి నెట్టే యత్నాల్లో జగన్ ఐదేళ్ల పాలన సాగిందని అన్నారు. తిరి గాడిలో పెట్టి అభివృద్దిలో పరుగెత్తిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్న దశలో జగన్‌కి ఏమైనా అభిమానం ఉంటే తగిన విధంగా సహకారం అందించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హావిరీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు. గత పదేళ్లలో చెరువులు ఆక్రమించుకుంటే తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడు తిరిగి అభివృద్ధి చేస్తోందని గుర్తు చేశారు. జగన్ పోలవరం సహా అన్నింటిని వెనక్కి మళ్లేంచే యత్నాలతో ఎపిని అధోగతి పాలు చేసిందని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై కోట్ల భారం మోపారని తెలిపారు. ఐదేళ్ల పాలనలో ఏం అభివృద్ధిచేశారో వైసీపీ నాయకులు చెప్పగలరా అని ప్రశ్నించారు. బూటకపు హావిరీలతో అధికారం చేపట్టారని, తర్వాత వాటిని గాలికి వదలి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. అన్నక్యాంటీన్, నిరుద్యోగ భృతి, ఎస్సీ, బీసీ, ఇతర కార్పొరేషన్ల ద్వారా పథకాలు, విదేశీ చదువులకు ఇచ్చే ప్రోత్సాహకాలు నిలిపివేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించేలా ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదన్నారు. హావిరీలు గుప్పించడం, మభ్యపెట్టడం, ప్రజలు నెత్తిన భారం వేయడం జగన్‌కు అలవాటుగా మారిందన్నారు.

# విజయనగరంలో ఉగ్రమూలాల కేసు విచారణ

**-నిందితులు ఇద్దరినీ కస్టడీకి కోరుతున్న పోలీసులు**



**అమరావతి,మే19(నినాదం న్యూస్):** విజయనగరంలో ఉగ్రమూలాల కేసు విచారణలో పోలీసులు జోరు పెంచారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న సిరాజ్, సమీర్ కస్టడీ కోసం కోర్టులో పోలీసులు పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఇద్దరినీ కస్టడీకి ఇస్తే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. నిందితులకు నిధులు ఎవరు సమకూర్చారన్న కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. ప్రధాన సూత్రధారుల గుర్తింపు కోసం దర్యాప్తు ప్రారంభించారు. ఇద్దరికీ సౌదీ అరేబియా నుంచి ఐసిస్ మాడ్యుల్ ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. గతంలో రంపచోడవరం అటవీ ప్రాంతంలో వీరు బాంబు పనితీరుపై రిహార్సల్స్ చేసినట్లు- గుర్తించారు. గత 6 నెలల్లో సిరాజ్ 3 సార్లు సౌదీ వెళ్లినట్లు పోలీసులకు వివరాలు అందాయి. అందిన సమాచారాలపై నిర్ధరణకు సిరాజ్, సమీర్‌ను పోలీసులు కస్టడీకి కోరనున్నారు. మరోవైపు విజయనగరంలో ఉగ్రమూలాల కేసులో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. ఈ కేసులో నిందితులు సిరాజ్, సమీర్ రిమాండ్ రిపోర్ట్‌లో పోలీసులు కీలక అంశాలు ప్రస్తావించినట్లు- సమాచారం. సమీర్, సిరాజ్ కలిసి అల్‌హింద్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ సంస్థను స్థాపించారు. ఆరుగురు వ్యక్తులు ఇన్‌స్టా గ్రూప్ క్రియేట్ చేసుకోగా.. ఇందులో సిరాజ్, సమీర్‌తో పాటు- కర్ణాటక, మహారాష్ట్ర యువకులు ఉన్నారని గుర్తించారు. ఈ ఆరుగురి ముఠా 3 రోజుల పాటు- హైదరాబాద్‌లో కలిసే ఉంది. ఐసిస్ హ్యాండ్లర్ సౌదీ నుంచి ఇచ్చే ఆదేశాల అమలుపై వీరు చర్చించారు. సమీర్, సిరాజ్ పేలుడు పదార్థాలను ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టారు. యూట్యూబ్‌లో పేలుడు పదార్థాల తయారీ విధానం చూశారు. బాంబులు తయారు చేయాలని ఇద్దరికి సౌదీ నుంచి ఆదేశాలు రాగా.. మిగతా నలుగురికి బాంబులు పెట్టే టార్గెట్లు- గుర్తించాలని ఆదేశాలు వచ్చాయి. మరోవైపు అరెస్టు సమయంలో సిరాజ్ వద్ద భారీగా పేలుడు పదార్థాలు లభించాయి. ఈ కేసు విషయంలో ఎన్ఐఏ అధికారులు విజయనగరం టూటౌన్ స్టేషన్‌కు వెళ్లారు. కేసుకు సంబంధించిన విషయాలపై అక్కడి పోలీసులతో ఎన్ఐఏ అధికారులు మాట్లాడారు. మరోవైపు సమీర్ కాంటాక్టులపై పోలీసులు ఆరా తీస్తున్నారు. సికింద్రాబాద్‌లో లిఫ్ట్ మెకానిక్‌గా పనిచేస్తోన్న సమీర్.. తల్లి, సోదరితో కలిసి సికింద్రాబాద్ బోయిగూడ రైల్ కళారంగ్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. ఆ కాలనీ వద్ద నిఘా పెట్టారు.

# దోచుకోవడం తప్ప రాష్ట్రానికి చేసిందేమిటి

**-విద్యుత్ ఛార్జీలతో ప్రజల నడ్డి విరిచారు**

**-జగన్ తీరుపై మండిపడ్డ జివి**




**గుంటూరు,మే19(నినాదం న్యూస్):** జగన్‌కి తండ్రి వైఎస్ రాష్ట్రాన్ని దోచుకోవడం మాత్రమే నేర్పారని, నాయ్యకత్వ లక్షణాలు బోధించలేదని ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు విమర్శించారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని లూటీ చేసి దోచుకున్నారని అన్నారు. అవినీతిపరులే నేడు నీతులు బోధిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో సాగునీటి రంగంతో సహా అనేక రంగాల్లో అభివృద్ధి తిరోగమనంలో సాగిందన్నారు. హేతుబద్దత లేకుండా రాష్ట్రాన్ని విభజించిన తరవాత చంద్రబాబు అహోరాత్రులు కష్టపడుతూ ఎపిని ముందుకు తీసుకుని పోగా, దానిని వెనక్కి నెట్టే యత్నాల్లో జగన్ ఐదేళ్ల పాలన సాగిందని అన్నారు. తిరి గాడిలో పెట్టి అభివృద్దిలో పరుగెత్తిస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్న దశలో జగన్‌కి ఏమైనా అభిమానం ఉంటే తగిన విధంగా సహకారం అందించాలని అన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు. గత పదేళ్లలో చెరువులు ఆక్రమించుకుంటే తెలుగుదేశం ప్రభుత్వం ఇప్పుడు తిరిగి అభివృద్ధి చేస్తోందని గుర్తు చేశారు. జగన్ పోలవరం సహా అన్నింటిని వెనక్కి మళ్లేంచే యత్నాలతో ఎపిని అధోగతి పాలు చేసిందని అన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడుసార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై కోట్ల భారం మోపారని తెలిపారు. ఐదేళ్ల పాలనలో ఏం అభివృద్ధిచేశారో వైసీపీ నాయకులు చెప్పగలరా అని ప్రశ్నించారు. బూటకపు హామీలతో అధికారం చేపట్టారని, తర్వాత వాటిని గాలికి వదలి ప్రజలపై భారం మోపారని ఆరోపించారు. అన్నక్యాంటీన్, నిరుద్యోగ భృతి, ఎస్సీ, బీసీ, ఇతర కార్పొరేషన్ల ద్వారా పథకాలు, విదేశీ చదువులకు ఇచ్చే ప్రోత్సాహకాలు నిలిపివేశారని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించేలా ఒక్క పరిశ్రమ కూడా తీసుకురాలేదన్నారు. హామీలు గుప్పించడం, మభ్యపెట్టడం, ప్రజలు నెత్తిన భారం వేయడం జగన్‌కు అలవాటుగా మారిందన్నారు. వైసీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పినా నేతల్లో మార్పు కానరావడం లేదన్నారు. వైసీపీ పాలనలో ఊరికో ఉన్మాది తయారయ్యారని.. ప్రభుత్వ ఉదాసీన వైఖరితోనే కిరాతకులు పెట్రేగారని అన్నారు.

# నందిగం సురేశ్‌కు జూన్ 2వరకు రిమాండ్

**-గుంటూరు జైలుకు తరలించిన పోలీసులు**



**గుంటూరు,మే19(నినాదం న్యూస్):** వైకాపా నేత, మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు మంగళగిరి కోర్టు జూన్ 2 వరకు రిమాండ్ విధించింది. ఆయన్ను పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో తెదేపా కార్యకర్త రాజుపై దాడి చేసిన కేసులో ఆదివారం ఆయన్ను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కోర్టులో హాజరుపరచడానికి ముందు మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో నందిగం సురేశ్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, మధుమేహం స్థాయిలను పరీక్షించారు. సురేశ్‌ను కోర్టులో ప్రవేశపెట్టే సమయంలో పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు- చేశారు. కోర్టు ప్రాంగణంలో ఇతరులను ఖాళీ చేయించారు. ఆయన అనుచరులు భారీగా చేరుకోవడంతో వారిని అక్కడి నుంచి వెళ్లగొట్టారు. 14 రోజుల పాటు రిమాండ్ విధించింది న్యాయస్థానం. దీంతో నందిగం సురేష్‌ను పోలీసులు గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఇప్పటికే పలు కేసులలో వైసీపీ మాజీ ఎంపీ బెయిల్‌పై ఉన్నారు. సోమవారం ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం ఆయనను ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. వైద్య పరీక్షల అనంతరం మంగళగిరి కోర్టులో మాజీ ఎంపీని పోలీసులు హాజరుపర్చగా.. కోర్టు రిమాండ్ విధించింది.గత శనివారం రాత్రి మాజీ ఎంపీ స్వగ్రామం తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో టీడీపీ కార్యకర్త రాజు అనే వ్యక్తిపై నందిగం సురేష్, అతడి సోదరుడు, అనుచరుడు మూకుమ్మడి దాడి చేశారు. తన భర్తపై హత్యప్రయత్నం చేశారంటూ రాజు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాజీ ఎంపీపై తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు.. రాజును కిడ్నాప్ చేసి హత్యాయత్నానికి పాల్పడినట్లు- నిర్ధారించి నందిగం సురేష్‌తో పాటు- మరి కొంతమందిపై కేసు నమోదు చేశారు. నిన్న (ఆదివారం) సురేష్‌ను తుళ్లూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం ఈరోజు (సోమవారం) మంగళగిరి కోర్టులో హాజరుపర్చారు. సురేష్‌కు కోర్టు 14 రోజుల పాటు- రిమాండ్ విధించగా.. వెంటనే అతడిని గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. నెలల తరబడి నందిగం సురేష్ గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా శిక్ష అనుభవించి వచ్చిన విషయం తెలిసిందే. గతంలో మరియమ్మ అనే మహిళ హత్య కేసు, తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి కేసులో కూడా అరెస్ట్ అయి జైలుకు వెళ్లి వచ్చారు. ఇప్పటి వరకు మాజీ ఎంపీపై 12 కేసులు ఉండగా.. ఇప్పుడు 13వ కేసు నమోదు అయినట్లు- తుళ్లూరు డీఎస్పీ తెలిపారు. మరో రెండు కేసులు నమోదు అయితే నందిగం సురేష్‌పై పీడీ యాక్ట్ పెట్టేందుకు సిఫారసు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# దేశంలోనే ఏపీని అగ్ర స్థానంలో నిలపాలన్నదే తన ఆకాంక్ష

**-వారసత్వ వ్యాధుల నివారణకు చర్యలు**

**-ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి**



**విజయవాడ,మే19(నినాదం న్యూస్):** ఆరోగ్య సంరక్షణలో దేశంలోనే ఏపీని అగ్ర స్థానంలో నిలపాలన్నదే తన ఆకాంక్ష అని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జన్యుపరంగా, వారసత్వంగా వస్తున్న వ్యాధులను ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం అని అన్నారు. వ్యాధి నిర్ణారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోందన్నారు. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ నిర్వహిస్తామని మంత్రి సత్యకుమార్ చెప్పారు. విజయవాడలో పార్టీ కార్యాలయంలో వారధి గ్రీవియెన్స్ స్వీకరణలో మంత్రి సత్యకుమార్ మాట్లాడారు. ఆరోగ్య సంరక్షణలో దేశంలోనే ఏపీని అగ్ర స్థానంలో నిలపాలన్నదే నా ఆకాంక్ష. రాష్ట్రంలో 1900 మంది హిమోఫీలియా బాధితులున్నారు. 2100 మంది తలసీమియాతో, ఇదే సంఖ్యలో సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్నారు. జన్యుపరంగా, వారసత్వంగా వస్తున్న ఈ వ్యాధిని ముందుగా గుర్తించడం చాలా ముఖ్యం. బాధితులకి క్రమం తప్పకుండా ఉచిత రక్త మార్పిడి చేస్తున్నాం. రాష్ట్రంలోని 5 ఐసిహెచ్‌యస్ సెంటర్ల ద్వారా ముందస్తు వ్యాధి నిర్ధారణ పరీక్ష చేస్తున్నాం. వ్యాధి నిర్ణారణ అయిన వారికి ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందిస్తోంది. గిరిజన ప్రాంతాల్లో 19 లక్షల మందికి సికిల్ సెల్ ఎనీమియా స్క్రీనింగ్ చేయాల్సి ఉండగా, 10 లక్షల 50 వేల మందికి స్క్రీనింగ్ చేశారు. ఇందులో 19,000 మంది పైగా క్యారియర్స్ ఉన్నారు, 2100 మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. జన్యుపరమైన సికిల్‌సెల్ ఎనీమియా స్క్రీనింగ్ తర్వాత గుర్తింపు కార్డులిస్తున్నాం. నోడలాఫీసర్లకు అవగాహన కల్పించేందుకు రెండు రోజుల పాటు- శిక్షణ ఉంటు-ంది. తలసీమియా, హిమోఫీలియా, సికిల్ సెల్ ఎనీమియా విభాగాల్లో మరింత అవగాహన కల్పించేందుకు రెండు రోజుల ఓరియెంటేషన్ జరుగుతుందని మంత్రి సత్యకుమార్ చెప్పారు.

## అభివృద్ధికి చంద్రబాబు పెద్దపీట

**-ఎమ్మెల్యే కాకర్ల సురేష్**

**విజయవాడ,మే19(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 11నెలల పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారు అని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్నారు. రానున్న నాలుగేళ్లలో నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పిస్తామన్నారు. దేశంలోని కోటి సభ్యత్వం కలిగిన ప్రధాన పార్టీ తెలుగుదేశం అని ఎమ్మెల్యే కాకర్ల కొనియాడారు. వింజమూరు ఎస్వి కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కాకర్ల టీడీపీ మహానాడు నిర్వహించారు. మహానాడులో టీడీపీ జెండా ఆవిష్కరించి, స్వర్గీయ నందమూరి తారకరామారావు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో టీ-డీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ... 'రాష్ట్రంలో 11 నెలల పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీఠ వేశారు. తెలుగుదేశం పార్టీ ఏర్పడిన తర్వాత 11 నెలల్లోని పార్టీని నందమూరి తారక రామారావు అధికారంలోకి తీసుకొచ్చారు. దేశంలోని కోటి సభ్యత్వం కలిగిన ప్రధాన పార్టీ తెలుగుదేశం. రానున్న నాలుగేళ్లలో నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన కల్పిస్తాం' అని అన్నారు.

## నకిలీ పట్టాల పంపిణీపై విచారణ

**-వంశీ కేసు విచారణ నేటికి వాయిదా**

**విజయవాడ,మే19(నినాదం న్యూస్):** గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ మోహన్‌కు.. కొన్ని కేసుల్లో బెయిల్, ముందస్తు బెయిల్ వచ్చినా.. ఇంకా జైలులోనే మగ్గాల్సిన పరిస్థితి వచ్చింది.. నకిలీ పట్టాల పంపిణీ కేసు వ్యవహారంలో వంశీ బెయిల్ పిటిషన్ పై సోమవారం ఏలూరు జిల్లా నూజివీడు కోర్టులో విచారణ జరిగింది.. నకిలీ పట్టాల పంపిణీ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలంటూ వల్లభనేని వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టింది.. కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను కీలక ఆదేశాలు జారీ చేసింది నూజివీడు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు.. ఆ తర్వాత వల్లభనేని వంశీ మోహన్ బెయిల్ పిటిషన్‌పై విచారణను మంగళవారానికి వాయిదా వేసింది కోర్టు.. కాగా, ప్రస్తుతం గన్నవరం నియోజకవర్గంలో నకిలీ పట్టాల పంపిణీ వ్యవహారంలో విజయవాడ సబ్ జైల్‌లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు వల్లభనేని వంశీ మోహన్.. ఆయన్ని మొదట అరెస్ట్ చేసిన కిడ్నాప్ కేసు, ఆ తర్వాత గన్నవరం టీ-డీపీ కార్యాలయంపై దాడి కేసు.. ఇలా అన్ని కేసుల్లో బెయిల్, ముందస్తు బెయిల్ వచ్చినా.. ఇప్పుడు నకిలీ పట్టాల పంపిణీ కేసులో రిమాండ్ ఖైదీగా వల్లభనేని వంశీ మోహన్ ఉన్నారు..

# జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే నిజాలు

**న్యూఢిల్లీ,మే19(నినాదం న్యూస్):** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసులో విస్తుపోయే విషయాలు వెల్లడయ్యాయి. పహల్గాం ఉగ్రదాడి జరగడానికి కొన్ని నెలల ముందు ఆమె ఆ ప్రాంతాన్ని సందర్శించినట్లు దర్యాప్తులో తేలింది. అంతేకాదు అక్కడ వీడియోలు తీసినట్లు కూడా అధికారులు గుర్తించారు. ఆ వీడియోలను పాక్ ఏజెంట్ల తో పంచుకున్నట్లు భావిస్తున్నారు. దీనిపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాకిస్థాన్‌కు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నారన్న ఆరోపణలతో హర్యానాకు చెందిన ట్రావెల్ వ్లాగర్ జ్యోతి మల్హోత్రాను అధికారులు శనివారం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతి మల్హోత్రాకు సన్నిహిత సంబంధాలున్నట్లు- తెలిసింది. ఈ కేసు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడికి దాదాపు మూడు నెలల ముందు ఆమె తరచూ జమ్మూ కశ్మీర్‌లో పర్యటించినట్లు- కూడా అధికారులు గుర్తించారు. ఒకసారి చైనాకు కూడా వెళ్లొచ్చినట్లు- తేలింది. 'ఆపరేషన్ సిందూర్' అనంతరం నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో ఆమె డానిష్‌తో టచ్‌లో ఉన్నట్లు- అధికారులు నిర్ధరించారు. జ్యోతిని అతడు ట్రాప్ చేసినట్లు- గుర్తించారు.ట్రావెల్ వ్లాగర్ జ్యోతి.. 'ట్రావెల్ విత్ జో' పేరుతో యూట్యూబ్ ఛానెల్ నడుపుతోంది. కమిషన్ ఏజెంట్ల ద్వారా వీసా పొందిన జ్యోతి 2023లో పాక్‌ను సందర్శించింది. ఆమె ఎవరికీ అనుమానం రాకుండా పాక్ అధికారులకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- తేలింది. ఈ కేసులో జ్యోతి మల్హోత్రా ట్రావెల్ వ్లాగర్‌తో కలిసి పని చేస్తున్నట్లు- గుర్తించారు. మరో ఐదుగురితో కలిసి ముఠాగా ఏర్పడి హర్యానా, పంజాబ్ నుంచి ఇన్ఫార్మర్లుగా వ్యవహరిస్తున్నట్లు- అధికారులు పేర్కొన్నారు. మన దేశంలోని కీలక ప్రాంతాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని పాక్‌తో పంచుకున్నట్లు తేలింది. అంతేకాదు ఓ పాక్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్‌తో సన్నిహితంగా మెలుగుతున్నట్లు- కూడా తేలింది. అతడితో ఆమె అంతర్జాతీయ ట్రిప్‌కు కూడా వెళ్లింది. ఇండోనేషియాలోని బాలికి విహారయాత్రకు వెళ్లి వచ్చినట్లు- దర్యాప్తు అధికారులు తెలిపారు. జ్యోతిపై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 152 సహా పలు సెక్షన్ల కింద అభియోగాలు మోపారు. ఇక దర్యాప్తులో తాను తప్పు చేసినట్లు- జ్యోతి రాతపూర్వకంగా అంగీకరించినట్లు- సమాచారం. జ్యోతితోపాటు- మరో ఐదుగురి గుట్టు-ను కూడా అధికారులు బయటపెట్టారు. వారందరినీ అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

**నిఘా ఏజెంట్లతోనూ జ్యోతి మల్హోత్రాకి సంబంధాలు**

**పాక్ హైకమిషన్ వ్యక్తితో కలసి ఉన్న ఫోటోలు గుర్తింపు**

పాకిస్తాన్ కు కీలకమైన భారత ఆర్మీ సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- గుర్తించి అరెస్ట్ చేసిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా గూఢచర్యం కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. పాకిస్తాన్ నిఘా ఏజెంట్లతో ఆమె సన్నిహితంగా ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 26 మంది ప్రాణాలను బలిగొన్న పహల్గామ్ ఉగ్రవాద దాడి జరిగిన రెండు రోజుల తర్వాత న్యూఢిల్లీలోని పాకిస్తాన్ హైకమిషన్‌కు కేక్ తీసుకువస్తున్న వ్యక్తితో మల్హోత్రా కలిసి ఉన్న ఓ ఫోటో బయటకొచ్చింది. పాకిస్తాన్ పర్యటన సందర్భంగా.. జ్యోతి తాను హాజరైన పార్టీలో కేక్ తెచ్చిన వ్యక్తిని కలిసినట్లు- ఉన్న ఫోటో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. దీంతో జ్యోతిపై అనుమానాలు మరింత బలపడుతున్నాయి. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలున్న ఆ దేశ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో జ్యోతికి సన్నిహిత సంబంధాలున్నట్లు- ఇప్పటికే అధికారులు గుర్తించారు. భారత్- పాకిస్తాన్ మధ్య వివాదం తరువాత, పోలీసులు, వివిధ నిఘా సంస్థలు దేశవ్యాప్తంగా సామాజిక వ్యతిరేక శక్తులపై చర్యలను ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో పాకిస్తాన్ సహకారంతో గూఢచర్యం చేస్తున్నారనే ఆరోపణలపై యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాతోపాటు- ఇప్పటిరకు 11 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

## వారంపాటు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు

**-విశాఖ వాతావరణ కేంద్రం వెల్లడి**

**విశాఖపట్టణం,మే19(నినాదం న్యూస్):** రానున్న వారం రోజుల పాటు-రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ కోస్తా, రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవనున్నాయని చెప్పింది. రాగల 24 గంటల్లో ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. బాపట్ల, నంద్యాల, అన్నమయ్య, సత్యసాయి, అనంతపురం, వైయస్‌ఆర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. గంటకు 40-50 కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. మరోవైపు తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు కురవనున్నాయని హైదరాబాద్ వాతావరణ శాఖ పేర్కొంది. నేడు, రేపు అక్కడక్కడ తేలికపాటి వర్షాలు, మరికొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈరోజు కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, నారాయణ్ పేట్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ములుగు, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్స్ జారీ చేసింది.

## కల్తీ మద్యం కేసులో ప్రత్యేక టాస్‌ఫోర్స్

**-ముగ్గురు సభ్యులుతో బృందం ఏర్పాటు**

**అమరావతి,మే19(నినాదం న్యూస్):** జంగారెడ్డి గూడెం కల్తీ మద్యం కేసులో ఏపీ ప్రభుత్వం ప్రత్యేక టాస్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలో 2022 మార్చిలో కల్తీ మద్యం కారణంగా చోటు- చేసుకున్న మరణాలపై లోతుగా దర్యాప్తు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం ప్రభుత్వం ముగ్గురు అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు- చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# అర్జీలు వెంటనే పరిష్కరించాలి

## ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన కలెక్టర్ ముజముల్లా ఖాన్



ఖమ్మం, మే19(నినాదం): ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి అర్జీలను స్వీకరించారు.-ఎం. వెంకటాయపాలెం గ్రామానికి చెందిన 7వ తరగతి చదువుతున్న వి. దివ్య, తనకు బోనకల్ గురుకుల పాఠశాలలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్.సి. అభివృద్ధి అధికారికి రాస్తూ వెంటనే పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెనుబల్లి మండలం తాళ్లపెంట గ్రామానికి చెందిన షేక్ ఉద్దండు సాహెబ్ తమ ఇంటి నుండి ఊర్లోకి వెళ్లకుండా అడ్డంగా కంచె కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ సమస్య పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డివిజనల్ పంచాయతీ అధికారికి రాస్తూ విచారించి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. -ఖమ్మం నగరానికి చెందిన సింగాల నాగమణి తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌజింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం బీకే బజార్ కు చెందిన ఏ. శ్రీ లక్ష్మి తనకు ఎవరూ లేరని అనాధగా ఒంటరిగా జీవిస్తున్నానని, తనకు ఉపాధి కల్పించాలని, అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు లేదా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద ఘటన దిగ్భ్రాంతికరం మాజీ మంత్రి పువ్వాడ



ఖమ్మం,మే 19(నినాదం): హైదరాబాద్ పాత బస్తీలోని గుల్జార్ హౌస్ ప్రాంతంలో చోటు చేసుకున్న ఘోర అగ్ని ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. ఈ దుర్ఘట నలో 16 మంది దుర్మరణం పాలయ్యారని తెలిసి ఆవేదన చెందాను. బాధిత కుటుం బాలకి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తు న్నాను. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవా లని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. క్షతగాత్రులకి మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరుతున్నాను.

## దొంతు వసంత కుటుంబాన్ని పరామర్శించిన గుత్త

### బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



ఖమ్మం,మే 19(నినాదం): రఘునాధపాలెం మండలం చిమ్మపూడిలో గత 8 సంవత్సరాలుగా సమాజసేవచేస్తూ కుల, మత, రాజకీయాలకు అతీతంగా, నిరుపేదలకు ఎటువంటి సహాయానికైనా ముందుండే గుత్తా. వెంకటేశ్వర్లు చిమ్మపూడి గ్రామంలో ఈమధ్యనే స్వర్గస్తులైన దొంతు. వసంత కుటుం బాన్ని పరామర్శించి తనవంతు సాయంగా 50కేజీలు బియ్యా న్ని అందించారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు, చిమ్మపూడి మాజీ ఉపసర్పంచ్, దొంతు వసంత కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఎటువంటి సహాయనకైనా ముందుండి గుత్తా సేవలను చిమ్మపూడి గ్రామ ప్రజలు కొనియాడారు.

## కెనాల్ పక్కన ఉన్న ప్రభుత్వ భూమి కాపాడండి

నిజామాబాద్ ప్రతినిధి, మే 19 (నినాదం న్యూస్) : ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నా వారిపైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అర్గుల్ సురేష్ అన్నారు. సోమవారం ప్రజావాణి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడుతూ ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ గ్రామ శివారు విజేత అపార్టుమెంట్ ప్రక్కన నిజాంసాగర్ కెనాల్ డిస్ట్రిభ్యూటరి నెంబర్ 82/2/1 పెర్కిట్ మెయిన్ రోడు దాటుతూ కోటార్మూర్ చెరువులో కలుస్తుంది. ఆ కెనాల్ భూమిని ఆర్మూర్ మాజి యం.యల్.ఏ.జీవన్రెడ్డి బావ కోటిప్యాక ఇట్టేడి శ్రీనివాస్ రెడ్డి, పెర్కిట్ తీగల నర్సారెడ్డిలు ఎక్కడో ఉన్న సర్వే నెంబర్ వేసి ఇరిగేషన్ ల్యాండ్ను కబ్జా చేసి ప్లాట్లు తయారు చేసి అమ్ముతున్నారు అని అన్నారు. ఆ బఫర్ జోన్ లో బోరు కు ఎలక్ట్రిసిటీ ఏ.ఇ. కనెక్షన్ ఎలాంటి ఇంక్వారి లేకుండా ఇచ్చారని, అంతేకాకుండా ఆర్మూర్ ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ అధికారులు ప్రభుత్వ ఇరిగేషన్ కబ్జా భూమి లో పర్మినెంట్ కట్టడాలు చేసినా నిర్లక్ష్యం చేసి కబ్జాదారులకు సహకరిస్తున్నారు అని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపైన, అధికారుల పైన చట్టరీత్యా చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడని కోరారు.

## హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయండి

### ఏక్తాయాత్ర వాల్ పోస్టర్ ఆవిష్కరణ



భీమదేవరపల్లి మే 19 (నినాదం న్యూస్): ఈనెల 22న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేయాలని బిజెపి పార్టీ భీమదేవరపల్లి మండల అధ్యక్షుడు పిలుపునిచ్చారు. కరీంనగర్లో జరిగే యాత్రకు కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపుమేరకు మండలం లోని ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఏక్తాయాత్ర ఇన్చార్జి వీరమల్ల రవీందర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, గండు సారయ్య, దుర్గా సింగ్, సదానందం దొంగల వేణు పృథ్వీరాజ్ , సదానందం బైరి సదానందం బిక్షపతి సంపత్ పాపారావు అంబీర్ కవిత,మల్లారెడ్డి రమేష్ సంతోష్ రామారావు భద్రయ్య భాస్కర్ రానా ప్రతాప్, ఈరన్న, రాజేందర్, అఖిల్ సంజయ్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గోలి శ్రీనివాస్ రెడ్డి



మహేశ్వరం మే 19 ( నినాదం న్యూస్): కల్వకుర్తి నియోజకవర్గంవెల్దండ మండలం సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్ గారి కుమారుని రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మండల మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ (హైజాక్),పెద్దపూర్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,సుభాష్,రాఘయిపల్లి పార్టీ గ్రామ అధ్యక్షులు కొండల్ యాదవ్,గిరి,కిరణ్ నాయక్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# మే 22 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

### పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు: జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపుడి రవికుమార్



నిజామాబాద్ ప్రతినిధి, మే 19 (నినాదం న్యూస్) : ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ (2024-25 విద్యా సంవత్సరం) పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని జిల్లా ఇంటర్ విద్యాధి కారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. మే 22వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం సోమవారం జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ బాలుర (ఖిల్లా) జూనియర్ కళాశాలలో నిర్వహించిన చీఫ్ సూపరింటెం డెంట్ లు, డిపార్ట్ మెంటల్ అధికారుల సమావేశంలో ఆయన మాట్లా డారు. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఇదివ రకే అన్ని విభాగాల అధికారుల సమన్వయ సమావేశం నిర్వహిం చమన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీ.సీ. కెమెరాల నిఘాలోనే పరీక్షలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశామన్నారు. చీఫ్ సూప రింటెండెంట్ లు, డిపార్ట్మెంటల్ అధికారులు కచ్చితంగా నియమ నిబంధనలను పాటిస్తూ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సిద్ధం కావాలన్నారు. ఉదయం మొదటి సంవత్సరం పరీక్షలు, మధ్యాహ్నం రెండవ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో 36 సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మంచి నీటి వసతి, మరుగుదొడ్లు, వైద్య సేవల నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య సేవలు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144సెక్షన్ విధించడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రం లో కేటాయించిన విద్యార్థుల సంఖ్యకు అనుగు ణంగా ఫర్నిచర్ ను సమకూర్చుకోవాలని, అలాగే ప్రతి పరీక్షా కేంద్రంలో ఇన్విజిలేటర్ లను నియమించి వారికి శిక్షణ ఇచ్చే బాధ్యత సీఎస్, డీవో లదే అన్నారు. కాపీయింగ్ జరగకుండా పరీక్ష ప్రారంభం కు ముందుగానే విద్యార్థులను తనిఖీ చేసి పంపాల న్నారు. విద్యార్థుల హాల్ టికెట్లను వెబ్ సైట్ అప్ లోడ్ చేశామ న్నారు. ప్రైవేటు జూనియర్ కళాశాల ల ప్రిన్సిపాల్ లు హాల్ టికెట్లు ఇవ్వకపోయినా విద్యార్థులు డౌన్లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావచ్చని స్పష్టం చేశారు. విద్యార్థుల ను ఇబ్బందులకు గురిచేయకుండా వెంటనే హాల్ టికెట్లు అందరికీ ఇవ్వాలని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ లను ఆదేశించారు. పరీక్షా కేంద్రంలోకి హాల్ టికెట్ పైన ప్రిన్సిపల్ సంతకం లేకపో యినా, స్టాంపు లేకపోయినా సీఎస్, డీవోలు వారిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, కనకమహాలక్ష్మీ, బాలుర ఖిల్లా కళాశాల ప్రిన్సిపాల్ కాలిక్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ కు ముందు, పరీక్షలు జరుగుతున్నపుడు, పరీక్ష పూర్తైన తర్వాత చేపట్టాల్సిన చర్యలను క్షుణ్ణంగా వివరించారు. సమావేశంలో 36 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్ మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, అసిస్టెంట్ చీఫ్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యభూమి నాదేశం నమో నమామి

### -సినీ సంగీత విభావరి కరపత్రం, పోస్టర్ ఆవిష్కరణ



ఖమ్మం,మే 19(నినాదం): అన్న స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 102 వ జయం తి, స్వరమాలిక కల్చరల్ అసోసియేషన్ వార్షి కోత్సవం సందర్భంగా ఈనెల 28 బుధవారం సాయంత్రం 6 నుండి జరగబోయే ఆ పాత మధుర గీతాల "సినీ సంగీత విభావరి" పుణ్య భూమినాదేశం నమో నమామి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్,కరపత్రాల ఆవిష్కరణ స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో ఆ సంస్థ అధ్యక్షులు మల్లిఖార్జున్ మన్నేపల్లి చేతుల మీదుగా జరిగింది. కార్యక్రమంలో ఆర్గనైజర్ ఇసనపల్లి నగేష్, గాయకులు వి.వి రెడ్డి, ఇంద్ర నోమిక సంగీత నాట్యాలయం అధినేత ఎస్ వి రమణ, మధు ఈవెంట్స్ మధు, కుమార్ తదిత రులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుగపురుషుడు, కారణ జన్ముడు, కళామతల్లి ముద్దుబిడ్డ, తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన అన్న ఎన్టీఆర్ సేవలు స్మరిం చుకోవడంలో భాగంగా ప్రతి ఏటా తమ సంస్థ తరపున సాంస్కృతిక కార్యక్రమా లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాటిలో భా గంగా పుణ్యభూమి నాదేశం నమో నమామి"లి సినీ సంగీత విభావరి, ఇంద్రనోమిక చిన్నారుల నాట్య ప్రదర్శన, వల్లభికి చెందిన నాగేశ్వర రావు బృందం చే నాదస్వర కచేరీ ఏర్పాటుచేయడం జరి గింది. అంతేగాక ఉదయం 9 నుండి సాయంత్రం 5గం.ల వరకు స్థానిక గాయకులచే సినీ గీతాల హంగా మా ఏర్పాటు చేయడం జరి గింది. కావున కళాకారులు, కళాపోషకులు, కళాభిమా నులు, గాయకులు, అన్న అభిమానులు పెద్దఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ఆకాంక్షించారు.

## పజల వద్దకే న్యాయం అందాలంటే కమ్యూనిటీ మీడియేషన్ల సెంటర్ల ప్రధాన లక్ష్యం

### అధికారుల వద్ద నుండి ప్రజలకు న్యాయం జరగకుంటే కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ద్వారా న్యాయం కల్పిస్తాం: జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి




నిజామాబాద్ ప్రతినిధి మే 19 (నినాదం న్యూస్): ప్రజల వద్దకే న్యాయం అందించటమే కమ్యూనిటీ మిడియేషన్ సెంటర్ల లక్ష్యమని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జీవీఎన్ భరత లక్ష్మి అన్నారు. సోమవారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మారుతి నగర్ లోని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాల నందు కమ్యూనిటీ మీడి యేషన్ సెంటర్ ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్య దర్శి ఉదయ్ భాస్కర్ తో కలిసి ప్రారంభించారు జిల్లా జడ్జి మాట్లాడుతూ కమ్యూనిటీ మీడియా సెంటర్లు సమా జంలోని అన్ని వర్గాల ప్రజలకు సత్వర న్యాయాన్ని అందించు టకు, ప్రజల మనోభావాలను గుర్తెరిగి న్యాయాన్ని అందించే వేదికలు అని అన్నారు.ప్రజల వద్దకే పాలన అన్నట్లుగా ప్రజల వద్దకే న్యాయస్థానాలు అన్నట్లుగా మీడియేషన్ సెంటర్లు పనిచేస్తాయని అన్నారు. వీటివల్ల సమయం ఆదా, ధన వ్యయము తగ్గుతుందని అన్నారు. మహిళా సెక్స్ వర్కర్లు ,దివ్యాంగులకు ఏదైనా ప్రభుత్వ అధికారుల నుండి ప్రభుత్వ పథకాలు సమస్యలు అంద కుంటే నేరుగా మెడియేషన్ సెంటర్ ద్వారా లిఖితపూర్వ కంగా ఓ దరఖాస్తు ఫారం అందిస్తే ఆ సమస్యను పరిష్కరించే విధంగా ప్రయత్నిస్తామ న్నారు. అనంతరము స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో దివ్యాంగులు మరియు మహిళ సెక్స్ వర్కర్ల కొరకు పనిచేస్తున్న స్నేహ సొసైటీ ద్వారా కమ్యూనిటీ మీడి యేషన్ సెంటర్ వలన వికలాంగు లకు , సెక్స్ వర్కర్లకు వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవటానికి ఓ చక్కని వేదిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్ రాజేందర్ రెడ్డి, స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, డిఎల్ఎస్ఎ సూపరిడెంట్ శైలజ మరియు దివ్యాంగులు , మహిళా సెక్సు వర్కర్లు సెక్స్ వర్కర్లు, స్నేహ సొసైటీ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో 58 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం





కోదాడ/రూరల్, చిలుకూరు,మే 19 నినాదం న్యూస్): కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 58 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సోమవారం శ్రీకారం చుట్టారు. కోదాడ మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో 12 కోట్లతో కూచపూడి నుండి తొగర్రాయి సబ్ స్టేషన్ వరకు ఆర్ అండ్ బి డబుల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఇదే గ్రామంలో 8 కోట్లతో తొగర్రాయి నుండి శీతల తండ వరకు ఆర్ అండ్ బి డబల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.రూరల్ పరిధిలోని రెడ్ల కుంట లిఫ్ట్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం కోదాడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ పరిశీలించి 16.85 కోట్లతో బస్టాండ్ ఆధునికరణకు మంజూరైన పనుల ప్రగతిపై సమీక్షించారు. తదనంతరం కోదాడ పట్టణ పరిధిలోని బాలాజీ నగర్ తండాలో 2.0 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్స్టేషన్ ప్రారంభించారు. అనంతరం చిలుకూరు మండలం నారాయణపురంలో 20 కోట్లతో నారాయణపురం నుండి బాలాజీ నగర్ వరకు ఆర్ అండ్ బి డబుల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, పంచాయితీలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళు తున్నామని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. సదరు గుత్తేదారులు నాణ్యతతో కూడిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో...మాజీ ఎమ్మె ల్యే చందర్రావు, ఆర్డీవో సూర్యనారాయణ, తహ సిల్దార్ వాజిద్ అలీ, మండల పార్టీ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, పార సీతయ్య, మం దలపు శేషు, గంగవరపు లక్ష్మణరావు, సాదినేని అప్పారావు, అమర్ నాయిని వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, పులి సులోచన రావు, కనగాల నాగేశ్వరరావు తూమాటి నాగిరెడ్డి, ఎడవల్లి బాలిరెడ్డి, ఎన్ఎస్పి అధికారులు కరెంట్ అధికారులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార మార్గమే సామూహిక మధ్యవర్తిత్వం

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి




నిజామాబాద్ ప్రతినిధి,మే 19 (నినాదం న్యూస్) : సామరస్య పూర్వకంగా సమస్యల పరిష్కార మార్గమే సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రం ప్రధాన ఉద్దేశమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భరత లక్ష్మి అన్నారు. నగరంలోని దుబ్బ రోడ్డు లోగల ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సామూహిక మధ్యవర్తిత్వ కేంద్రాన్ని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి భరత లక్ష్మి చేతుల మీదుగా ప్రారంభిం చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ అత్యు న్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఈ మధ్యవర్తిత్వ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.జిల్లా న్యాయ సేవా ధికార సంస్థ కొంత మంది తటస్ద వ్యక్తులకు ఎంపిక చేసి వారికి శిక్షణ కల్పించి ఈ కేంద్ర నిర్వహణ భాదతను అప్పగించటం జరుగుతుంద న్నారు. ఒక్కో కేంద్రంలో 5 చొప్పున కమ్యునిటి మీడియేషన్ వాలంటిర్స్ ఉంటారని వివరిం చారు. ప్రధానంగా ఈ మధ్య వర్తిత్వ కేంద్రం ద్వారా సామరస్య పూర్వకంగా సమస్యలను పరిష్కరించుకుంటారు తగాదా పడే వ్యక్తులు నిష్పక్షపాత, తటస్ద మధ్యవర్తి ద్వారా ఐచ్చికంగా సహకరించుకుని వివాదాలు పరిష్క రించుకునే అవకాశంఉంటుందన్నారు.అనంతరం ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సివియర్ సివిల్ జడ్జ్ జి.ఉదయ్ భాస్కర్ రావ్, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, సంస్థ ప్రతినిధులు, ఇతర మధ్యవర్తిత్వ కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగం పేరుతో మహిళకు మోసం



నిజామాబాద్ ప్రతినిధి, మే 19 (నినాదం న్యూస్) : ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి తన వద్ద నుంచి మలావత్ మోహన్ అనే వ్యక్తి రూ.9లక్షలు వసూలు చేశాడని తేజావత్ పీరు అనే మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. వివరా లు ఇలా ఉన్నాయి.. నిజామాబాద్ రూరల్ మండలం లింగితండాకు చెందిన తేజావత్ పీరును తన బంధువైన సిరికొండ మండలం చీమన్ పల్లికి చెందిన మలావత్ మోహన్ తాను చాలా ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించానని, నీకు కూడా ప్రభుత్వ ఉద్యోగం (పోస్ట్ ఆఫీస్ లో) ఇప్పిస్తానని మాయమాటలు చెప్పాడు. మోహన్ మాటలను నమ్మిన పీరు విడతల వారీగా రూ.4లక్షలు అతడికి చెల్లించింది. వీటిలో రూ.3లక్షలు తన భర్త ఫోన్ పే నుంచి చెల్లిం చగా, మిగతా లక్ష రూపాయలు నగదు ఇచ్చిం ది. డబ్బులు తీసుకున్న మోహన్ రేపుమాపు అంటూ దాటవేస్తూ వచ్చాడు. తనకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని లేదా తన డబ్బులు తనకు తిరిగి ఇవ్వాలని పీరు ఒత్తిడి చేయడంతో పోస్టాఫీస్ లో ఉద్యోగం వచ్చిందని ఒక నకిలీ అపాయింట్ మెంట్ ఆర్డర్ ఇచ్చాడు. అది ఫేక్ అని తేలడంతో పీరు మోహన్ ను నిలదీయగా, ఈ విషయం ఎవరికీ చెప్పొద్దని, కోర్టులో జాబ్ ఇప్పిస్తానని మళ్లీ నమ్మించి రూ.5లక్షలు వసూ లు చేశాడు. కోర్టులో జాబ్ వచ్చిందని చెప్పి, జిల్లా జడ్జి సంతకం ఫోర్జరీ తో అపాయింట్ మెంట్ ఆర్డర్ కాపీని ఇచ్చాడని పీరు ఆవేదన వ్యక్తం చేసింది. మలావత్ మోహన్ ఉద్యోగం పేరుతో తనను నమ్మించి డబ్బులు వసూలు చేసి మోసం చేశాడని, వెంటనే అతడిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితురాలు పీరు కోరుతోంది.

## కలెక్టర్‌కు వీరనారీమణుల ఫిర్యాదు



ఖమ్మం, మే 19(నినాదం): కలెక్టర్ ముజమిల్ ఖాన్ కు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ సందర్భంగా వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రఘునాధపాలెం, పువ్వాడ ఉదయ నగర్ కాల నీకు సంబంధించిన పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కేటా యిం పు విషయంలో జరిగిన అక్రమాలు, అదేవిధంగా భూకబ్జాల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. పువ్వాడ ఉదయ్ నగర్ కాలనీలో ప్రభుత్వ భూముల కేటాయిం పులో అనేక అవకతవకలు జరిగాయని , అనహ రులకే ఇళ్ల స్థలాలు లభించాయని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్,ఆమె భర్త బిఆర్ఎస్ పార్టీ నాయ కుడు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిద్దయ్యలు గ్రామ కార్యదర్శి తో కలిసి చేసిన అవినీతిపై అనేక ఫిర్యాదులు చేశామని జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన ఫిర్యాదు పత్రంలో ఆరో పించారు. అసైన్ భూములలో కూడా అన్యాక్రాం తానికి దిగిన వీరిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యా దులో కోరారు. వాడ ఉదయ్‌నగర్ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో కమ్యూనిటీ హాలును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖాళీ ప్రభుత్వ స్థలాలలో బోర్డులు ఏర్పాటు చేయా లని కోరారు. సమితి జిల్లా ఉపాధ్యక్షులు విజయ నాయకులు త్రివేణి , జ్యోతి , లలిత , లక్ష్మి , శారద, సరోజిని, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా భగవాన్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ

### అనేక భూ సమస్యలు ఎదురుచూపు

### సవాలుగా మారనున్న రెవెన్యూ కార్యకలాపాలు



దమ్మపేట, మే 19(నినాదం న్యూస్): ఎట్టకేలకు దమ్మపేట మండల నూతన తహసీలార్ గా బి.భగవాన్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో మహబూబాద్ లో తహసీలార్ గా విధులు నిర్వహిస్తూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీ కార్యక్రమంలో భాగంగా దమ్మపేట మండల తహసిలార్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది ఇలా ఉండగా గత ఆరు నెలలుగా ఎన్నడూ లేని విధంగా మండలానికి తహసీల్దార్ లేకపోవడం మండల పరిధిలోని అనేక భూ సమస్యలు ఈ నూతన తహసిల్దార్ కు ఆహ్వానం పలకనున్నాయా.? దమ్మపేట మండలానికి గల ప్రాముఖ్యత రాష్ట్ర మంత్రి మరియు స్థానిక శాసనసభ్యుల వద్ద అనేక భూ సమస్యల పత్రాలు ఉండటంతో దీనికి సమర్థవంతంగా ప్రస్తుత తహసీల్దార్ ఎలా స్పందిస్తారో ఏ రకమైన నిర్ణయాలు తీసుకుంటారో అని సమస్యల రైతులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు.

## పుచ్చలపల్లి సందరయ్య అమర్ రహే



కొడంగల్, మే 19 (నినాదం న్యూస్): కమ్యూనిస్టు పార్టీ నేత, మాజీ ఎంపి పుచ్చలపల్లి సుందరయ్య అమర్ రహే అంటూ సిపిఎం నాయకులు నినాదాలు చేశారు. సుందర య్య వర్ధంతి సందర్భంగా దుద్యాల మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ, సుందరయ్య జీవితం స్పూర్తి దాయకం అన్నారు. నిరాడంబరత, నిబద్ధతతో పని చేసిన గొప్ప నేతగా స్మరించుకున్నారు. నిజాం పాలనలో భూపోరా టంలో పాల్గొని, లక్షల ఎకరాల భూములను పేదలకు పంచిన దార్శనికుడు అని కొనియాడారు. తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేసి, పోరాటమే ఎజెండాగా భావించి, పనిచేసిన విప్లవకారుడు అన్నారు. తాను పార్లమెంటు కు వెళ్లిన, ప్రజల్లోకి వెళ్లిన సాధారణ కార్యకర్తగా సైకిల్ పై వెళ్ళేవాడని గుర్తుచేసుకున్నారు. ఈకార్యక్రమంలో టి.రాములు, ఎం.నరసయ్య, కె.రాములు, కె.శ్రీనివాస్, ఎం.రాజు, దాదుమియా, తదితరులు పాల్గొన్నారు.

## మహాముత్తారం ఎంఈఓగా మందల రవీందర్ రెడ్డి



**మహాముత్తారం, మే 19(నినాదంన్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల నూతన విద్యాధికారిగా మందల రవీందర్ రెడ్డి స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. సోమవారం మాజీ మండల విద్యాధికారి పాశం సంజీవ రెడ్డి నుండి చార్జ్ తీసుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా రంగంలో మండలాన్ని ముందంజలో నిలుపుతానని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతంకి కృషి చేస్తానని అన్నారు. ఈ నెల 20 నుండి జరిగే ప్రాథమిక టీచర్ల అయిదు రోజుల శిక్షణను విజయవంతం చేయాలని కోరారు. ప్రతీ ఒక్కరు తప్పని సరిగా శిక్షణకు హాజరు కావాలని అన్నారు. అనంతరం నూతన మండల విద్యాధికారి రవీందర్ రెడ్డిని ఎంఆర్ సి సిబ్బంది, మొగుళ్ళపల్లి జూకల్ పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి, గిరిగాని కృష్ణ, పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రేగూరి సుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్, మండల బాధ్యులు రవి నాయక్, అజ్మీర రవీందర్, ములుగుపల్లి, ముత్తారం, మీనాజీ పేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్, ప్రకాష్, సుమలత, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కుసుమ కృష్ణ మోహన్, కామిడి సతీష్ రెడ్డి, హరి ప్రసాద్, రాజ్ కుమార్, రవీందర్, మల్లేశం, ఎంఐఎస్ రోజా, శ్రీనివాస్, బాపు రెడ్డి లు శాలువాలతో సన్మానించారు.

## కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజాద్ పాషా




**ములుగు ప్రతినిధి, (నినాదం):** జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యంను ఎలాంటి కటింగ్ లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ అంజాద్ పాషా డిమాండ్ చేశారు. సోమవారం జిల్లాలోని పలు సెంటర్లను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం బృందం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు చేరిన తర్వాత యజమానులు తరుగు, తేమ, రకరకాల పేర్లతోనే రైతుల వద్ద క్వింటాకు 5 కేజీల నుండి 10 కేజీల వరకు కటింగ్ చేస్తున్నారన్నారు. జిల్లాలోని మిల్లర్ల దోపిడిని అరికట్టాలని. రైతుల వద్ద ప్రభుత్వం తరుగు లేకుండా కొనుగోలు చేయాలని. బాయిల్డ్ మిల్లులకు రైతుల ధాన్యాన్ని అమ్మాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతులందరిని సమీకరించి ఆందోళన పోరాటాలను ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల రాజు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు బానోత్ నారాయణ సింగ్. మంకెడు కృష్ణయ్య. కొట్టం సమ్మయ్య. శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్ట్ గాంధీ పుచ్చలపల్లి సుందరయ్య



**నర్సంపేట, మే19(నినాదం):** తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. సుందరయ్య 40వ వర్ధంతిని నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అమరవీరుల స్థూపం దగ్గర సుందరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు బాబు మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడన్నారు. కులవ్యవస్థను నిరసించిన సుందరయ్య అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడని కొనియాడారు. సుందరయ్య మార్క్సిస్ట్ పార్టీ నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడన్నారు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎం లోని ముఖ్య నాయకురాలని, తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడన్నారు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడని,ఆ సమయంలో పార్లమెంటుకు సైకిల్ మీద వెళ్ళి న ఆదర్శ కమ్యూనిస్ట్ పార్టీ నేతగా మన్నన్నలు పొందాడు. నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టమని,ఆ పోరాటానికి నాయకత్వం వహించిన వాళ్లలో సుందరయ్య ఒకరన్నారు. ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడన్నారు. భూస్వామి విధానాలకు వ్యతిరేకంగా, జాగిరిదారులకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన కమ్యూనిస్టు ఉద్యమ నేత అని అన్నారు. ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాలు పేదలకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. పేదల ఆకలి తీర్చేందుకు అంబలి కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. పేదల నిత్యవసర అవసరాలు తీర్చేందుకు పట్టణం నుండి తన సైకిల్ పై నిత్యవసర వస్తువులు తెచ్చి గ్రామంలో పేదలకు పంపిణీ చేసేవారన్నారు. పేదల కోసం ఆసుపత్రి ఏర్పాటు చేశారని, యువకుల కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. 1930 లోనే సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి కుల వివక్షత వ్యతిరేకంగా పోరాడారన్నారు.ప్రజల భాగస్వామ్యంతో బందరు కాల్వ పూడిక తీసి రైతులకు మేలు చేశారన్నారు. ఆనాడే కూలి సంఘం,కర్షక సంఘం, కార్మిక సంఘాలను స్థాపించారని గుర్తు చేశారు. చివరి శ్వాస వరకు అను నిత్యం పేదప్రజల కోసం పోరాడిన సుందరయ్య పోరాట స్ఫూర్తిని పునికిపుచ్చుకొని కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు అయన ఆశయాలను కొనసాగించాలని బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి,పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కంది కొండ రాజు బెంబెలి మలహాల్ రావు, కలకోట అనిల్, ఎండీ ఫరిదా, బిట్ర స్వప్న, ఉదయగిరి నాగమణి,రుద్రరపు లక్ష్మి నాయకులు జగన్నాథం కార్తీక్, గణిపాక ఇంద్ర,యాక లక్ష్మి, ఎల్లయ్య, సంతోష్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## మరిపెడ ఎమ్మార్వోగా కృష్ణవేణి బాధ్యతల స్వీకరణ



**డోర్నకల్ /మరిపెడ మే 19(నినాదం న్యూస్):** మరిపెడ మండల ఎమ్మార్వో గా సోమవారం రోజున కృష్ణవేణి బాధ్యతలు చేపట్టారు. డోర్నకల్ మండలం నుండి బదిలీపై మరిపెడకు వచ్చారు.ఇక్కడ పనిచేసిన ఎమ్మార్వో సైదులు ఖమ్మం అర్బన్ కు బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది నూతన ఎమ్మార్వోకు పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు.

## మైనర్లకు వాహనాలివ్వొద్దు

- ఎస్సై నవీన్‌కుమార్



**కోదాడ( అనంతగిరి),మే 19 (నినాదం న్యూస్):** మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని అనంతగిరి మండల ఎస్సై నవీన్ కుమార్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... మైనర్లకు బైక్‌లు ఇచ్చి ప్రోత్సహిస్తే తల్లిదండ్రులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. లైసెన్సు, వాహన రికార్డులు లేకుండా రోడ్డుపై వాహనాలు నడిపితే చర్యలు కఠినంగా ఉంటాయని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలన్నారు. చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా చూసుకోవాలని సూచించారు. వాహనదారులు హెల్మెట్ తో పాటు ధ్రువపత్రాలు కలిగి ఉండాలని అలాగే వాహనాలకు నంబర్ ప్లేట్ కూడా ఉండాలని నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపిన వాహనం సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ రోడ్డు నియమనిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

- రైతులు ఆందోళనకు గురికావొద్దు ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో నిరంతరం తనిఖీలు సమీక్షలు
- మరిపెడ క్లాస్టర్‌లో 35,571, మెట్రిక్ టన్నుల ధాన్యం తరలింపు
- పౌర సరఫరాల శాఖ అధికారి ప్రేమ్‌కుమార్



**డోర్నకల్/మరిపెడ మే 19(నినాదం న్యూస్):** జిల్లా యంత్రాంగమంతా రైతులకు అండగా ఉందని పౌరస రఫరాల శాఖ అధికారి ఏ. ప్రేమ్ కుమార్,డీఎం సీఎస్ కృష్ణవేణి పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని మరిపెడ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోళ్లపై డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి,లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి ఏ. ప్రేమ్ కుమార్,డీఎం సీఎస్ కృష్ణవేణి మాట్లాడుతూ.రైతుల సంక్షేమమే పరమావధిగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. మరిపెడ లో గత రబీ సీజన్ 23- 24, లో 6346,మెట్రిక్ టన్నులు కాగా ఈ రబీ సీజన్లో 24- 25 ఇప్పటి వరకు అత్యధికంగా 35,571, మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలింపు జరిగిందన్నారు.యాసంగి 2024-25 కాలానికి సంబంధించి జిల్లాలో ఇప్పటివరకు లక్షా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని,గత రబీ సీజన్ తో పోలిస్తే ఈసారి ధాన్యం సేకరణ నాలుగింతలు దిగుబడి పెరిగిందని,ఇప్పటివరకు జిల్లాలో 75 శాతం ధాన్యం సేకరణ పూర్తయినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ నిత్యం అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ,ధాన్యం సేకరణ,తరలింపును సమర్థవంతంగా నిర్వహించడానికి 18 మండలాల తహసీల్దార్లు,మండల ప్రత్యేక అధికారులను పర్యవేక్షకులుగా నియమించడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోళ్లు,లారీలు,గోనె సంచుల సమాచారం పట్ల రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,అధికారులు ధాన్యాన్ని మిల్లులకు సకాలంలో తరలించి రైతులకు ఎటువంటి సమస్యలు లేకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఇప్పటి వరకు ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు జరగడం వల్ల రైతులకు వేగవంతంగా నగదు చెల్లింపులు చేస్తున్నామని,కేంద్రానికి వచ్చే ప్రతి గింజ కొనడం పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా చూడాలని కలెక్టర్ నిరంతరం సమీక్షలతో ఆదేశిస్తున్నారన్నారు.కాగా, ఇప్పటివరకు జిల్లాలో మొత్తం 26843 మంది రైతుల నుంచి సన్న ధాన్యం లక్షా 4 వేల 626 మెట్రిక్ టన్నులు,దొడ్డు రకం 27450 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 185 కోట్లను రైతుల ఖాతాల్లోకి జమ చేయడం జరిగిందన్నారు. ఇదే సీజన్‌లో గత ఏడు 2023-24 సంవత్సరంలో 33850 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, 2024-25 సంవత్సరంలో ఇప్పటివరకు చూసుకుంటే గణనీయంగా లక్షా 32వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు.ఇంకా తేమ శాతం రాని ధాన్యం కేంద్రాల్లో ఉందని,వాటికి సంబంధించిన కొనుగోళ్ల ప్రక్రియ కూడా పూర్తయితే కొనుగోలులో మరింత వృద్ధి నమోదు అవుతుందని వెల్లడించారు.అధికార యంత్రాంగం ఈ దిశగా రైతులకు ఎప్పటికప్పుడు వాతావరణంలో చోటు చేసుకునే మార్పులను తెలియజేస్తూ అప్రమత్తం చేస్తున్నామని,ధాన్యం కూడా ఎక్కడ తడవకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.జిల్లాలో ఇంకా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని,దానికి అనుగుణంగా 56 వేల మెట్రిక్ టన్నుల మిల్లింగ్ సామర్థ్యం ఉందని,గోనె సంచులు కొనుగోలు కేంద్రాల వద్ద సరిపడా అందుబాటులో ఉన్నాయని,కావున రైతులు ఎలాంటి ఆందోళనలకు గురి కాకుండా గురికి కావద్దన్నారు.కొన్ని చోట్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్యం, అక్రమాల గురించి మా దృష్టికి వచ్చిందని,అలాంటి కొనుగోలు కేంద్రాలను గుర్తించడం జరిగిందని, వాటి మీద దర్యాప్తు చేసి బాధ్యులపై ఖచ్చితంగా శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లాలో ఇప్పటివరకు (239) ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి,విజయవంతంగా లక్ష్యం పూర్తి చేసి (74) కొనుగోళ్ల కేంద్రాల ద్వారా వద్ద కొనుగోలు పూర్తిచేసి కేంద్రాలను ముగించడం జరిగిందనీ, మిగిలిన కేంద్రాల ద్వారా త్వర త్వరగా ధాన్యాన్ని కొనుగోలు చేసి లక్ష్యం దిశగా జిల్లా ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కిరణ్ కుమార్,డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, స్థానిక తాహసిల్దార్ కే కృష్ణవేణి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలి

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి మే 19 ( నినాదం న్యూస్):** ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిశీలించి బాధితులకు న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులపై అధికారులు కార్యాచరణ రూపొందించుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు ప్రభుత్వ కార్యాలయానికి సంబంధించిన భూముల వివరాలను రెవెన్యూ రికార్డులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. భూ సమస్యలకు సంబంధించి 27 ,జిల్లా సంక్షేమ అధికారికి 3, పౌర సరఫరాల అధికారికి 3, వివిధ శాఖలకు సంబంధించి 30 మొత్తం 63 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. బాధితులకు సత్వర న్యాయం అందించడమే ప్రజావాణి కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. అదేవిధంగా మే 22 నుండి జరిగే సప్లమెంటరీ పరీక్షలకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రతిరోజు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వీవి అప్పారావు, డిఐఈఓ భాను నాయక్ , డిఇఓ అశోక్, డి ఐ ఈ ఓ కోటాచలం, సిపిఓ కిషన్, సంక్షేమ అధికారులు శంకర్, దయానందరాణి, శ్రీనివాస్ నాయక్ ,జగదీశ్వర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ జి.సంపత్ రావు



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. సంపత్ రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిని ఆశ్రయిస్తున్నారని, వారి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి పోర్టల్ లోని పెండింగ్ దరఖాస్తులను కూడా పరిష్కరించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 37 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూ సమస్యలు 10, గృహ నిర్మాణ శాఖకు 09, పెన్షన్ 02, ఉద్యోగం కోసం 01,ఇతర శాఖలకు సంబంధించినవి 15 దరఖాస్తులను స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు సమావేశంలోనే బదిలీచేసి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ అధికారి తుల రవి, సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్, సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, డి ఎస్ సి ఓ అధికారి లక్ష్మణ్ నాయక్, డిసిఓ అధికారి సర్దార్ సింగ్, బి డబ్ల్యు ఓ అధికారిని శిరీష, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, విద్యుత్ శాఖ అధికారి నాగేశ్వరరావు, లీడ్ బ్యాంకు మేనేజర్ జయప్రకాష్ వివిధ జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుల నిర్మాణంతోనే జిల్లా సస్యశ్యామలం

- ప్రాజెక్టుల సందర్శనలో రైతు సంఘం నాయకులు



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ములుగు జిల్లాలోని అయిదు ప్రాంతాలలో ప్రాజెక్టుల నిర్మాణాలు చేపడితే జిల్లా మొత్తం సస్యశ్యామలం అవుతుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు, సీపీఐ నాయకులు స్పష్టం చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా జిల్లాలోని ములుగు మండలం భోగ్గులవాగు, గోవిందరావుపేట మండలం మచ్చాపూర్ గ్రామానికి రామప్ప చెరువు నుండి జంగాలపల్లి ద్వారా రామస్వామి గుట్ట నుండి కాలువ తీసి గండికుంట చెరువుకు నీరు అందించాలని, తాడ్వాయి మండలం నర్సాపూర్ వద్ద గల గౌరారం వాగు వద్ద, వాజేడు మండలం మోడికుంట వద్ద, అలాగే వెంకటాపురం మండలం పాలెంవాగు ప్రాజెక్టు కాలువ ప్రాంతాలను సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్శనకు సిపిఐ సీనియర్ నాయకులు ఇంజం కొమురయ్య జెండా ఊపి ప్రారంభించారు. ప్రాజెక్టుల సందర్శన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ మండ సారంగపాణి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ ,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి అంజధ్ పాష మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో వర్షాకాలంలో నీరు వృధాగా పోతున్నందున వర్షాలు తగ్గిన తరువాత పంటలు ఎండిపోయి రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ క్రమంలో పై ప్రాంతాలలో ప్రాజెక్టులు, డ్యాంలు, కాలువలు నిర్మాణాలు చేపట్టాలని అనేక పోరాటాలు చేసి అధికారులకు వినతిపత్రాలు కూడా అందించినట్లు వారు తెలిపారు. అయినా అధికారులు పట్టించుకోక పోవడం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. ఈ విషయంలో మంత్రి , జిల్లా కలెక్టర్, నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే స్పందించి పై ప్రాంతాలలో ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టాలని వారు కోరారు. అలాగే దేవాదుల ఎత్తిపోతల పథకం అన్ని చెరువులకు అనుసంధానం చేయాలని, రంగాయ చెరువుకు వెలుతున్న కాల్వ ఏధుళ్ల చెరువు దగ్గర చెక్ పాయింట్స్ ఏర్పాటు చేస్తే అనేక గ్రామాలకు వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. రైతుల బాధలు గ్రహించి వెంటనే నిర్మాణాలు చేపట్టాలని డిమాండ్ చేశారు,ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు బండి నర్సయ్య, ముత్యాల రాజు, నారాయణ్ సింగ్,మంకిడి క్రిష్ణ, సమ్మయ్య, రామారావు, సాంబయ్య, నర్సయ్య, సమ్మక్క, నారాయణస్వామి, రాజేశ్వరరావు,ఎజ్జు కొమురయ్య, బండారి శ్రీనివాస్, ఆనందం, మద్దూరు రాజు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘం అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్



**నర్సంపేట, మే 19(నినాదం):** నర్సంపేట మండలం చంద్రయ్యపల్లి పొదుపు సంఘం సంఘం 2005-06 సంహోత్సరానికి అధ్యక్షులుగా కందుల శ్రీనివాస్ గౌడ్ ఎన్నికయ్యారు. సోమవారం సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దుగ్గొండి పురుషుల పొదుపు సంఘం అధ్యక్షులు మహ్మద్ ఉస్మాన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.గ్రామీణ ప్రజల్లో సమిష్టిగా పొదుపు చేయు అలవాట్లు ప్రవేశపెట్టి సంఘటితంగా సహకార శక్తిని పెంపొందించడం కోసం స్వకృషి ఉద్యమం పనిచేస్తుందన్నారు. 2024 జనవరి నుండి 2025 మార్చి నెల వరకు సంఘంలో జరిగిన లావాదేవీలు,ఆస్తుల వివరాల పట్ల నివేదిక రూపంలో ప్రవేశపెట్టారన్నారు.. పొదుపు సంఘంలో నిర్వహిస్తున్న వివిధ ఖాతాల పట్ల మహాసభలో చర్చించి సంఘం అభివృద్ధి కోసం పలు సలహాలు సూచనలతో చర్చించుకున్నారు. 2025 మార్చి నెల వరకు 410 మంది సభ్యులతో రూ. 60 లక్షల 76 వేల 567 నిధులు ఉన్నట్లు గణకుడు ఏడెల్లి మహేందర్ రెడ్డి తెలియజేశారు. ఉత్తమ సంఘ సభ్యునిగా ఎన్నికైన వరంగంటి ప్రవీణ్ రెడ్డి, ఉత్తమ పాలకవర్గ సభ్యులు భాషబోయిన రాజు, ఉప్పుల రాజు, బానోతు రమేష్,కందుల శ్రీనివాస్ గౌడ్ లకు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.

## క్షతగాత్రులకు పరామర్శ



**ములుగు ప్రతినిధి, (నినాదం):** మేడారం వనదేవతల దర్శనం చేసుకుని తిరిగి వస్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులను యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మారం సుమన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్‌కుమార్‌లు పరామర్శించారు. రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి.అనసూయ సీతక్క ఆదేశాలు, జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజా.సూర్య సూచనల మేరకు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ప్రమాద బాధితులను కలిసి పరామర్శించి వారి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించేలా మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. వారితో పాటు ,యూత్ నాయకులు రమేష్,రాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

## పీడత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య



**కోదాడ (అనంతగిరి), మే 19 (నినాదం న్యూస్):** దక్షిణ భారత దేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అలుపెరగని యోధుడు తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.స్థానిక అనంతగిరి మండలం పాలవరం తండా, గొండ్రియల , అమీనాబాద్ గ్రామాలలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా వారి ఫోటోకు పూలమాలవేసి జోహార్లు అర్పించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో 1913 మే ఒకటి న ఒక ధనిక కుటుంబంలో పుట్టాడు. 13వ ఏట నుండి తన గ్రామంలో వెట్టి చాకిరి అంటరానితనం అసమానతులకు వ్యతిరేకంగా పోరాటం చేశారని. వారన్నారు 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిపెట్టి వేలాది గ్రామాలలో గ్రామ సభలు పెట్టి దిన్నేవాడుకే భూమి కావాలని పెట్టి చాకిరి నశించాలని భూస్వామ్య విధానం పోవాలని పేద ప్రజలను చైతన్యం చేస్తూ అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర సుందరయ్యకు ఉందని వారన్నారు. పార్లమెంటు సమావేశాలకు తన సైకిల్ పై వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపైన గలమెత్తి గర్జించి మాట్లాడేవాడని వారన్నారు. ఎర్రజెండా పేదలకు అండ అంటూ 40 సంవత్సరాల క్రితం తుది శ్వాస విడిచిన వారి ఆశయాన్ని మరువబోమని వారి ఆశయ సాధన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ముందుకు వెళుతుందని ఈ దిశలో ప్రజలు యువత యువకులు ముందుకు రావాలని వారుకోరారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల కార్యదర్శి సిపిఎం మండల కార్యదర్శి రాపోలు సూర్యనారాయణ సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు సాద కోటేశ్వరరావు గోపతి బిక్షమయ్య బాణావతి లక్ష్మణ్ నాయక్ పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలిగా మారిపెల్లి

- ఘనంగా సత్కరించిన గ్రామ జాగృతి నాయకులు




**డోర్నకల్/మరిపెడ మే 19 (నినాదం న్యూస్):** తెలంగాణ జాగృతి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా మారిపెల్లి మాధవి ని భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత నియమించారు. జాగృతి సంస్థ బలోపేతానికి, ఆశయాల సాధనకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలంగాణ జాగృతి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఎనికైనా మారిపెల్లి మాధవి అన్నారు..మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం చిల్లంచర్ల వారి స్వగృహంలో జాగృతి నాయకులు,నాయకురాలు,ఐకెపి వివోఏల ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలుగా ఎన్నికైన మాధవికి గజమాలతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్చం అందజేసి శాలువలతో సత్కరించారు.మహిళా రాష్ట్ర అధ్యక్షురాలుగా ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉందని మహిళలు కొనియాడారు.మరిపెడ మండలంలోని చిల్లంచర్ల గ్రామం నుండి రాష్ట్ర స్థాయికి ఎదగడం ఎంతో గర్వకారణం గా ఉందన్నారు.బాణ సంచులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏల మరిపెడ మండల అధ్యక్షులు రాంపల్లి వెంకన్న గౌడ్,కొండూరు వెంకటయ్య, నాగంజన చారి,నూక రవి,వీరన్న, శాంత కుమారి,జాగృతి నాయకులు గంధసిరి వేణు,నాగిరెడ్డి,దోమల సోమయ్య, ఈరగాని ఉపేందర్,సిరాజ్,మురళి,నూక సురేష్,వివో సభ్యులు శిరీష,రేఖ కేతమ్మ, బొల్లు రమణ,ఆశ,బొల్లు హైమా,రేఖా లింగమ్మ,మౌనిక,శోభ, ఉప్పమ్మ,వినోద,మంజుల,యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్సై రామ్మూర్తి



**చింతపల్లి, మే 19 (నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా ఎమ్. రామ్మూర్తి సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్సై భీమనమోని యాదయ్య హైదరాబాదుకు బదిలీ కావడంతో, కొండమల్లేపల్లి లో పనిచేస్తున్న ఎస్సై రామ్మూర్తి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో శాంతి భద్రతల పర్యవేక్షణతో పాటు ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. మండలంలోని వివిధ పార్టీలు, వివిధ సంఘాల నాయకులతోపాటు ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధనలో ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, మే 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, విశ్వకర్మ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన ఆలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలకు బిఆర్ఎస్ పార్టీ, విప్ కెపి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాత్కాలికమైన దేహం కోసం శాశ్వతమైన ఆత్మ కోసం జీవించాలని ప్రపంచానికి చాటిన మహా యోగి శ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి అని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, కాలే నాగేష్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, కాలే గణేష్, నదీమ్ రాయ్, మోహన్ రెడ్డి, బాల మల్లేష్, విజయ్ హరీష్, సత్యనారాయణ యాదవ్, ఆలయ చైర్మన్ అన్నోజు భానూరి కృష్ణమాచారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మూసివేసిన రోడ్డును అందుబాటులోకి తెస్తాం

- శాంతి సాయిజెన్ శేఖర్




**నాచారం, మే 19 ( నినాదం న్యూస్) :** రాఘవేంద్ర నగర్, ఇందిరానగర్ వెళ్లే వారికి తొందరలోనే సిగ్నల్ ఏర్పాటు చేసి మూసివేసిన రోడ్డు తొందర్లో ప్రారంభిస్తాం అని కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తెలిపారు. కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగరాజు, కాప్రా సర్కిల్ EE నాగేందర్‌లతో కలిసి సమస్యపై స్వయంగా పరిశీలించడం జరిగింది. రాఘవేంద్ర నగర్, ఇందిరానగర్, శాంతి గార్డెన్స్, రవీంద్ర నగర్, అన్నపూర్ణ కాలనీ, సాయి నగర్, శ్రీ రాఘవేంద్ర నగర్, న్యూ రాఘవేంద్ర నగర్ లోకి వెళ్లే వారు వ్యాల్యూ జోన్ వద్ద నుండి రాంగ్ రూట్ లో తమ తమ ఇళ్లకు చేరుకుంటున్నారు. దీని వల్ల అనేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్య పరిష్కరించడానికి తొందరలోనే రాఘవేంద్ర నగర్ వెళ్ళే ఇది వరకు మూసి ఉన్న యూటర్న్ వద్ద కొత్త సిగ్నల్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్యకు, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ, ట్రాఫిక్ ఎస్ఐ జగన్, ఏఈ లు కీర్తి, వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ నాయకులు సాయిజెన్ శేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, రాంబాబు, భూపాల్ రెడ్డి, దాసరి కర్ణ, టేకి రాజశేఖర్, దేవులపల్లి యాదగిరి, నర్సింగ్ రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్ సర్కిల్ సమస్యలపై ఫిర్యాదు




**అల్వాల్, మే 19 (నినాదం న్యూస్):** నేరేడ్మెట్‌లోని మెట్రో వాటర్ వర్క్స్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో ఆల్వాల్ సర్కిల్ బిజెపి నాయకులు అల్వాల్ సర్కిల్ సమస్యలపై ఫిర్యాదు చేశారు. అల్వాల్ సర్కిల్ కు సంబంధించి అల్వాల్ మచ్చ బొల్లారం వెంకటాపురం డివిజన్లోఉన్న పలు సమస్యల పైన అధికారులకు తెలిపారు. అల్వాల్ సర్కిల్ చాలా కాలనీలో మంచినీటి. మురుగు నీటి పైపులైను కొరకు కేవలం ప్రతిపాదనలకే పరిమితం చేస్తూ చేతులు చేతులు దులుపుకుంటున్నారన్నారు. ప్రజావాణిలో కేవలం అభ్యర్థనలు తీసుకోవడంతోనే సరిపెడుతున్నారు. మ్యాన్ హెూం లోంచి తీసిన వ్యర్థాలు తొలగించకపోవడం వలన దుర్వాసనతో పాటు విపరీతమైన దోమల వ్యాప్తి చెంది అనారోగ్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి ప్రజా అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు శ్రవణ్, సునీత యాదవ్, మీనా ఉపేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ నిమ్మ కృష్ణారెడ్డి, కో కన్వీనర్ మల్లికార్జున గౌడ్, బక్క నాగరాజ, పిఎస్ శేఖర్ , గోపు రమణారెడ్డి ,డివిజన్ అధ్యక్షులు ఆదిత్య. సాయిబాబా, శ్రీనివాస్. తూప్రాన్ లక్ష్మణ్ లతో పాటు అధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిమ్ నడపడానికి ముందుకు రాకపోతే వేరే ప్రాంతానికి తరలిస్తాం



**నాచారం, మే 19 (నినాదం న్యూస్) :** నాచారం సిడిఎస్ భవనంలో ఏర్పాటు చేసిన జిమ్ వివిధ కారణాల వల్ల ఎవరు కూడా నడపడానికి ముందుకు రాకపోవడంతో చాలా రోజులుగా నిరుపయోగంగా ఉన్నది. ఇదే విషయమై స్థానికంగా ఉన్నటువంటి యూత్ అసోసియేషన్ వారితో కాలనీ అసోసియేషన్ వారితో జిమ్మును నడుపే విధంగా బాధ్యత తీసుకోమని చెప్పగా ఎవరు కూడా ముందుకు రాలేదు. జిమ్ము కిటికీలు విరగ్గొట్టి అందులో నుంచి కొన్ని డంబుల్స్ రాడ్స్ చిన్న చిన్న వస్తువులు తెలియని వ్యక్తులు దొంగిలించడం జరిగింది. ఇదే విషయమై కొంతమంది ప్రశ్నించడంతో కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ అధికారులతో కలిసి జిమ్మును తెరిపించి చూడడం జరిగింది. జిమ్ములో విలువైన వస్తువులు ఉండటం 1,50,000 వరకు ఉండే ఒక ట్రెడ్మిల్ అలాగే 50 వేల వరకు విలువగల ఎలప్టికల్ మరియు ఇతర స్ట్రెంత్ ఎక్విప్మెంట్లు ఎలా వచ్చాయో అలాగే ఉన్నాయి. ఇప్పటికైనా నాచారంలోని ఏ యువజన సంఘం అయినా, కాలనీ సంఘాల వారైనా బాధ్యత తీసుకొని జిమ్ము నడిపిస్తే లక్ష రూపాయల విలువ చేసే కొత్త పరికరాలను అలాగే దొంగిలించబడిన సామాన్లు కూడా కార్పొరేటర్ తమ సొంత ఖర్చులతో ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎవరు ముందుకు రాకపోతే మాత్రం తప్పకుండా జిమ్మును వేరే ప్రాంతానికి తరలిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా ఈఈ నాగేందర్, డిఈ బాలకృష్ణ, ఏఈ లు కీర్తి , వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేకర్ కట్ట బుచ్చన్న గౌడ్, దాసరి కర్ణ, టేకి రాజశేఖర్, భూపాల్ రెడ్డి, దేవులపల్లి యాదగిరి, కార్డు సీను, నర్సింగ్ రావు, హరిప్రసాద్, ఈశ్వర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నాచారం, మే 19 (నినాదం న్యూస్) :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ అన్నపూర్ణ కాలనీలో సుమారు 68 లక్షల రూపాయలతో బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తిగుళ్ల శ్రీనివాస్ గౌడ్, తండా వాసుగౌడ్, దుల్మిట్టా దయాకర్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి, కటర్ల శేఖర్, శ్రీనివాస్ రావు, ప్రదీప్, ముబీన్, భిక్షపతి, లక్ష్మణ్, కర్ణ మల్లేష్, శ్రీశైలం, రఘు, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులు వేగవంతం

- నిర్మాణ పనుల్లో సమస్యలుంటే తన దృష్టికి తీసుకురండి
- మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ గౌతమ్





**మేడ్చల్ మల్కాజిగిరి, మే19,(నినాదం న్యూస్):** టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం పనులలో తత్సారం ఉండకూడదని, నిర్ణీత గడువులో గా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సంబంధిత అధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం సూచించారు. సోమవారం అల్వాల్ లోని టిమ్స్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నిర్మాణ పనుల పురోగతి పై సమీక్షా సమావేశానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ టిమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులలో ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని అన్నారు. అసుపత్రి పనుల పురోగతి పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సంబంధిత కాంట్రాక్టరు కలెక్టర్ వివరించారు. 90 శాతం పనులు పూర్తయ్యాయని ఇంకొకరెండు నెలలో మిగిత నిర్మాణ పనులు పూర్తవుతాయని, కొన్ని చోట్ల రీ డిజైన్ వలన కొంత అదనపు నిధులు అవసరమవుతున్నాయని కాంట్రాక్టర్ కలెక్టరుకు వివరించారు. చట్టబద్ధమైన ఆమోదాలు అటవీ శాఖ, ఏఏఐ పర్యావరణ అనుమతి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డునిర్మాణానికి ఎన్ఓసి జారీ, నిర్మాణం కోసం విద్యుత్ నీటి కనెక్షన్ పొందబడింది. కాలుష్య నియంత్రణ బోర్డు స్థాపనకు సమ్మతిని జారీ చేసిందని సంబంధిత అధికారులు కలెక్టరుకు వివరించారు. అదేవిధంగాఈ ఆసుపత్రిలో టీచింగ్ ఆసుపత్రి, నర్సింగ్ కాలేజీలు కూడా నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో ఫర్నిచర్ ఏవిధంగా అందిస్తారని కలెక్టర్ అడిగారు అధునాతన పరికరాలైన మెడికల్ ఎక్విప్ మెంట్, ఆపరేషన్ థియేటర్లు నిర్మించేందుకు అగ్రిమెంట్ లో ఒప్పందం జరిగిందని అదేవిధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని అధికారులు వివరించారు. కొన్ని అంశాలకు అవసరమైన డిఎంఏ అనుమతుల విషయంలో కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతానని కలెక్టరు తెలిపారు. ఎప్పటివరకు ఆసుపత్రి పనులు పూర్తి చేసి అప్పగిస్తారని కలెక్టర్ అడిగారు. డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేసి అప్పగిస్తామని కాంట్రాక్టరు తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బిఈఈ వనజ,ఈఈ శ్రీనివాస్ రెడ్డి, డిఎంఅండ్ హెచ్ఓ ఉమాగౌరీ, అల్వాల్ తహాసీల్దారు రాములు, కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ కలెక్టరేట్ ప్రజావాణికి 66 ఫిర్యాదులు

- త్వరితగతిన పరిష్కారానికి చర్యలు
- సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు చేసిన అదనపు కలెక్టర్ హరిప్రియ



**మేడ్చల్ మల్కాజిగిరి, మే19(నినాదం న్యూస్):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి ఇంఛార్జి అదనపు కలెక్టరు హరిప్రియ స్వీకరించారు. మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (66) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఇంఛార్జి అదనపు కలెక్టరు సూచించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి అదనపు కలెక్టరు మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని, కష్టమర్ల ప్రతి కష్టంలోనూ బ్యాంకు వారు తోడు ఉంటూ వారికి వెన్నుదన్నుగా నిలవాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సీఎస్బీ బ్యాంక్ నిర్వాహకులకు సూచించారు. సోమవారం హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ క్రాస్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి సీఎస్బీ బ్యాంక్ ను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎస్బీ బ్యాంకు వారి కొత్త బ్రాంచ్ ను ఇక్కడ ప్రాంభించుకోవడం చాల సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇక్కడి ప్రాంత వాసులకు ఎంతగానో తోడ్పడుతుందని, వినియోగదారుల అభిరుచికి తగ్గట్టు పనిచేసి వారి మన్ననలు పొందాలని సూచించారు. వినియోగదారులు దేవుళ్ళతో సమానమని, వినియోగదారులకు మంచి సేవలు అందించి వారి మన్ననలు పొంది మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి అభివృద్ధి చెందాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, గణేష్ ముదిరాజు తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు దైవభక్తిని చాటుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్



- తెల్లాపూర్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మాణానికి రూ.60 లక్షల భారీ విరాళం
- విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్

**జిన్నారం/ పటాన్ చెరు మే 19 (నినాదం న్యూస్):** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి దేవాలయాల నిర్మాణాల అంశంలో తన దైవభక్తిని చాటుకుంటూనే ఉన్నారు. తాజాగా తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి 60 లక్షల రూపాయల భారీ విరాళం అందించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నిర్మించాలని కోరుతూ స్థానిక విశ్వబ్రాహ్మణులు విజ్ఞప్తి చేయడంతో.. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అప్పటి ప్రభుత్వంతో చర్చించి తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో విలువైన స్థలాన్ని గుడి నిర్మాణానికి కేటాయించడంలో కీలకపాత్ర పోషించారు. అనంతరం దేవాలయ నిర్మాణానికి ఉడతా భక్తిగా 60 లక్షల రూపాయలు సొంత నిధులు అందించడంతోపాటు.. ఆలయ నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించారు. సోమవారం ఆలయంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై.. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులోనూ నియోజకవర్గం వ్యాప్తంగా దేవాలయం నిర్మాణాలకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల నిర్మాణానికి సైతం సంపూర్ణ సహకారం అందిస్తూ మతసామరస్యాన్ని పెంపొందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మల్లారెడ్డి, శ్రీధర్ చారి, పిఏసిఎస్ చైర్మన్ బుచ్చిరెడ్డి, ఇంద్రా రెడ్డి, శ్రీశైలం చారి, గోపాల్ చారి, ప్రకాష్ చారి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకరించాలి

- కొలన్ హన్మంత్‌రెడ్డిని కలిసిన వాసవి ఎంక్లేవ్ కమిటీసభ్యులు



**కుత్బుల్లాపూర్, మే 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వాసవి ఎంక్లేవ్ వార్డ్ నెం . 22 లోని పలు కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ సమస్యల పరిష్కారం కోసం, కాలనీలోని అభివృద్ధి కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో సమస్యల్ని పరిష్కరిస్థానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మెడ శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ భవాని ప్రసాద్, కోశాది కారి రమేష్ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ మల్లేష్, సంశివరావు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## తుర్కపల్లిలో ఆర్‌యూబీ పనులు త్వరలో ప్రారంభం

- రైల్వే సెక్షన్ ఆఫీసర్ రవి ప్రకాష్



**అల్వాల్, మే 19 (నినాదం న్యూస్):** నాలుగున్నర కోట్ల వ్యయంతో కూడిన తుర్కపల్లి ఆర్ యు బి పనులను రెండు రోజులలో ప్రారంభం అయితుందని రైల్వే సెక్షన్ ఆఫీసర్ రవి ప్రకాష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ఉషన్ రెడ్డి , ఇంజనీర్ నరసింహారెడ్డి , జిహెచ్ఎంసి జలమండలి అధికారి సుజయ్ స్థానిక నాయకులతో పర్యవేక్షించారు. అనుకూల పరిస్థితులు సహకరించినచో తొమ్మిది నెలల్లో పూర్తయితుందని ఆయన తెలిపారు. స్థానిక నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, శోభన్ బాబు ,ఢిల్లీ పరమేష్ ,దేవేందర్, జావిద్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం

- లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మే 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన రామగుండం శ్రీనివాస్ కు రూ.44,000/-, యండి. ముజీబ్ కు రూ.38,500/-, రైక శేఖర్ గౌడ్ కు రూ.60,000/-ల చెక్కులు అందజేశారు. అనంతరం పలు సమస్యలతో వచ్చిన నియోజకవర్గం ప్రజలను కలిసి ఆహ్వానాలు,వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి సామాన్యునిడికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన లక్ష్యం అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో మంత్రి దామోదర్ రాజానర్సింహా ప్రత్యేక చొరువతో ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య సదుపాయాలు, సేవలు చాలా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

- కోలన్ హన్మంత్ రెడ్డిని కలిసిన మైనారిటీ నాయకులు



**కుత్బుల్లాపూర్, మే 19 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాజులరామారం 125 డివిజన్ రుడా మేస్త్రి నగర్ నిరుపేద మైనారిటీ నాయకులు కైసర్ నగర్లోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కొరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి విన్నపించారు. అందుకు కొలను హనుమంత రెడ్డి సానుకూలంగా స్పందించి అతి త్వరలో అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మైనారిటీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియ దళిత సేన అధ్యక్షులు అవిజే జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, ఎండి అజమ్, రహీమ్, ఖలీమ్, మైనారిటీ నాయకులు సుల్తాన్ మీర్జా, కయ్యుమ్, రాకేష్, ఆఫీజ్, ముస్తఫా, షాహిన్ బేగమ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలన



**నాచారం, మే 19 ( నినాదం న్యూస్) :** చెర్లపల్లి డివిజన్ సోనియా గాంధీ నగర్ ఫేజ్ 2 (120 మీటర్లు) మరియు నాగార్జున నగర్ రోడ్ నెం.6 (70 మీటర్లు) నుండి తుఫాను నీటి కాలువ ఆర్ సి సి పైప్‌లైన్ 600 ఎం ఎం డయా మొత్తం పొడవు 190 మీటర్ల పనులను పరిశీలించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో దాసరి కనకయ్య ముదిరాజ్ కాలనీ అధ్యక్షుడు, నరేష్ వైస్ ప్రెసిడెంట్ , టి సంపత్ మాజీ అధ్యక్షులు, బి భూమేష్, సాయి, కొండ వెంకటేష్, శ్రీరామ్, రాజు, లక్ష్మి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాలా పూడిత పనులు పర్యవేక్షించిన కార్పొరేటర్



**అల్వాల్, మే 19 (నినాదం న్యూస్):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని సెంటెన్స్ స్కూల్ ఎదురుగా పి వి ఎన్ కాలనీ నుండి సత్య రాఘవేంద్ర కాలనీ వరకు నాలా బకెట్ సేల్టింగ్ పనులను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని డివిజన్లో ఉన్న నాళాలను డీ సెల్టింగ్ చేయిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్ ,వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, నాయకులు బాబు, సత్యనారాయణ, కిషోర్,ఉదయ్ కుమార్,జాలయ్య గౌడ్,వెంకటేశ్, జాయ్, శ్రీనివాస్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**-కరీంనగర్ రూరల్ సిఐ ఏ నిరంజన్ రెడ్డి**



**కరీంనగర్, మే 19(నినాదం న్యూస్):** బుధవారం రోజున శుభం నగ్రాలే, అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, కరీంనగర్ రూరల్ ఆదేశానుసారం, ఏ. నిరంజన్ రెడ్డి, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్, ఎస్ఐ పి. లక్ష్మా రెడ్డి ఇసుక అక్రమ రవాణా చట్టపరమైన చర్యలు అంశంపై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతి ఉన్న రీచ్, క్వారీల నుండి ఇళు ్ళ,ఇతరత్రా నిర్మాణాలకు ఇసుక ను కొనుగోలు చేయాలని సూచించారు. మానేరు పరివాహక ప్రాంతాల నుండి అక్రమంగా తరలించ బడుతున్న ఇసుకను కొనుగోలు చేయవద్దని చెప్పారు. అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేసే వారికి సంబంధించిన వివరాలను గత 10 సంవత్సరాల క్రితం నుండి పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. అనుమతి లేని ప్రాంతాల నుండి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న వారి నుండి కొనుగోలు చేసి ఇల్లు నిర్మిస్తున్న యజమానులు, బిల్డర్లపై కూడా కేసులు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వం కోట్లాది రూపాయలను నష్టపోతున్నదని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా ద్వారా ప్రభుత్వ భూగర్భ జలాలు అడుగంటుతున్నాయని, భవిష్యత్తు తరాలకు తాగునీరు లభించని దుస్థితి ఏర్పడుతుందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడటం సరైనది కాదని సూచించారు. ఇసుక అక్రమ రవాణాకు సంబంధించిన కేసులు నమోదు అయినట్లయితే ట్రాక్టర్లు, టిప్పర్లు లారీల లాంటి వాహనాలు సీజ్ కావడంతో పాటు యజమానులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని చెప్పారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడి సంవత్సరాల తరబడి కేసులపై తిరుగుతూ ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఇబ్బందులు ఎదుర్కొంటారనే విషయాన్ని గుర్తించాలని సూచించారు.

## అమరుల కుటుంబాలకు నివాళులు



**కరీంనగర్, మే 19(నినాదం న్యూస్):** పటేల్ మిత్ర సంఘం బొమ్మకల్ డివిజన్ ఆధ్వర్యంలో పహాల్గంలో ఉగ్రవాదుల చేతిలో అమరులైన కుటుంబాలకు, వీర జవాన్లకు బొమ్మకల్ లో హిందూ వాహిని జెండా వద్ద ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పటేల్ మిత్ర సంఘ సభ్యులు, మాజీ సైనికులు, బొమ్మకల్ డివిజన్ ప్రజలు, యువకులు పాల్గొని పహాల్గంలో అమరులైన జావానులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పటేల్ మిత్ర సంఘం సభ్యులు చింతల కిషన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు గ్రామాల మధ్య చేపల చెరువు పంచాయితీ

**-ఇరు గ్రామస్తుల వాగ్వాదం తోపులాట**
**-పోలీస్ స్టేషన్ కు చేరిన పంచాయతీ**



**జమ్మికుంట, మే 19 (నినాదం న్యూస్):** రెండు గ్రామాల మధ్య ఉన్న చేపల చెరువులో చేపలు పట్టేందుకు ఇరు గ్రామాల మత్స్యకారులు వెళ్లడంతో వాగ్వివాదం జరిగి తోపులాట జరిగిన ఘటన ఇల్లంతకుంట మండలంలో చోటుచేసుకుంది. చేపల చెరువు పంచాయతీ కాస్త పోలీస్ స్టేషన్కు చేరింది. ఇల్లందకుంట మండలం మల్యాల - వాగోడ్డు రామన్నపల్లి గ్రామాల మధ్య ఉన్న చింతల చెరువు విషయం లో రగడ మొదలైంది. వాగు ఓ డ్డు రామన్నపల్లి గ్రామానికి చెందిన 75 ముదిరాజ్ కుటుంబాలకు సంబంధించి కులవృత్తికై ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు, గ్రామపంచాయతీలో పునర్విభజన లో భాగంగా వాగోడ్డు రామన్నపల్లి గ్రామ పంచాయతీగా ఏర్పడడం జరిగింది . ఇరు గ్రామాల మధ్య సంబంధాలు మంచిగా సాగుతున్న తరుణంలో గత సంవత్సరం నుండి మల్యాల చెరువులో వాగోడ్డు రామన్న పల్లె గ్రామానికి చెందిన ముదిరాజులకు ఎలాంటి హక్కు లేదని చింతల చెరువు మల్యాల గ్రామానికి చెందినదని కొంతమంది అనడంతో మత్స్యకారులు సొసైటీ ద్వారా ఫిషరీస్ కార్పొరేషన్ నుండి చేపలు పట్టుకునే హక్కును పొందారు. ఈ ఏడాదిలో రెండుసార్లు చేపలు పట్టగా ఎలాంటి గొడవలు జరగలేదు. సోమవారం ఉదయం చేపలు పడుతుండగా మల్యాల గ్రామ ప్రజలు ఒక్కసారిగా చెరువు వద్దకు చేరుకోగానే ఆందోళన చెందిన మత్స్యకారులు పరుగులు తీసి పోలీసులకు సమాచారం అందించారు. రెండు గ్రామాలకు చెందిన మత్స్యకారులు తమకు హక్కు లేదంటూ ఒకరిపై ఒకరు వాగ్వివాదం చేసుకోవడంతో పాటు తోపులాట జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అక్కడి నుండి గ్రామస్తులను వెళ్లగొట్టి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ కిషోర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## అన్నం పెట్టే రైతులు ప్రమాదాలకు కారణం కావొద్దు

**-రోడ్లపై దాన్యం ఆరబోస్తే కఠిన చర్యలు తీసుకుంటాం..**
**-హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి**



**జమ్మికుంట, మే 19 (నినాదం న్యూస్) :** దేశానికి వెన్నుముక లాంటి రైతు నలుగురికి అన్నం పెట్టాలి తప్ప ప్రాణాలు తీసే పరిస్థితులు తీసుకురావద్దని రైతులు కష్టపడి పండించిన పంటను రోడ్లపై ఆరబెట్టడం ద్వారా ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతున్నాయని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి అన్నారు. హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని రైతులు రోడ్లపై ధాన్యాన్ని ఆరబోసి బాటసారిలకు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆదివారం రాత్రి వీణవంక మండలం వల్లభాపూర్ గ్రామ సమీపంలో రోడ్డుపై ఆరబోసిన మొక్కజొన్న కంకుల కుప్పను ఢీకొన్న ఒక కుటుంబం తీవ్రంగా గాయాలు కాగా వైద్యం కోసం వరంగల్ హాస్పిటల్కు తరలించడం జరిగిందని ఇది కేవలం రైతుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన తెలిపారు. రైతు కష్టం తెలిసిన ఒక వ్యక్తిగా ప్రతి ప్రాణం విలువైనదని నలుగురికి అన్నం పెట్టే రైతన్న నలుగురు ప్రాణాలు తీసే పరిస్థితి చేయకూడదని ఎట్టి పరిస్థితుల్లో రోడ్లపై మరి ధాన్యాన్ని ఆరబోసి ఎదుటి వారికి ఇబ్బందులు కలిగించకుండా జాగ్రత్తలు పడాలని గతంలో చాలాసార్లు పోలీస్ అధికారులు తెలిపినప్పటికీ మార్పు రావడంలేదని ఇప్పటికైనా రైతుల స్పందించి రోడ్లపై దాన్యాన్ని ఆరబెట్టకుండా చర్యలు తీసుకోవాలని లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసిపి హెచ్చరించారు. ప్రమాదాలు జరిగితే ఎవరిని ఉపేక్షించేది లేదని రైతులు సహకారం అందించి అధికారులకు నిలవాలని కోరారు.

## సిఐకి శుభాకాంక్షలు తెలిపిన ఆర్యవైశ్య యువజన సంఘం నాయకులు



**జమ్మికుంట,మే 19 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ రా మకృష్ణ గౌడ్ ని మర్యా దపూర్వకంగా కలువడం జరిగింది. ఈ కార్యక్రమంలో జమ్మి కుంట పట్టణ ఆర్య వైశ్య యువజన సం ఘం. అధ్యక్షులు తంగళ్లపల్లి శ్యామ్ కిషోర్. కోశాధికారి ఎక్కటి సంతోష్. ఉపాధ్యక్షులు పెద్ది సంతోష్. యాద శ్రీధర్. కార్యదర్శి పబ్బతి రాకేష్. మాజేటి వెంకటేష్ కమిటీ మెంబర్స్ కలిసి సన్మానించడం జరిగింది. రానున్న రోజుల్లో ఆర్యవైశ్య యువజన సంఘం సోషల్ ఆక్టివిటీలో సేవభావంతో ముందుంటుందని తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- **భూభారతి సమస్యలు పరిష్కరించాలి**
- **ప్రభుత్వ సొంత భవనాల మార్కింగ్ పూర్తి చేయాలి**
- **కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, మే 19(నినాదం న్యూస్):** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలని, భూభారతి పోర్టల్ లో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాల్లో జిల్లాలో 2027 ఇండ్లు మంజూరు అయ్యాయని, అన్ని ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి నిర్మించేలా చూడాలని అన్నారు. మంజూరైన వారిలో అనర్హులు ఉంటే వారిని తొలగించి ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఆ స్థానాల్లో భర్తీ చేయాలని సూచించారు. ఇండ్లు మంజూరైనా నిర్మాణం వద్దనుకునే వారి స్థానంలో పేదలకు అవకాశం ఇవ్వాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్ల లాగిన్లలో 329 భూభారతి దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, వాటన్నింటినీ తక్షణమే విచారించి పై అధికారుల లాగిన్ కి పంపించాలని ఆదేశించారు. అంగన్వాడీలు, ఉప ఆరోగ్య కేంద్రాలు, వెటర్నటీ దవాఖానాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్వాడి కేంద్రాలను తక్షణమే తరలించాలని పేర్కొన్నారు. పంచాయతీ సొంత భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం చూపాలని తహసీల్దార్లను ఆదేశించారు. స్థల ఎంపిక పూర్తయిన గ్రామాల్లో భవనాల నిర్మాణానికి మార్కింగ్ చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం బ్యాంక్ లింకేజీ ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**ప్రజావాణికి 319 దరఖాస్తులు**

ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చి సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీఓ మహేశ్వర్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి పవన్ కుమార్ తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజావాణికి మొత్తం 319 దరఖాస్తులు రాగా వాటి పరిష్కారానికి అధికారులకు బదిలీ చేశారు.

## టిటిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



**సుల్తానాబాద్, మే 19(నినాదం న్యూస్):** టిటిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండ ల కేంద్రంలోని గ్రంథాలయంలో జరిగిన పుస్తకాల వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వచ్చిన అయన మాట్లాడుతూ, విద్యే వికాసానికి పునాది అని,మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యా ర్థులకు ప్రభుత్వ గ్రంథాలయాలు ఎంతో ఉపయు క్తంగా ఉంటాయి అని అన్నారు.గ్రంథాలయాల అ భివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుంది అని , తా ను చైర్మన్ అయ్యాక జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రంథా లయాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తు న్నాను అని,5 కోట్లతో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయా న్ని అభివృద్ధికి ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. విద్యావంతుడు అయిన టిటిఆర్ మంచి ఆలోచ నతో తమసంస్థద్వారా సుమారుయాభై వేల విలువైనపుస్తకాలనుతమకు అందజేయడం జరిగింద ని అన్నారు.అంతకు ముందు టిటి ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు తానిపర్తితిరుపతి రావుమాట్లాడుతూ, సుల్తానాబాద్ లైబ్రరీ ఎంతో చ రిత్ర కలిగి ఉన్నదని , దేశం లో స్వాతంత్ర్యానికి పూర్వం 1913 లో ఏ ర్పడ్డ అతి పురాతన లైబ్రరీ లో ఒకటని తాను చదువుకునే రోజుల్లో లైబ్రరీకి వెళ్ళేవాడిని అని అ న్నారు.ఈ రోజుల్లో ఫేస్బుక్ కల్చర్ పెరిగి బుక్ క ల్చర్ తగ్గింది అని ఈ దశలో పఠనాసక్తి ని పెంపొం దించాల్సిన అవసరం ఉన్న ది అని,తమ సంస్థ ఇ దివరకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించింది అని ఓ మంచి కార్యక్రమంతో మా కార్యక్రమాలను సుల్తానాబాద్ కేంద్రంగా మొదలు పెట్టాము అని చెప్పారు. త్వరలోనే తమ కార్యాలయాన్ని సుల్తా నాబాద్ లో ఏర్పాటు చేస్తాము అని అన్నారు. ఈ కార్యక్రమంలోటిటిఆర్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కాసర్ల మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆకా రి రాజేశం,సంయుక్త కార్యదర్శి ముంజాల హరికృ ష్ణ గౌడ్,వేముల కిరణ్ గౌడ్, పురం రమణ, లైబ్రరీ ఇన్చార్జ్ దీప,మొగిలి తదితరులుపాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకువస్తాం

- **సిరిసిల్ల నియోజకవర్గంలో టిడిపి కార్యకర్తల సర్వసభ్య సమావేశం విజయవంతం**
- **టిడిపి సిరిసిల్ల నియోజకవర్గ పరిశీలకులు వంచ శ్రీనివాస్ రెడ్డి**



**కరీంనగర్, మే 19(నినాదం న్యూస్):** సిరిసిల్ల నియోజకవర్గంలోని 2024-26 వ సంవత్సర డిజిటల్ సభ్యత్వ కార్డులను హడాక్ కమిటీ కన్వీనర్ వంచ శ్రీనివాస్ రెడ్డి, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఆవునూరి దయాకర్ రావు, వీర్నపల్లి మాజీ అధ్యక్షుడు పెడతన పెల్లి రాములు మండల మాజీ ప్రధాన కార్యదర్శి ఆశయ్య ఆధ్వర్యంలో వీర్నపల్లి మండలం రంగంపేట గ్రామంలో పంపిణీ చేయడం జరిగింది. వీర్నపల్లి మండల కమిటీని ఏకగ్రీవంగా అందరి ఆమోదంతో ఎన్నుకొని జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అనుమతి కోసం పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ సీనియర్ నాయకులు మాలోతి సూర్య నాయక్, ఎల్లారెడ్డిపేట పార్టీ మాజీ అధ్యక్షుడు చేత్కూరి నారాయ ణ గౌడ్, కరీంనగర్ పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి లొంక భాస్కర్ శర్మ,పార్లమెంట్ సీనియర్ నాయకులు కాశిరెడ్డి,తదితర ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యువశక్తికి నైపుణ్య యుక్తి తోడైతే భారత్కు ఉజ్వల భవిత

**-లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి**




**కరీంనగర్, మే 19 (నినాదం న్యూస్):** అత్యధిక యువ జనాభా కలిగిన భారత్లోని యువశక్తికి నైపుణ్య యుక్తి తోడైతే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి సగర్వంగా చేరుతుందని లయన్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున హుజూరాబాద్ సింగాపూర్ ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక ఐదు రాష్ట్రాల జాతీయ అడ్వాన్సుడ్ లీడర్షిప్ శిబిరంలో పాల్గొంటున్న కెడెట్లను ఉద్దేశించి మాట్లాడుతూ, అకడనిక్స్తో పాటు టెక్నికల్ స్కిల్స్, ఆకర్షణీయ వ్యక్తిత్వం ఉన్న యువతకు ఆకాశమే హద్దు అవుతుందని తెలిపారు. ప్రపంచ దేశాలు భారత యువశక్తి వైపు చూస్తున్నాయని, నేటి యువత సన్మార్గంలో ముందుకు సాగితే 2047 నాటికి వికసిత భారత నిర్మాణం సుసాధ్యం అవుతుందని అన్నారు. భారత యువత తమదైన పంథాలో కృషి చేసి లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. సభాధ్యక్షత వహించిన క్యాంపస్ కమాండర్ కల్నల్ ఎ జయంత మాట్లాడుతూ, క్రమశిక్షణ కలిగిన కెడెట్లు రేపటి సమాజానికి భాధ్యత కలిగిన పౌరులుగా మార్గనిర్దేశం చేయాలని సూచించారు. అనంతరం కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డిని కల్నల్ జయంత ఘనంగా జ్ఞాపికతో సన్మానించారు.

## ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేయాలి

**-హుజురాబాద్ ఏసీపీకి పిర్యాదు చేసిన తిప్పారపు సంపత్**



**జమ్మికుంట, మే 19 (నినాదం న్యూస్):** దళిత యువకుడిపై విచక్షణ రహితంగా దాడి చేసి గాయపరిచిన సైదాపూర్ ఎస్సై భార్గవ్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం జరిపించాలని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి కి ఫిర్యాదు చేసిన టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ హుజురాబాద్ ఏ సి పి శ్రీనివాస్ జి ని వివిధ దళిత ప్రతినిధులు సోమవారం హుజురాబాద్ లోని ఆయన కార్యాలయంలో కలిసి మహేందర్ పై దాడి గురించి పూర్తిగా వివరాలు వివరిస్తూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. దేశంలోనే తెలంగాణ పోలీస్ మిగతా రాష్ట్రాల్లో కన్నా నెంబర్ వన్ స్థానంలో నిలుస్తుండగా కొంతమంది పోలీసుల వల్ల పోలీస్ శాఖకు చెడ్డ పేరు వస్తుందని ఆయన అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పోలీసులకు సర్వ అధికారాలు ఇచ్చారని ఆ అధికారాన్ని దుర్వినియోగం చేసుకోకుండా ప్రజలకు సేవ చేసి సద్వినియోగం చేసుకోవాలని తప్పు చేసిన వారిని శిక్షించే అధికారం ఎంత ఉందో ఏ తప్పు చేయని వారిని శిక్షించే అధికారం ఎవరికి లేదని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అమాయకుడైన ఒక దళిత యువకుడిపై సైదాపూర్ ఎస్సై చేసిన గాయం ఆ దళిత కుటుంబాన్ని బాధిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడి పై దాడి చేసిన ఎస్సై భార్గవ్, కానిస్టేబుల్,ఆకాశ రెడ్డి రవికుమార్ లను పూర్తిగా ఉద్యోగంలో నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు రుద్రారపు రామచంద్రం మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి మారపల్లి శ్రీనివాస్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు రేణిగుంట్ల సాగర్, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు తునికి వసంత్ తదితరులు పాల్గొన్నారు

## సిసి కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలి

**-ఒక్క నిఘా నేత్రం వందమంది పోలీసులతో సమానం**
**-నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం**
**-జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్**



**జమ్మికుంట, మే 19 (నినాదం న్యూస్) :** సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు వ్యాపారస్తులు స్వచ్ఛంద సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ, ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని వారు అన్నారు. గతంలో జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన నిఘా నేత్రాలు ప్రస్తుతం సరిగా పనిచేయడం లేదని కొన్ని మాత్రమే పనిచేస్తున్నాయని పూర్తిస్థాయిలో నిఘా నేత్రాలను ఏర్పాటు చేస్తే నేరాల నియంత్రణ అదుపులో ఉంటుందని ఆయన పట్టణ ప్రజలకు తెలిపారు. ఏదైనా సంఘటన జరిగితే సిసి కెమెరాల ద్వారా దర్యాప్తు వేగవంతంగా చేయవచ్చని దాని ద్వారా బాధితులకు న్యాయం తొందరగా అందుతుందని వారు పేర్కొన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు స్థానిక నేతలు మీడియా మిత్రులు సామాజిక కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించి పార్టీ అవశ్యకత గురించి వివరించాలని ఆయన మీడియా ద్వారా కోరారు. పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు హాస్పిటల్స్ వ్యాపారస్తులు వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించి నిఘా నేతల ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని వారు సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ అందరి బాధ్యత అని దానిని ఎవరు విస్మరించిన సహించేది లేదని చట్టం తన పని తాను చేసుకుపోతుందని ఆయన హెచ్చరించారు. ప్రజల సంక్షేమమే పోలీసుల లక్ష్యమని వారి విధులను ఎవరు ఆటంకపరిచిన కేసులు నమోదు చేస్తామని ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటే మంచితనానికి మాత్రమే అని కాదని చట్ట వ్యతిరేక పనులు చేస్తే నిజమైన పోలీసులను చూస్తారని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల విషయంలో యువత జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా క్రయవిక్రయాలు చేస్తే తాట తీస్తామని ఆయన హెచ్చరించారు. పైరవీ ల పేరుతో ప్రజలను మోసం చేస్తే నిర్దాక్షిణ్యంగా కేసులను నమోదు చేసి జైలుకు పంపిస్తానని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై శేఖర్ రెడ్డి ఉన్నారు

## మున్నూరు కాపుల ఐక్యతే ఆయుధం

**-కొండ దేవయ్య, చల్లా హరిశంకర్**



**కరీంనగర్, మే 19(నినాదం న్యూస్):** మున్నూరు కాపుల సామాజిక, ఆర్థిక, రాజకీయ హక్కుల సాధన కోసం ఐక్య తే మౌలిక ఆయుధమని రాష్ట్ర ము న్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ పటేల్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని నక్షత్ర హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటేల్ గెజిట్ సాధన లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపులందరూ యుద్ధంల పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో మున్నూరు కాపు సంఘం ఎన్నికలు పూర్తిగా ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించ నున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఒకే రోజు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. ఇప్పటికే గ్రామ స్థాయి నుంచి మండల స్థాయిలో అధ్యక్షులు, కార్యదర్శులను ఓటర్లుగా గుర్తించామని, నామినేషన్ ప్రక్రియ త్వరలో బ్యాలెట్ ప్రక్రియ ప్రారంభమవుతుందని వివరించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఆరుగురు సభ్యులతో కూడిన ఎన్నికల కమిటీని నియమించామని పేర్కొన్నారు. రావు, రెడ్డి అనే పదాలు మున్నూరు కాపుల పేర్లకు చేరి ఉండటంవల్ల జనగణనలో సంఖ్య తక్కువగా నమోదు కావడమన్నది తీవ్రమైన అన్యాయమని, ఇది హక్కుల సాధనకు అడ్డంకిగా మారుతోందని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లాంటి ప్రజాప్రతినిధులు చొరవ చూపి కేంద్రాన్ని ఒప్పించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పటేల్ గెజిట్తో పాటు జిల్లా కేంద్రాల్లో సంఘ భవనాల కోసం రెండు ఎకరాల స్థలాలు, విద్యార్థుల కోసం వసతి గృహాల ఏర్పాటు, కార్పొరేషన్ స్థాయిలో ప్రాతినిధ్యం వంటి పలు డిమాండ్లను ప్రభుత్వం ఎదుట ఉంచినట్టు తెలిపారు. జనాభా నిష్పత్తికి అనుగుణంగా మున్నూరు కాపులకు ప్రభుత్వం అన్ని హక్కులు కల్పించాలని స్పష్టంచేశారు. మున్నూరు కాపులు ఒకే కులం, ఒకే సంఘంగా ఐక్యతతో ఉంటేనే తమ సామూహిక శక్తిని ప్రభుత్వాలు గుర్తిస్తాయని కొండ దేవయ్య అన్నారు. ఈ సమావేశంలో టీఎంకేజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తలక్ష్మణ్ పటేల్, రాష్ట్ర లీగల్ కన్వీనర్ ఒంటెల రత్నాకర్ పటేల్, జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల రవీందర్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సత్తినేని శ్రీనివాస్ పటేల్, ప్రతినిధులు మారం రత్నాకర్, సుగుణాకర్ పటేల్, ఆదిమల్లేశం పటేల్, బొల్లం లింగమూర్తి పటేల్, ముప్పిడి సునీల్ పటేల్, తోట కోటేశ్ పటేల్, ఆకుల రాజయ్య పటేల్, వేల్పుల శ్రీనివాస్ పటేల్, సూదుల వెంకటరమణ పటేల్, మధు పటేల్ , మంద శ్రీనివాస్ పటేల్, శ్రీనివాస్ పటేల్ జక్కుల సుమ పటేల్, మారుతి పటేల్, ఆవుల శ్రీనివాస్ పటేల్, ప్రశాంత్ పటేల్, గంప వెంకన్న పటేల్, మడ్లపల్లి శ్రీనివాస్ పటేల్ పాల్గొన్నారు.

## వేసవిలో పైనాపిల్

# తినొచ్చా?

రోజువారీ ఆహారంలో పండ్లను చేర్చుకోవడం చాలా ముఖ్యం. ముఖ్యంగా వేసవిలో చాలా మంది పండ్ల రసం తయారు చేసుకుని తాగుతుంటారు. కానీ ఈ సీజన్‌లో పైనాపిల్ జ్యూస్ తయారు చేసి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదా? కాదా? అని చాలా మంది ఆలోచిస్తుంటారు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం పైనాపిల్ మంచిదనే అంటున్నారు. ఇందులో విటమిన్ సి, విటమిన్ బి6, మాంగనీస్, పొటాషియం, ఫోలేట్, ఫైబర్ వంటి ఇతర పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ఆరోగ్యంపై సానుకూల ప్రభావాలు ఉంటాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.





**పైనాపిల్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..**

గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది
పైనాపిల్‌ను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది తీవ్రమైన, ప్రాణాంతక గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

జీర్ణ సమస్యలను తొలగిస్తుంది
పైనాపిల్‌లో ఎంజైమ్‌లు పుష్కలంగా ఉంటాయి. ఇవి జీవక్రియను మెరుగుపరుస్తాయి. దీని వినియోగం ఆకలిని తగ్గిస్తుంది. అజీర్ణంతో సహా అనేక కడుపు సంబంధిత సమస్యలను తొలగిస్తుంది.

కంటి చూపును మెరుగుపరుస్తుంది
ఈ రోజుల్లో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను అధికంగా ఉపయోగించే వారి సంఖ్య చాలా ఎక్కువ. దీని వాడకం వల్ల కంటి సమస్యలు కూడా వస్తున్నాయి. అందువల్ల కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పైనాపిల్ తినడం మంచిది. ఇందులో విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడతాయి.

ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది
పైనాపిల్‌లో మాంగనీస్ పుష్కలంగా ఉంటుంది. ఇది ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. అందువల్ల ఈ పండు తినడం వల్ల ఎముకలు బలపడతాయి.

రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది
ఈ పండు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. దీని వినియోగం ఆరోగ్య సమస్యలను నివారిస్తుంది. మంచి ఆరోగ్యాన్ని నిర్ధారిస్తుంది.


చర్మం -జుట్టు ఆరోగ్యానికి సహాయపడుతుంది
పైనాపిల్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది చర్మం, జుట్టు ఆరోగ్యానికి చాలా ముఖ్యమైనది. ఈ పండు తినడం వల్ల చర్మం కాంతివంతంగా ఉంటుంది. జుట్టు ఒత్తుగా, సిల్కీగా పెరుగుతుంది.

## వారానికి ఒకసారైనా

# ఐస్ బాత్ ట్రై చేయండి.. !

### ప్రయోజనాలు తెలిస్తే ఇక అసలు వదలరు..

చల్లటి నీటిలో స్నానం చేయడం కాస్త పిచ్చితనంగా అనిపించవచ్చు, కానీ ఐస్ బాత్ లేదా చల్లని స్నానాలు మీ శరీరానికి, మనస్సుకు అద్భుతాలు చేస్తాయి. వారానికి ఒకసారి ప్రయత్నించవచ్చునని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



ఎనర్జీ లెవల్స్ పెంచుతుంది. ఐస్ బాత్ వల్ల మీ శరీరం ఉత్తేజితమవుతుంది. రక్తం ఉరకలెత్తుతుంది. సహజమైన శక్తిని అందిస్తుంది. తాజాగా ఉన్న ఫీలింగ్ అందిస్తుంది. ముఖ్యంగా ఉదయం పూట చేస్తే రోజంతా ఎనర్జిటిక్‌గా ఉంటారు.

ఐస్ బాత్ వాస్తవానికి మీరు బాగా నిద్రపోవడానికి సహాయపడుతుంది. ఇది మీ నాడీ వ్యవస్థను శాంతపరుస్తుంది, మీ శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. రాత్రిపూట సులువుగా, హాయిగా నిద్రపోతారు. మీరు వ్యాయామం చేస్తుంటే లేదా కండరాలు నొప్పిగా అనిపిస్తే ఐస్ బాత్ సహాయపడుతుంది. చల్లటి నీరు మంటను తగ్గిస్తుంది, మీ కండరాలు వేగంగా కోలుకోవడానికి, నొప్పి తగ్గించడంలో సాయపడుతుంది.

ఐస్ బాత్ వల్ల మీ రక్త నాళాలు బిగుతుగా మారి తర్వాత వదులవుతాయి. దీనివల్ల రక్త ప్రసరణ మెరగవుతుంది. కాలక్రమేణా ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

రక్తపోటును నియంత్రిస్తుంది. మీ మూడ్‌కు ఐస్ బాత్ బూస్ట్‌లా పనిచేస్తుంది. ఐస్ బాత్ మరీ చల్లగా అనిపించవచ్చు. కానీ ఇది మీకు మంచి అనుభూతిని కలిగిస్తుంది. మీ మెదడులో ఎండార్ఫిన్లు వంటి ఫీల్-గుడ్ రసాయనాల విడుదలను ప్రేరేపిస్తాయి, ఇవి ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడతాయి.

బరువు తగ్గడానికి కూడా ఐస్ బాత్ అద్భుతంగా పనిచేస్తుంది. మీ శరీరం చల్లగా ఉన్నప్పుడు, వెచ్చగా ఉంచటానికి ఇది ఎక్కువ శక్తిని బర్న్ చేస్తుంది. ఇది మీ జీవక్రియను పెంచడానికి, కాలక్రమేణా బరువు తగ్గించే లక్ష్యాలకు చేరువ కావడానికి సాయం చేస్తుంది. ఐస్ బాత్ మీ రోగనిరోధక ప్రతిస్పందనను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనివల్ల మీరు అనారోగ్యానికి గురయ్యే అవకాశం తక్కువ. ఇది మీ శరీరానికి కొంచెం 'షాక్' ఇస్తుంది. ఇది వైరస్, బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా బలమైన రోగనిరోధక శక్తిని నిర్మించడంలో సహాయపడుతుంది.

## బెండకాయ నీటిలో


# ఇది కలిపితే !

సహజ సిద్ధమైన ఆహార పదార్థాలకు మన ఆరోగ్యాన్ని మెరుగుపరిచే శక్తి ఉంటుంది. అలాంటి వాటిలో బెండకాయ పసుపు ప్రముఖమైనవి. ఈ రెండింటినీ కలిపి తీసుకుంటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలోనూ, కొరియన్ల తరహా మెరిసే చర్మాన్ని పొందడంలోనూ ఇది అద్భుతంగా పనిచేస్తుందంటున్నారు. అవేంటో తెలుసుకుందాం


అవని



**1. రక్తంలో చక్కెర నియంత్రణ:**



బెండకాయలో ఉండే ప్రత్యేకమైన ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను క్రమబద్ధీకరించడానికి సహాయపడుతుంది. పసుపులో ఉండే కర్కుమిన్ కూడా ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. ఈ కలయిక డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో మేలు చేస్తుంది.





### తయారీ విధానం:

బెండకాయలను శుభ్రంగా కడిగి చిన్న ముక్కలుగా కట్ చేయాలి. ఒక గ్లాసు నీటిలో ఈ ముక్కలను వేసి రాత్రంతా నానబెట్టాలి. ఉదయం ఆ నీటిని వడగట్టి, చిటికెడు పసుపు కలిపి ఖాళీ కడుపుతో తాగాలి. ఈ సహజమైన పానీయం మీ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కాబట్టి, మీ దినచర్యలో దీన్ని భాగం చేసుకుంటే ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపొచ్చు.

**2. మెరిసే చర్మం కోసం:**



పసుపు ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది చర్మంలోని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. బెండకాయ నీరు చర్మాన్ని తేమగా ఉంచడానికి సహాయపడుతుంది. ఈ రెండూ కలిసి చర్మానికి సహజమైన మెరుపును అందిస్తాయి. కొరియన్ల తరహా "గ్లాస్ స్కిన్" కోసం ఇది ఒక సహజమైన చిట్కాగా పరిగణించబడుతోంది.

**3. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:**

బెండకాయలో ఉండే అధిక ఫైబర్ కంటెంట్ జీర్ణక్రియను సాఫీగా జరిగేలా చేస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది. పసుపు జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచడానికి సహాయపడుతుంది.

**4. రోగనిరోధక శక్తిని పెంచుతుంది:**

పసుపులో ఉండే కర్కుమిన్ శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ మరియు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది శరీరం యొక్క రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడుతుంది మరియు ఇన్ఫెక్షన్ల నుండి రక్షిస్తుంది.

**5. బరువు తగ్గడానికి సహాయపడుతుంది:**

బెండకాయ నీరు తక్కువ కేలరీలు కలిగి ఉండటమే కాకుండా, కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. పసుపు శరీరంలోని కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారికి ఇది ఒక మంచి పానీయం.

## నినాదం మార్కెట్ NINADAM MARKET

## యూకే కుబేరుల జాబితాలో

# హిందుజా హవా..

### నాలుగోసారీ భారత సంతతిదే అగ్రస్థానం



110 ఏళ్ల క్రితం ప్రారంభమైన హిందుజా గ్రూప్ ప్రస్తుతం 38 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ముఖ్యంగా రవాణా, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, డిజిటల్ టెక్నాలజీ, మీడియా, ప్రాజెక్ట్ డెవలప్‌మెంట్, లూబ్రికెంట్స్, స్పెషాలిటీ కెమికల్స్, ఎనర్జీ, రియల్ ఎస్టేట్, ట్రేడింగ్ వైద్య రంగాల్లో భారీ పెట్టుబడులు పెట్టింది.

'సండే టైమ్స్' ప్రచురించే ఈ ప్రతిష్ఠాత్మక జాబితా బ్రిటన్‌లో నివసిస్తున్న 350 అత్యంత ధనవంతులు వారి కుటుంబాల ఆస్తులను లెక్కిస్తుంది. భూమి, ఆస్తులు, ప్రభుత్వ రంగ కంపెనీల షేర్లు, ఇతరత్రా లెక్కించదగిన సంపద ఆధారంగా ఈ ర్యాంకింగ్‌ను నిర్ణయిస్తారు. "హిందుజా కుటుంబం బ్రిటన్ కుబేరుల జాబితాలో తమ ఆధిపత్యాన్ని కొనసాగిస్తోంది. వారి వ్యాపార సామ్రాజ్యం పరిమాణంలోనే కాకుండా, పరిధిలోనూ విస్తరిస్తోంది" అని 'టైమ్స్' పేర్కొంది.

గత ఏడాది కాలంలో హిందుజా గ్రూప్ భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల రంగంపై మరింత దృష్టి సారించింది. దేశంలో స్థిరమైన రవాణాకు ప్రోత్సాహం లభిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎలక్ట్రిక్ వాహనాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి గణనీయమైన నిధులను కేటాయించింది. ఇది ఆటోమొబైల్ రంగంలో వారి సంస్థ తీసుకుంటున్న 'గ్రీన్' మార్పును సూచిస్తోంది.

"మా ఆవిష్కరణల ఆధారిత వృద్ధి లక్ష్యానికి అనుగుణంగా, భవిష్యత్తు రవాణా స్థిరమైన సాంకేతికతల్లో పెట్టుబడులు పెడుతున్నాం" అని లండన్‌లో జరిగిన ఒక పరిశ్రమ సదస్సులో గ్రూప్ ప్రతినిధి తెలిపారు. అంతేకాకుండా, అశోక్ లేలాండ్ ఛైర్మన్ ధీరజ్ హిందుజా 'ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్'తో మాట్లాడుతూ, 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో హిందుజా లేలాండ్ ఫైనాన్స్‌ను స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ చేయాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఇది వారి దీర్ఘకాలిక ఆర్థిక వ్యూహాన్ని తెలియజేస్తోంది.

హిందుజా ఫౌండేషన్ విద్య, వైద్యం, నీటి సంరక్షణ స్థిరమైన గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, వారి దాతృత్వ నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సంస్థ యూకే భారతదేశంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతోంది. అందరినీ కలుపుకొని అభివృద్ధి సాధించాలనే వారి సిద్ధాంతాన్ని ఈ దాతృత్వ కార్యక్రమాలు ప్రతిబింబిస్తున్నాయి. ఈ సూత్రాన్ని గ్రూప్ వ్యవస్థాపకులు పరమానంద్ దీప్‌చంద్ హిందుజా నెలకొల్పారని చెబుతారు.

ఈ ఏడాది కుబేరుల జాబితాలో ఇతర ప్రముఖులు వీరు: డేవిడ్ సైమన్ రూబెన్ %ఉ% కుటుంబం (26.873 బిలియన్లు), సర్ లియోనార్డ్ బ్లవాట్నిక్ (25.725 బిలియన్లు), సర్ జేమ్స్ డైసన్ %ఉ% కుటుంబం (20.8 బిలియన్లు), ఇడాన్ ఓఫర్ (20.121 బిలియన్లు), వెస్టన్ కుటుంబం (17.746 బిలియన్లు), సర్ జిమ్ రాట్‌క్లిఫ్ (17.046 బిలియన్లు), లక్ష్మీ మిట్టల్ %ఉ% కుటుంబం (15.444 బిలియన్లు).

ముఖ్యంగా యూరప్ దక్షిణాసియాలో ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న ఈ సమయంలో, హిందుజా గ్రూప్ యొక్క స్థిరత్వం, వివిధ రంగాల్లో వ్యాపారాలు సామాజిక బాధ్యత పట్ల వారి నిబద్ధత వారిని అగ్రస్థానంలో నిలిపాయి. భౌగోళిక రాజకీయ ఆర్థిక పరిస్థితులు మారుతున్నప్పటికీ, వారి వ్యూహాత్మక నిర్ణయాలు దీర్ఘకాలిక పెట్టుబడులు రాబోయే సంవత్సరాల్లో కూడా వారి స్థానాన్ని సుస్థిరం చేసేలా కనిపిస్తున్నాయి.

## స్వల్పంగా తగ్గిన బంగారం, వెండి ధరలు..

**హైదరాబాద్‌లో ఎంతంటే..**



బంగారం, వెండి ధరల్లో ప్రతి రోజు హెచ్చు తగ్గులు చోటు చేసుకుంటాయి. ఇటీవల లక్ష రూపాయలు దాటిన గోల్డ్ ధర.. ప్రస్తుతం దిగి వచ్చింది. మీరు బంగారం కొనాలని చూస్తే మే 19వ తేదీన బంగారం ధరల గురించి తెలుసుకోండి.సోమవారం బంగారం, వెండి ధరల్లో పెద్దగా మార్పు లేదు. స్వల్పంగా తగ్గుముఖం పట్టింది. తాజాగా దేశీయంగా 22 క్యారెట్ల తులం గోల్డ్ ధర 87,190 రూపాయలు ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 95,120 రూపాయల వద్ద కొనసాగుతుంది. అలాగే వెండి ధర విషయానికొస్తే 96,900 రూపాయల వద్ద కొనసాగుతోంది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ87,190 ఉండగా, 24 క్యారెట్ల తులం ధర రూ.95,120 వద్ద ఉంది. ఇక ఢిల్లీ ధర విషయానికొస్తే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.87,340 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.95,270 ఉంది. ఇక ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ. 87,190 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.95,120 ఉంది.

# ఎఫ్‌డీ ఆశలకు బ్రేక్.. రెండోసారి కోత పెట్టిన ఎస్‌బీఐ

దేశంలో ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకైన SBI తన కస్టమర్లకు షాకింగ్ న్యూస్ చెప్పింది. ఈ క్రమంలో బ్యాంక్ ఇటీవల ఫిక్స్‌డ్ డిపాజిట్ల (FD)పై వడ్డీ రేట్లను తగ్గించింది. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.



ఎఫ్‌డీ ఆశలకు బ్రేక్.. రెండోసారి కోత పెట్టిన ఎస్‌బీఐ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తన కస్టమర్లకు మరోసారి షాక్ ఇచ్చింది. బ్యాంక్ ఇటీవల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను తగ్గించింది. ఇది కస్టమర్లకు ఆందోళన కలిగించే అంశంగా మారింది. ఈ క్రమంలో SBI అన్ని కాలపరిమితి గల FD రేట్లను 20 బేసిస్ పాయింట్లు (bps) తగ్గించింది. ఈ నిర్ణయం సామాన్య ప్రజలతో పాటు సీనియర్ సిటిజన్ల డిపాజిట్లపై కూడా ప్రభావం చూపిస్తుంది. SBI వెబ్‌సైట్ ప్రకారం ఈ వడ్డీ రేట్ల కోత చివరిసారిగా ఏప్రిల్ 15, 2025న జరిగింది. అంటే, కేవలం ఒక నెల వ్యవధిలోనే బ్యాంక్ మరోసారి వడ్డీ రేట్లను తగ్గించడం విశేషం.

తగ్గింపు కారణంగా..

ఈ వడ్డీ రేట్ల తగ్గింపుతో SBI FDలో పెట్టుబడులు పెట్టే కస్టమర్లు ఇప్పుడు తక్కువ వడ్డీని పొందనున్నారు. ఉదాహరణకు, 1 నుంచి 2 సంవత్సరాల కాలపరిమితి గల FDలపై వడ్డీ రేట్లు 6.75% నుంచి 6.55%కి తగ్గాయి. అలాగే, 2 నుంచి 3 సంవత్సరాల FDలపై వడ్డీ రేట్లు 6.75% నుంచి 6.55%కి తగ్గించారు. సీనియర్ సిటిజన్లకు అందించే ప్రత్యేక రేట్లు కూడా ఈ కోతకు గురైంది. ఇది వీరి ఆర్థిక భద్రతను ప్రభావితం చేస్తుంది. ఈ వడ్డీ రేట్ల తగ్గింపు కారణంగా SBI కస్టమర్లు ఇతర బ్యాంకుల FDలపై ఫోకస్ చేసే అవకాశం ఉంది. ఎందుకంటే కొన్ని ప్రైవేట్ బ్యాంకులు ఇంకా మంచి వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. ఈ పరిస్థితి, బ్యాంకింగ్ రంగంలో పోటీని మరింత పెంచుతుంది.

## శిథిలావస్థలో ఇల్లు మున్సిపల్ టాక్స్ బిల్లులు



**పెద్దపల్లి మే 19(నినాదం):**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా లో గల7 వార్డులోని విద్యా నగర్‌లో మున్సిపల్ అధికారుల వసూళ్లకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని 7 వ వార్డులో గత కొన్ని ఏళ్లుగా శిథిలవస్తులో ఉన్న ఖాళీ స్థలానికి మున్సిపల్ అధికారులు ఇంటి పన్ను వసూలు చేసి ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూరుస్తున్న విషయం తెలుగులోకి వచ్చింది. ఇంటి నిర్మాణం జరుగకున్నప్పటికీ మున్సిపల్ అధికారులు పన్ను వసూలు చేసినట్లుగా రిసిప్టలను ఇస్తున్నారని, బాధితుడు బొంకూరి సుభాష్ ఆవేదన వ్యక్తం చేశారు. 1999 సంవత్సరంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డి.పి.ఓ, ఇచ్చిన స్టే ఆర్డర్ ప్రకారంగా ఆపివేసిన నిర్మాణం నిర్మాణ దశలో శిథిలావస్థలో ఉన్నప్పటికీ గర్రెపల్లి విశ్వనాథం అను వ్యక్తి మున్సిపల్ అధికారులతో కుమ్మక్కై పన్ను వసూలు రసీదులను తీసుకొని కోర్టులో ఉన్న కేసును తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వాన్ని, కోర్టును మోసం చేస్తున్నారని బాధితుడు సుభాష్ సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ ను ఆశ్రయించినట్లుగా తెలిపారు. పట్టణంలోని విద్యానగర్ 7వ వార్డులోని విద్యానగర్ లో 693 సర్వే నంబర్ లో ఉన్న భూమిలో సమస్య పరిష్కారం అయ్యేవరకు ఎలాంటి నిర్మాణం చేపట్టరాదని పెద్దపల్లి ఈ.వో. కు స్టే ఆర్డర్ కాపీని పంపించినప్పటికీ మున్సిపల్ శాఖ నుంచి పన్ను వసూలు చేసినట్టుగా రసీదులు ఇవ్వడం మున్సిపల్ శాఖ పనితీరు తెలుపుతుంది. కాబట్టి సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని విషయంలో జ చేసుకుని నాకు న్యాయం చేయగలరని బాధితుడు బొంకూరి సుభాష్ ఫిర్యాదు చేశాడు.

## అభివృద్ధి పనులలో వేగం పెంచాలి

**-దీపక్ తివారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 19(నినాదం న్యూస్):**
మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులలో వేగం పెంచి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లాలోని కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనుల పురోగతిని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులు సజావుగా నిర్వహించాలన్నారు. మురుగు కాలువల వ్యవస్థలో మెరుగుపరచడం ద్వారా మున్సిపల్ పరిధిలో మురుగు నీటి సమస్యను పరిష్కరించవచ్చన్నారు. మున్సిపాలిటీలోని వార్డులలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతి వార్డులోని ప్రతి ఇంటి నుండి నిత్యం తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలన్నారు.

## చెన్నూరు కాంగ్రెస్ పార్టీలో ముసలం

**- భగ్గుమన్న కాంగ్రెస్ వర్గ పోరు**



**చెన్నూర్ మే 19 (నినాదం న్యూస్):**
చెన్నూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు ఒక్కసారిగా భగ్గు మన్నాయి. చెన్నూరు నియోజకవర్గానికి సంబంధించి మండల, బ్లాక్, డివిజనల్, అలాగే గ్రామాల అధ్యక్షుల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ రసభాసగా మారింది. దీంతో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల అబ్జర్వర్లుగా రాష్ట్ర ఆయిల్ ఫెర్టిలైజర్స్ చైర్మన్ రాఘవరెడ్డి, టిపిసిసి సెక్రెటరీ రాంభూపాల్ కార్యక్రమంలో పాల్గొన్నారు కార్యక్రమం ముగిసిన అనంతరం కాంగ్రెస్ పార్టీలో వర్గ పోరు ఒక్క సారిగా భగ్గుమంది పాత వర్గం కొత్త వర్గం అంటూ ఒక వర్గం మరో వర్గం పై తిట్లతో దాడులకు యత్నించారు ఎన్నికల అబ్జర్వర్ల ముందే ఒకరినట్టుకోరు తిట్టుకుంటూ, దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు. గత కొంతకాలంగా అంతర్గతంగా తలెత్తుతున్న వర్గ పోరు ఒకసారి బయటపడింది, దీంతో అక్కడున్న ఎన్నికల అబ్జర్వర్లు, అలాగే చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఉలిక్కిపడ్డారు. గత కొన్ని సంవత్సరాలుగా పార్టీని ముందుకు నడిపిస్తూ పార్టీకి కష్టపడి పని చేసిన వారిని కాదని కొత్తగా వచ్చిన వారికి అవకాశం ఇవ్వడం పై వర్గ పోరు తలెత్తింది గొడవకు యత్నించిన ఇరు వర్గాలను పోలీసులు శాంతింపజేసే ప్రయత్నం చేయగా, గొడవ సర్దుమనగా లేదు అక్కడికి వచ్చిన ఎన్నికల అబ్జర్వర్లు కాంగ్రెస్ పార్టీలో గొడవలకు, వర్గ పోరులకు తావు లేదని, అందరం కలిసికట్టుగా ఉంటేనే ఏదైనా సాధించవచ్చు అని వారికి వివరించారు....

## నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం

**-కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, మే 19 (నినాదం న్యూస్):**
నిషేధిత విత్తనాల రవాణా, విక్రయం, వినియోగాన్ని అరికట్టే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, డి.సి.పి. ఎ. భాస్కర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కల్పన లతో కలిసి మండల తహశిల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, పోలీసు శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో బి.టి. పత్తి విత్తనాలతో పాటు బోల్ గార్డ్ 1, 2 రకాలను చట్టబద్దంగా ఉపయోగించడం జరుగుతుందని, బోల్ గార్డ్ 3 రకాన్ని నిషేధించడం జరిగిందని, వీటిని ఉపయోగించడం చట్ట రీత్యా నేరమని తెలిపారు. ఈ విత్తనంలో మానవులకు ఆరోగ్య సమస్యలు (క్యాన్సర్) ఉత్పన్నం కావడంతే కాకుండా ప్రకృతి కాలుష్యం జరుగుతుందని, వృక్షజాలంపై ప్రభావం పడి భూసారం క్షీణించి దుష్ప్రభావాలు కలుగుతాయని తెలిపారు. విత్తన చట్టం / పర్యావరణ చట్టం 1955 సెక్షన్ 3 ప్రకారం ఈ రకమైన విత్తనాలను నిషేధించడం జరిగిందని, రైతులు నకిలీ, పర్యావరణానికి, మానవాళికి హాని కలిగించే విత్తనాలు, ఎరువులను వినియోగించకుండా మండలస్థాయి వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో సాగుకు అవసరమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి షాపులో స్టాక్ నిల్వలు, ధరలతో కూడిన పట్టిక ప్రదర్శించాలని తెలిపారు. అదే విధంగా నకిలీ విత్తనాల విక్రయాలు నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, విక్రయదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువులు షాపులకు సరఫరా చేసే ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రైతులు సాగు చేస్తున్న విస్తీర్ణానికి అనుగుణంగా విత్తనాలు, ఎరువుల పంపిణీ జరిగేలా చూడాలని తెలిపారు. విత్తనాలు, క్రిమి సంహారక మందులు విక్రయించినప్పుడు కొనుగోలు చేసిన వారి వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని, కొనుగోలు చేసిన వారికి రశీదు జారీ చేయాలని, షాపులలో ఉన్న నిల్వల వివరాలు ఎప్పటికప్పుడు ప్రదర్శించాలని తెలిపారు. నకిలీ, నిషేధిత విత్తనాలు, పి.డి.ఎస్. రైస్, నిషేధిత క్రిమిసంహారక మందులు తరలించే వాహనాలను సీజ్ చేయడంతో పాటు వాహన యజమాని, డ్రైవర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి తనిఖీలు చేపట్టడం జరుగుతుందని, రైతులకు అవగాహన కల్పించే విధంగా ర్యాలీలు, ప్రదర్శనల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# శ్రీధర్ బాబు పై ఆరోపణలు అర్ధరాహిత్యం

- **మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ శ్రేణుల ఖండన**




మంథని టౌన్ మే 19 (నినాదం న్యూస్) మంథని నియోజవర్గ అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పై మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ చేసిన ఆరోపణలు అర్ధరాహిత్యమని ఆయన వ్యాఖ్యలను కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండించారు. సోమవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంథని మండల కాంగ్రెస్ నాయకులు ఎరుకల ప్రవీణ్, కుదుదుల వెంకన్న, మంథని సురేష్ లు మాట్లాడుతూ12 సంవత్సరాలకు ఒకసారి జరిగే సరస్వతి పుష్కరాలకు అనేక నిధులు కేటాయించి అంగరంగ వైభవంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంటే చూసి ఓర్వలేక ప్రభుత్వంపై, రాష్ట్ర మంత్రి అయిన శ్రీధర్ బాబు పై దుష్ప్రచారం చేయడం సరికాదు అని హెచ్చరించారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ ను సరస్వతి పుష్కరాల్లో ప్రోటోకాల్ పాటించలేదని ఫోటో ప్రభుత్వం ఫ్లెక్సీలో వేయలేదని దుష్ప్రచారం చేయడం సరికాదని ప్రభుత్వం వారి ఫోటోను వేయడం జరిగింది. కావాలంటే వాటిని మీకు పంపిస్తామని ఇతవు పలికారు. గడ్డం వంశీకృష్ణ ఎంపీగా గెలిపించడం కోసం 45 డిగ్రీల ఎండలో సైతం ప్రతి ఊరు, వాడ తిరుగుతూ ఓటు వేయాలని ప్రాధేయపడుతూ శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు శ్రీను బాబు నాయకత్వంలో ఈ మంథని నియోజకవర్గం నుండి యాబై మూడు వేల మెజారిటీని ఇచ్చి, రెండు లక్షల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిపించిన విషయాన్ని గుర్తు చేశారు. ఆనాడు గడ్డం వంశీకృష్ణ ఓటమి కోసం ప్రయత్నం చేసింది మీరు కాదా? బిఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోయిన పరవాలేదు కానీ బీజేపీ అభ్యర్థికి ఓట్లు వేయించిన దౌర్భగ్యులు మీరు మాపార్టీ పైన ,మా నాయకుని పైన విమర్శలు చేయడం సిగ్గుచేటు అని ఎద్దేవా చేశారు. మీ నాయకుడు కెసిఆర్ ముఖ్యమంత్రి హొదాలో ఉండి మంత్రిగా ఉన్న కొప్పుల ఈశ్వర్ ను విలేకరుల సమావేశంలో ముందు వరుసలో కూర్చుంటే పక్కకు దొబ్బి అవమానించినప్పుడు ఆరోజు మీరు ఎందుకు స్పందించలేదు అన్నారు. అట్లాగే ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యను బర్తరఫ్ చేసినప్పుడు మీ నోరు ఎక్కడికి పోయింది. ఇవాళ ధనికుడైన వంశీకృష్ణ ఎంగిలి మెతుకులకు ఆశపడి మొసలి కన్నీరు కారుస్తున్నారన దంలోసందేహం ఏమాత్రం లేదు అని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో నిరుపేద దళిత కుటుంబాలకు అన్యాయం జరిగితే ప్రశ్నించిన వారి పైన ఉక్కు పాదం మోపి అణచివేసిన నువ్వు ఒక దనికుని కోసం ఢిల్లీ వెళ్లి ధర్నా చేస్తా అని చెప్తావున్నావ్ ప్రజలంతా గమనిస్తూ ఉన్నారు. పేద దళితులు, ,బహుజనులు,బీసీలంతా నీకు తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామన్నారు.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, నాగుల రాజయ్య, ఎరుకల సురేష్, మేడి శీను, ఎరుకల మోహన్ సాయి, ముత్యాల చందు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదరణ పొందుతున్న ఖేలో ఇండియా ఖో ఖో క్రీడలు

- **ఖే లో ఇండియా కోచ్ గెల్లు మధుకర్...**
- **జాతీయ,రాష్ట్రస్థాయి ఖో క్రీడలు పోటీల్లో ప్రతిభను చాటిన క్రీడాకారులు**



**సుల్తానాబాద్, మే 19(నినాదం న్యూస్):**
ఖే లో ఇండియా ఖో ఖో సెంటర్ ప్రజల ఆదరణ పొందుతుందని ఖే లో ఇండియా కోచ్ మధుకర్ సంతోషం వ్యక్తం చేశారు. సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ని ర్వహిస్తున్న ఖే లోఇండియా ఖో ఖో సెంటర్ సక్సెస్ అయింది. యేడాది క్రితం 30 మంది పిల్లలతో ప్రారంభమైన ఈ సెంటర్లో 70 పిల్లల నేడు క్రీడ శి క్షణపై ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారు. ఈ శిక్షణ శిబిరం ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు, సాయంత్రం ఐదు నుండి 7:30 వ రకు ఖో ఖో పై ఆసక్తి తో ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకుంటూ చక్కగా క్రీడలు నేర్చుకుంటు న్నారు. కాగా పిల్లలను కోచ్ గెల్లు మధుకర్ ప్రోత్స హిస్తూ క్రీడ స్ఫూర్తిని పెంపొందించడానికి కృషి చే స్తున్నారు. ఇప్పటి వరకు 6 గురు రాష్ట్రస్థాయి పో టీల్లో పథకాలు సాధించగా, మరో విద్యార్థిని ఇ. వైష్ణవి జాతీయ స్థాయి క్రీడల్లో రాణించింది. ఈ సం దర్భంగా ఖే లో ఇండియా కోచ్ మధుకర్ మాట్లా డుతూ, ఖో ఖో క్రీడలు సూపర్ పవర్ గా ఎదగాల ని ఉద్దేశం తో తెలంగాణ రాష్ట్రంలో ఖో ఖో క్రీడలు క్రీడలకు కంచుకోటైన ఉమ్మ డి కరీంనగర్ జిల్లా లో నే సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా కే లో ఇండియా పథకాన్ని అమ లు చేసిందని అన్నా రు. అలాగే పిల్లలు ఒక్కొక్కరి గుర్తించి వారికి నైపుణ్యతను బట్టి తగిన రీతిలో శిక్షణ ఇస్తున్నామని అన్నారు. ఇప్పటికీ ఆరు రా ష్ట్రస్థాయి, ఒకటి జాతీయస్థాయి పథకాలు సా ధించాలని అన్నారు. త్వరలో జరిగే ఒలంపిక్ క్రీ డల్లో సుల్తానాబాద్ కే లో ఇండియా సెంటర్ పిల్ల లు పాల్గొనే విధంగా తయారు చేయడమే తమ లక్ష్యమని అన్నారు. క్రీడల్లో రాణిస్తే బంగారం భ విష్యత్తు ఉంటుందని, విద్యార్థినీ విద్యార్థులు స ద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్నారు. ఈ శిబిరానికి ధనలక్ష్మి ఫర్టిలైజర్ అధినేత సిరిపురం రమేష్ ప్రతిరోజుత్రాగునీరుఅందిస్తున్నాడని అన్నా రు.

## నిరుపేద కుటుంబాలకు భరోసా సీఎం సహాయ నిధి






- **లబ్ధిదారులకు 23 లక్షల సహాయ నిధి చెక్కుల పంపిణీ**
- **పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం**
- **పబ్లిసిటీ తప్ప ప్రజాసేవ తెలియని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**

**జమ్మికుంట, మే 19 (నినాదం న్యూస్) :**
నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని హుజురాబాద్ కమలాపూర్ మండల కేంద్రంలో సీఎం సహాయ నిధి లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. సుమారు 23 లక్షల రూపాయల చెక్కులను 57 మంది లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో పార్టీ ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతుందని తెలిపారు. ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తూ నిరుపేదల కుటుంబాల్లో ఆనందాన్ని నింపుతుందని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రభుత్వంపై నిందలు మోపడం అలవాటు చేసుకున్నాడని ఆయన విమర్శించారు. కేవలం పబ్లిసిటీ కోసమే ఎమ్మెల్యే తాపత్రయం పడుతున్నాడని అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పబ్లిసిటీ కోసం తిరుగుతున్నాడని ఆరోపించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో తన సత్తా చాటుతుందని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ఇప్పటినుండే ప్రతి కార్యకర్త ఒక సైనికుడి వలె కష్టపడి పార్టీని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గడపగడపకు వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని సూచించారు. నియోజక వర్గంలో ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా అండగా పార్టీ ఉంటుందని సమస్య పరిష్కారంలో తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## లంచం అడిగారా.. 1064 కాల్ చేయండి

- **ఏసీబీ కార్యాలయం ప్రారంభించిన డైరెక్టర్ తరుణ్ జోషి**



**మంచిర్యాల ప్రతినిధి మే 19,(నినాదం న్యూస్):**
ఎవరైనా పనిమీద ప్రభుత్వ కార్యాలయంకు వెళితే లంచం డిమాండ్ చేస్తే 1064 కాల్ చేసిన వెంటనే అవినీతి నిరోధక శాఖ విభాగం వెంటనే రంగంలోకి దిగి సమస్య పరిష్కారం చూపుతుందని డైరెక్టర్ తరుణ్ జోషి పేర్కొన్నారు. సోమవారం నస్పూర్ లో ఏసీబీ కార్యాలయంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల కేసుల పరిశీలన ఇక్కడ జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఆదిలాబాద్ లో కార్యాలయం ఉండగా దూరం ఉండడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడ్డారని అందువల్ల ప్రజల సౌకర్యార్థం ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అంతేకాకుండా ఎక్కువ కేసులు ఈ జిల్లా నుండి రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ప్రజలు డైరెక్ట్ గా కాకుండా 1064 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని పేర్కొన్నారు. ఫోన్ కాల్ కు డబ్బులు చెల్లించవలసిన అవసరం లేదన్నారు. టోల్ ఫ్రీ నెంబర్ అని పేర్కొన్నారు. ఎవరికి భయ పడాల్సిన పని లేకుండా ఏసీబీకి ఫిర్యాదు చేయండి అని పేర్కొన్నారు. అంతేకాకుండా వెబ్సైట్ నుంచి ఫిర్యాదు చేయాలన్నారు. వ్రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వవలసిన అవసరం లేదన్నారు. బాధితులు కాల్ చేసిన వెంటనే రికార్డు చేసుకుంటామని వెంటనే పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏసీబీ కార్యాలయానికి భవనం మంజూరు చేసిన సింగరేణి సంస్థ డైరెక్టర్ బలరాం, శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా డి.ఎస్.పి నిత్యం ఇక్కడే అందుబాటు లో ఉంటాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడి రాజేష్ మురళి, రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి భాస్కర్, ఏసీపీ ప్రకాష్, శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అక్రమాలను అడ్డుకో వడంలో అవినీతి నిరోధక శాఖ పాత్ర కీలకం. శాఖ అధికారులు మాత్రం నిరంతరం నిఘా ఉంచి అవినీతి పరుల భరతం పడుతా రు. పక్కా వ్యూహం రచించి తప్పించుకోకుండా పకడ్బందీగా ప్రణాళికలు రూపొందిస్తారు. బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించి తక్షణం పరిష్కరించడానికి క్షణాల్లోనే యాక్షన్ లోకి దిగిపోతుంది. అవినీతి ఆరోపణలు వాస్తవమని తేలితే కఠినంగా వ్యవహరిస్తోంది. ప్రస్తుతం నస్పూర్ లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కార్యాలయం పారంభమైంది. దీంతో ప్రజలకు చేరువ కావడంతో అవినీతిపరుల గుండెల్లో గుబులు మొదలయ్యింది. మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లా కేసులు నస్పూర్ లోని ఏసీబీ కార్యాలయంలో పరిశీలిస్తారు. డీఎస్పీ మాత్రం ఇక్కడే ఉంటారు. గతంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు అవినీతి నిరోధక కార్యాల యం ఆదిలాబాద్ లో ఉంది. దీంతో నాలుగు జిల్లా కేసులు పర్యవేక్షణ చేయాలన్న, బాధితులు వేరుగా ఫిర్యాదులు చేయాలన్న చాలా కష్ట పడాల్సి వచ్చేది. ప్రస్తుతం నస్పూర్ లో ఏర్పాటు కావడంతో అందరికీ అందుబాటులో ఉండనుంది. ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కడుపునొప్పి భరించలేక ఉరి వేసుకున్న యువకుడు



**ధర్మారం మే 19 ( నినాదం న్యూస్) :**
కడుపునొప్పి భరించలేక మల్లాపూర్ గ్రామానికి చెందిన యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మల్లాపూర్ లో చోటుచేసుకుంది ఎస్ఐ శీలం లక్ష్మణ్ తెలిపిన వివరాల ప్రకారం, మల్లాపూర్ గ్రామానికి చెందిన దీకొండ సంపత్ ,( 25) సం గత కొంత కాలం నుండి కడుపు నొప్పి తో మరియు షుగర్ వ్యాధులతో భాదపడుతూ ఉన్నాడు మరియు ఆసుపత్రి లో చూపించిన కూడా కడుపు నొప్పి తక్కువ కాకపోయే సరికి అతను తన జీవితం పై విరక్తి చెంది తన ఇంటిలో ఎవరు లేని సమయంలో చీరతో ఇంటిలోని వాసం కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది అని అతని తల్లి అయినా ఢీకొండ సుగుణ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపాడు.

## నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన

**-పి.ఎ. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పి.వెంకట్రెడ్డి**

**చెన్నూర్ మే 19 (నినాదం న్యూస్) :**
జిల్లాలో మంగళవారం రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారని పి.ఎ. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పి.వెంకట్రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీన ఉదయం 9.50 గంటలకు జిల్లాకు చేరుకుంటారని తెలిపారు. ఉదయం 10 గంటలకు భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన భూభారతి చట్టం-2025 అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. సంబంధిత శాఖలా అధికారులు వారి శాఖల ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని తెలిపారు.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు పోస్టులు చేస్తే గ్రూప్ అడ్మిన్‌లపై చర్యలు


**-డివి శ్రీనివాస రావు, జిల్లా ఎస్పీ**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 19(నినాదం న్యూస్):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి, సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేసారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకోవాలన్నారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో అనవసర విషయాలను, రాజకీయ నాయకుల, కులమతాల మధ్య చిచ్చుపెట్టే అంశాలను, ఇతరుల మనోభావాలను కించపరిచేలా పోస్టులు చేసే వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. తప్పుడు పోస్టులు, తప్పుడు సమాచారాలను షేర్ చేస్తే సోషల్ మీడియా మరియు వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఒక్క సీసీ కెమెరా వంద కళ్ళతో సమానం

**-జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు**



**చెన్నూర్ మే 19 (నినాదం న్యూస్):**
జైపూర్ మండలం గంగిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పలు ప్రాంతాల్లో సిసి కెమెరాలను జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు గ్రామస్తుల సహకారంతో ప్రారంభించిన సందర్భంగా జైపూర్ ఏసిపి మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద కళ్ళతో సమానమని గంగిపల్లి విలేజ్ నిఘా నీడలో ఉన్నదని వీటివల్ల గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు జరిగిన వెంటనే తెలుసుకోవచ్చని వివరించారు ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు చందర్ మాట్లాడుతూ గ్రామంలో సిసి కెమెరాల వల్ల భద్రత పెరుగుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏసిపి వెంకటేశ్వర్లు సీఐ వేణు చందర్ జైపూర్ ఎస్ఐ శ్రీధర్ గ్రామస్తులు పాలమాకుల లింగారెడ్డి నరేండ్ల రాజిరెడ్డి శీలం వెంకటేష్ పాలమాకుల రాజబాబు రెడ్డి రిక్కుల లక్ష్మీనారాయణ జలంపెల్లి భాణేష్ స్థానిక వ్యాపారస్తులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

నినాదం
నిఖార్సైన జర్నలిజం
మంగళవారం, తెలంగాణ
20 మే 2025
www.ninadam.co.in

# త్రిలింగ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

- కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్
- పుష్కర స్నానమాచరించిన బండి సంజయ్ దంపతులు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్, మే 19 (నినాదం):** త్రిలింగ క్షేత్రంగా ప్రఖ్యాతులు గడించిన కాళేశ్వర క్షేత్రాన్నిఅద్భుతమైన అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం సరస్వతీ పుష్కరాల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్‌పూర్ మండలం కాళేశ్వర క్షేత్రంలోని గోదావరినదిలో బండి సంజయ్ దంపతులు పుష్కర స్నానమాచరించి ముక్తేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంభమేళాలో 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిధ్యమిచ్చామని తెలిపారు. కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు రూ.35 కోట్లు మాత్రమే కేటాయించారని ఆ నిధులు సరిపోవని ఇంకొన్ని నిధులు కేటాయించాలన్నారు. సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరంలో పుష్కర స్నానం ఆచరించడం చాలా సంతోషంగా ఉందని, గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల త్రివేణి సంగమని, 12 ఏండ్లకు ఒకసారి వచ్చే పుష్కరాలకు హాజరై స్నానమాచరించడం ఆనందంగా ఉందని అన్నారు. దేశ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని, వారి కష్టాలన్నీ తొలగిపోవాలని, నరేంద్రమోదీ నాయకత్వంలో దేశానికి మరింతగా సేవలందించేలా దీవించాలని ఆ స్వామివారిని ప్రార్ధించినట్లు ఆయన తెలిపారు. సరస్వతి పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం 35 కోట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. ఉత్తర ప్రదేశ్ లో నిర్వహించిన కుంభమేళా సందర్భంగా 50 కోట్ల మంది భక్తులకు అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చామని అన్నారు. పుష్కర స్నానానికి వచ్చే భక్తులందరి కోర్కెలు తొలగిపోవాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని అన్నారు. కాళేశ్వరం చాలా పవర్ ఫుల్ ప్లేస్ అని తెలిపారు. కాళేశ్వరంను అద్భుతమైన ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాని తెలిపారు.అంతకు ముందు కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి బండి అపర్ణలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పోలీస్ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పండితుల వేద మంత్రోచ్చారణల మధ్య బండి సంజయ్ దంపతులు సరస్వతి నదీమ తల్లి పుష్కర స్నానాన్నిఆచరించారు. అక్కడి నుండి నేరుగా సరస్వతి మాతను, శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకోగా మంత్రి దంపతులకు పూజారులు ప్రత్యేక ఆశీర్వచనం అందించారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

- హుజూర్‌నగర్ సీఐ రాజు



**హుజూర్‌నగర్ (గరిడేపల్లి) మే 19 ( నినాదం న్యూస్):** రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు నకిలీ విత్తనాల విక్రయంపై కఠినంగా వ్యవహరిస్తామని హుజూర్నగర్ సీఐ చరమంద రాజు హెచ్చరించారు. సోమవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని వరి విత్తన తయారీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలపు సాగు సీజన్ ప్రారంభానికి ముందు నుంచే ముందస్తు జాగ్రత్త చర్యలుగా విత్తన కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చర్యలు తప్పవని, అలాంటి కంపెనీలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విత్తన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే, చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తన తయారీదారులు రైతుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదన్నారు. త్వరలో మరింత విస్తృతంగా తనిఖీలు చేపట్టబోతున్నామని, ప్రతి విత్తన కేంద్రాన్ని సరిచూడనున్నామని ఆయన తెలిపారు. ప్రతి వరి విత్తన రకం పై వ్యవసాయాధికారులతో సర్టిఫికేషన్ తప్పనిసరని, వ్యవసాయ అధికారుల సర్టిఫికేషన్ లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. విత్తన స్టాక్ లు, లాట్ లు, స్టాకు రిజిస్టర్లు, లైసెన్స్ లు తదితర వాటిని పరిశీలించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో గరిడేపల్లి వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్, ఎస్సై చలికంటి నరేష్, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలకు అడ్డాగా అల్వాల్ సర్కిల్

- అక్రమ నిర్మాణాలపై జీహెచ్‌ఎంసీ ఎనలేని ప్రేమ
- ప్రభుత్వ ఆదాయానికి కోట్లలో గండి



**అల్వాల్, మే 19 (నినాదం న్యూస్):** అల్వాల్ సర్కిల్ లో అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది. ఎక్కడ చూసిన అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. దీంతో జిహెచ్ఎంసికి రావాల్సిన కోట్ల రూపాయల ఆదాయానికి గండి పడుతుంది. మచ్చ బొల్లారం డివిజన్‌లోని అల్వాల్ హిల్స్, గణేష్ ఇన్ క్లేవ్ లోని వారాహి మాత రోడ్లో అనుమతులు ఒకరకంగా ఉంటే.. కట్టడం మరో రకంగా ఉంటున్నా అడిగే నాధుడే లేడు. బతుకుతెరువు కోసం చిన్న పార్టీ షెడ్డు వేస్తే అనుమతులు లేవంటూ కూలుస్తున్న అధికారులు బహుళ అంతస్తులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కమర్షియల్ కాంప్లెక్స్ ఇష్టానుసారంగా కట్టుకుంటున్న అధికారులు కన్నెత్తి చూడడం లేదు. అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణం. నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న అధికారులు. అయినా ఆగని అక్రమ నిర్మాణం. నామమాత్రంగా జి-ప్లస్-1 పర్మిషన్ తీసుకొని సెట్ బ్యాక్ లేకుండా నాలుగు ఫ్లోర్లు వేసి పెంట్ హౌస్ కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు.ఇంటి యజమానులతో టౌన్ ప్లానింగ్ అధికారులు కుమ్మకై అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. పై స్థాయి అధికారులు తెలిసిన తనకేం సంబంధం లేనట్టు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు చొరవ తీసుకొని అక్రమ నిర్మాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# బాబా ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు



**చింతపల్లి, మే 19( నినాదం న్యూస్):** దేవరకొండ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామావత్ రవీంద్ర కుమార్, శ్యామల దంపతులు తమ పెళ్లిరోజు సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు రవీంద్ర కుమార్ శ్యామల దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించి, స్వామివారి చిత్రపటం అందజేసి, ఆశీర్వచనాలు పలికారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకటరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్ రావు,ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్, ఉజ్జిని రఘురాం రావు,ప్రచార కార్యదర్శి వింజమూర్ రవి, సహాయ కార్యదర్శి దండేట్ కార్ విజయ్ ప్రసాద్, వందనపు ఆంజనేయులు, దాచేపల్లి మధు, ప్రముఖ పత్తి వ్యాపారి వరికుప్పల వెంకట్రాములు, ఎండి. ఖాలేద్, నల్ల శంకర్, ఎర్ర వెంకటయ్య, తదితరులు రవీంద్ర కుమార్, శ్యామల దంపతులకు వివాహ శుభాకాంక్షలు అందజేశారు.

NINADAM CINEMA

# రాజ్-సమంతల వ్యవహారం

## ఆసక్తి రేపుతోన్న రాజ్ భార్య పోస్ట్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత గురించి రోజుకో న్యూస్ వైరల్ అవుతూనే ఉంది. మూవీస్ విషయం పక్కన పెడితే ఎక్కువగా తన వ్యక్తిగత విషయాలు ఏదో ఓ రూమర్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇక సామ్ రెండో పెళ్లికి సిద్ధమైనట్లు, దర్శకుడు రాజ్ నిడిమోరుతో ఆమె ప్రేమలో పడిందని, గత కొంతకాలంగా ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారంటూ బాలీవుడ్, టాలీవుడ్ మీడియాలో వరుస వార్తలు ప్రచారం అవుతున్నాయి. సమంత ఎక్కడ ఉంటే అక్కడ రాజ్ ఉంటున్నాడు.దీంతో నెట్టింట ఎక్కడ చూసినా వీరిద్దరి గురించే విపరీతంగా చర్చ నడుస్తోంది. ఈ రూమర్స్‌పై సమంతగానీ, రాజ్ గానీ ప్రత్యక్షంగా స్పందించలేదు. కానీ రాజ్ నిడిమోరు భార్య శ్యామలి దే పెడుతున్న పోస్ట్‌లు చర్చకు దారితీస్తున్నాయి. తాజాగా ఆమె పెట్టిన ఓ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. 'మంచి కర్మను సృష్టించండి. ప్రజలకు సాయం చేయండి. అందరితో న్యాయంగా వ్యవహరించండి' అంటూ ఇన్‌స్టా స్టోరీస్‌లో పోస్టు పెట్టింది. అంతకు ముందు 'నా గురించి మాట్లాడేవారికి.. నా తరఫున మాట్లాడేవారికి.. నేను చెప్పేది వినేవారికి.. నా గురించి వార్తలు వినేవారికి.. నా గురించి రాసే వారికి.. నా కోసం ఆలోచించేవారందరికీ దేవుడు ఆశీర్వాదం, ప్రేమ ఉండాలని కోరుకుంటున్నా' అనే పోస్ట్‌ను ఆమె షేర్ చేసింది. మొన్నటి వరకు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా లేని శ్యామలి, సామ్-రాజ్ డేటింగ్ రూమర్స్ మొదలైనకానుండే సడన్ గా పోస్టులు పెడుతుంది. దీంతో ఆమె వీరిద్దరిని ఉద్దేశించే పెడుతున్నట్లు-గా కామెంట్స్ వినిపిస్తున్నాయి.



# మహాభారతంలో కృష్ణుడి పాత్ర చేయాలని ఉంది

## నటుడు జూనియర్ ఎన్టీఆర్ మనోగతం



జూనియర్ ఎన్టీఆర్ పెద్ద ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నాడు. దేవర మూవీతో మంచి హిట్ అందుకున్న ఆయన.. ఇప్పుడు ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో భారీ సినిమా చేస్తున్నాడు. డ్రాగన్ అనే పేరు పరిశీలనలో ఉంది. ప్రస్తుతానికి షూటింగ్ జరుగుతోంది. తర్వాత దేవర-2, ఆ తర్వాత నెల్సన్ తో మూవీ ఉండొచ్చు. ఎన్టీఆర్ అంటే నటనకు మారుపేరు. ఎలాంటి పాత్రలో అయినా ఒదిగిపోవడం ఆయనకు చాలా సులువు. ఎన్టీఆర్ నటనను ఎంతో మంది డైరెక్టర్లు మెచ్చుకున్నారు. ఇప్పటికే ఎన్నో వైవిధ్య భరితమైన పాత్రల్లో నటించి మెప్పించాడు ఎన్టీఆర్. అలాంటి నటన కనబరిచే ఎన్టీఆర్ డ్రీమ్ రోల్ ఏంటో చాలా మందికి తెలియదు. ఎన్టీఆర్ కు ఉన్న ఒకే ఒక్క డ్రీమ్ రోల్ మహాభారతంలో కృష్ణుడి పాత్ర చేయడం. ఆ విషయంలో గతంలో కూడా బయటపెట్టాడు ఎన్టీఆర్. దర్శక ధీరుడు రాజమౌళి మహాభారతం సినిమాను తీస్తానని గతంలోనే ప్రకటించాడు. కాకపోతే దానికి చాలా సమయం పడుతుందన్నాడు. ఒకవేళ జక్కన్న ఈ మూవీ తీస్తే అందులో ఎన్టీఆర్ డ్రీమ్ రోల్‌లో నటిస్తాడేమో చూడాలి. ప్రస్తుతానికి ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు జూనియర్. మొన్ననే ట్రిబుల్ ఆర్ కాన్సర్ట్‌లో పాల్గొని వచ్చాడు. ఇప్పుడు కర్ణాటకలో డ్రాగన్ షూటింగ్‌లో పాల్గొంటున్నాడు.

# ఆర్ముగ్‌కుమార్ ఆదుకోవడంతోనే.. ఈ స్థాయిలో ఉన్నా

## తమిల నటుడు విజయ్ సేతుపతి వెల్లడి



తమిళ స్టార్ హీరో విజయ్ సేతుపతి గురించి ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. విలక్షణ నటుడిగా అన్ని భాషల్లోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. హీరోగా మాత్రమే కాకుండా ఎలాంటి పాత్ర అయిన పడించగల సతా ఉన్నవాడు. ముఖ్యంగా విలన్‌గా విజయ్ యాక్టింగ్‌కి విపరీతమైనా ఫ్యాన్ ఫాలోయింద్ ఉంది. ప్రస్తుతం 'ఏస్'సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్న విజయ్ తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ తొలి రోజుల్ని గుర్తుచేసుకున్నారు. విజయ్ మాట్లాడుతూ.. ' కెరీర్ ఆరంభంలో అవకాశాల కోసం ఎదురు చూస్తున్న తరుణంలో 'వర్ణం' అనే సినిమాకు ఆడిషన్‌కు వెళ్లాను. తీరా అక్కడికి వెళ్లాక సీన్ చెప్పి డైలాగులు కూడా నన్నే రాసుకొని నటించమన్నారు. అప్పుడే తెలుసుకున్న నేను డైలాగులు కూడా రాయగలనని. ఆర్ముగ కుమార్ ఆ టీమ్‌కు నా పేరు సజెస్ట్ చేశారు. అలా ఆ సినిమాలో అవకాశం వచ్చింది. అలాగే క్లాసిక్ మూవీ '96'లో నేను నటించడానికి కూడా ఆయనే కారణం. 'ఒకసారి ఈ సినిమాకు విజయ్ సేతుపతి ఆడిషన్ తీసుకోండి. పాత్రకు సరిపోదు అనుకుంటే తిరస్కరించండి' అని ఆర్ముగ కుమార్ '96' టీమ్‌కు చెప్పారు. మనం అంటూ ఒక స్థాయి వచ్చాక ఎవరైనా సహాయం చేయడానికి ముందుంటారు. కానీ మనం ఎవరో తెలియనప్పుడు కూడా సహాయం చేయడం గొప్ప. ఆ సాయం చీకటితో నిండిన ఇంట్లో దీపం వెలిగించడం లాంటింది. అలా నా జీవితంలో ఆ దీపాన్ని వెలిగించిన మనిషి ఆర్ముగ కుమార్. అతడికి ఎప్పటికీ రుణపడి ఉంటాను' అని విజయ్ సేతుపతి అన్నారు.

# థియేటర్ యాజమాన్యాలతో ఎగ్జిబిటర్ల విభేదాలు

## జూన్ 1నుంచి థియేటర్ల బంద్ ఆలోచన



తెలుగు రాష్ట్రాల్లో జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేయాలని సినీ ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. రెంటల్ బేసిస్‌లో సినిమాలు ప్రదర్శించలేక పోవడంతో ఎగ్జిబిటర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. తమకు పర్సంటేజీ రూపంలో చెల్లిస్తేనే సినిమాలు ప్రదర్శిస్తామని ఎగ్జిబిటర్లు స్పష్టం చేశారు. తెలుగు ఫిలిం ఛాంబర్‌లో ఆదివారం ఏర్పాటు- చేసిన సమావేశానికి నిర్మాతలు దిల్ రాజు, సురేశ్ బాబుతోపాటు- 60 మంది ఎగ్జిబిటర్లు హాజరయ్యారు. చాలా రోజులుగా పర్సంటేజీలపై ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లకు మధ్య చర్చ నడుస్తోంది. రెంటల్ పద్ధతిలో సినిమాలు ప్రదర్శించడం సాధ్యం కాదని ఓ వైపు ఎగ్జిబిటర్లు అంటుండగా.. మరోవైపు వారికి పర్సంటేజీలు ఇవ్వలేమని డిస్ట్రిబ్యూటర్లు అంటున్నారు. ఈ వ్యవహారం నిర్మాతలకు ఇబ్బందిగా మారుతోంది. ఈ క్రమంలో ఎగ్జిబిటర్ల జాయింట్ మీటింగ్‌లో పర్సంటేజీ, ప్రభుత్వ విధానాలపై చర్చించారు. నిర్మాతలకు ఇందుకు సంబంధించిన ఓ లేఖ రాయాలని సమావేశంలో తీర్మానించారు.



# కృష్ణ కుటుంబం నుంచి మరో నటుడు

## తెరంగేట్రానికి సిద్దంగా రమేశ్ బాబు తనయుడు జయకృష్ణ

సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి మరో నటుడు అరంగేట్రం చేయబోతున్నాడు. పెద్ద కుమారుడు, రమేష్‌బాబు తనయుడు జయకృష్ణ హీరోగా పరిచయం కానున్నారని, గత కొంతకాలంగా వార్తలు చక్కర్లు కొడుతున్న విషయం తెలిసిందే. తాజాగా సోషల్ మీడియాలో జయకృష్ణకు సంబంధించిన ఓ ఫొటో షూట్ బయటకు రావడంతో ఆ వార్తలకు మరింత బలం చేకూరింది. బ్లాక్‌సూట్‌లో మెస్మరైజింగ్‌లో లుక్‌లో కనిపించిన ఫొటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. కాగా జయకృష్ణ లండన్‌లో నటనలో ప్రొఫెషనల్ -ట్రైనింగ్ తీసుకున్నాడు. అయితే తాజాగా జయకృష్ణను తెలుగు చిత్రసీమలో ఆవిష్కరించేందుకు దర్శకుడు సిద్ధం అయ్యాడు. ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' లాంటి చిత్రాలతో బోల్డ్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న అజయ్ భూపతి దర్శకత్వం జయకృష్ణ ఎంట్రీ ఇవ్వనున్నట్లు- సమాచారం. వైజయంతీ మూవీస్, ఆనంది ఆర్ట్స్ ఈ ప్రాజెక్ట్‌ను సంయుక్తంగా నిర్మించనున్నాయి. అంటే ఈ భారీ ప్రాజెక్ట్‌ను ఇద్దరు ప్రముఖ నిర్మాతలు సంయుక్తంగా నిర్మించనున్నారని తెలుస్తోంది. అయితే అజయ్ భూపతి మాత్రం ప్రస్తుతం 'మంగళవారం 2'తో బిజీగా ఉన్నప్పటికీ, జయకృష్ణ డెబ్యూ సినిమాను కూడా త్వరలో సెట్స్‌పైకి తీసుకెళ్లే ఆలోచనలో ఉన్నాడట.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741